తప్పొప్పుల పట్టిక.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
1	16	పెద్ద	పద్మ - అని యుండఁదగును.
,,	24	తత్కృతీశ్వరునకుఁ	మత్కృతీశ్వరునకుఁ-అని యుండఁదగును.
2	10	పదంబులు	పదంబుల.
17	7	నంబై	నాభిరామంబై.
,,	8	పురుషధనుఃకోదండంబు	పురుషోత్తమకోదండంబు, అనికాని పురుషధనుఃకాండంబు, అనికాని యుండఁదగును.
23	17	మరుదకుంర	మరుదంకుర.
,,	26	ననఁగ జూడం	ననఁగఁ జూడం.
32	5	దాడిగాఁడు	దాడికాఁడు.
33	21	జాబిల్లిఁబ్రాకె	జాబిల్లిప్రాఁకె.
36	28	యీద	యీఁద.
37	3	గొంకిడుగొంకి	గొంకిడుఁగొంకి.
49	2	నట్లున్నాడెంత	నట్లున్నాఁడెంత.
,,	21	గనుక కరుణా	గనుకఁ గరుణా.
53	15	గనుక కొంకుచు	గనుకఁ గొంకుచు.
54	24	నగ్రతక్షోణీ	నగ్రతఃక్షోణీ.
61	1	ననఁగొంది	ననగొంది.
[illegible]	19	నీవహారంబు	నీవహారహంబు.
[illegible]	14	నిప్పించి	నిప్పింప.
6	11	హృద[illegible]	హృదయాబ్జమందు.

ఓమ్.

నమఃపరబ్రహ్మణే.

విప్రనారాయణచరిత్రము.

పీఠిక.

విప్రనారాయణచరిత్ర మనెడి యీప్రబంధమును చెదలవాడ మల్లయకవి రచియించెను.

ఇతఁడు ఆర్వేలనియోగిబ్రాహ్మణుఁడు. శ్రీవత్సగోత్రుఁడు. ఆపస్తంబసూత్రుఁడు. కవిత్రయములోనివాఁ డని వన్నెకెక్కిన యెఱ్ఱాప్రెగ్గడవంశములోనివాఁడు. మల్లనార్యునకుఁ బ్రపౌత్రుఁడు. ఎఱ్ఱనార్యునకుఁ బౌత్రుఁడు. లింగనార్యునకును గామాక్ష్యంబకును బుత్రుఁడు. ఈయంశము లవతారికలోని యీక్రింది పద్యములవలనఁ దేటపడఁగలవు.

కవి కృత్యాదిని మంగళాచరణాదిక మొనరించి పూర్వకవిస్తుతిఁ జేయుచు—

గీ. సుకవిసంస్తుత్యు శంభుదాసుని నుతింప
నేర్తునే యైన నేను వర్ణింతు నతని
చిన్నిమనుమఁడఁ గావునఁ జిఱుతమాంద్ర
కొదలుపలుకులు ముద్దుసేయుదురు గాదె.

౨. ప్రతిభతో నారణ్యపర్వశేషముఁ జెప్పెఁ గవులకుఁ జెవులపండువులు గాఁగ
వల్మీకభవువచోవైఖరి రామాయణంబు నాంధ్రప్రబంధంబుఁ జేసె
నారసింహపురాణ మొనర్చె హరి మెచ్చి నన్నునెన్నఁడు చూచినాఁడ వనఁగఁ
బ్రౌఢిమై హరివంశభాగముల్ రెంటను రచియించె సభలందుఁ బ్రాజ్ఞు లెన్న

ఆ. దురితహరుఁ బ్రబంధపరమేశ్వరుని జెద, ల్వాడనిలయు నాదువంశకర్త
ధన్యమూర్తి శంభుదాసు నెఱ్ఱాప్రెగ్గ, డను నుతింప బ్రహ్మకును దరంబె?

అని భారతారణ్యపర్వశేషాదులను దెలిఁగించిన యెఱ్ఱాప్రెగ్గడను వర్ణించి, యాతనికి సాక్షాత్పౌత్రుఁడు గాక యాతనివంశములోనివాఁ డను నర్థమును సూ

[illegible]

మఱియు నీతఁడు గ్రంథావతారికయందుఁ దనతల్లిఁ దండ్రిఁ దాతము
త్తల నీక్రిందివిధముగా వర్ణించెను.

క. వినయోన్నతుఁ గామాక్షీ, జననీనందనుని సరససాహిత్యజనీ
జనకుని నార్వేలాన్వయ, జనితుని శ్రీవత్సగోత్రు శైవాచారున్.

శా. రాజుల్ మెచ్చఁగఁ జెప్పి కావ్యములు హేరాళంబుగా నద్రిక
న్యాజాని న్భజియించు నిత్యనియతిం దత్కాలపూజాక్రియా
భ్రాజిష్ణుత్వమునన్ జపించు దినముం బంచాక్షరీమంత్రముం
దేజోవంతుఁడు లింగనార్యుఁడు గుణోత్కృష్టుండు మాతండ్రియున్.

ఉ. శాతకృపాణనిర్దళితశత్రుఁడు సాళువనారసింహధా
త్రీతలభర్తయు న్గజపతిప్రముఖుల్ చతురంతయానభూ
షాతపనీయవస్తువు లొసంగఁ దనర్చిరి నీయనుంగుము
త్తాతయుఁ దాతయు న్భువి విధాతలు మల్లనయెఱ్ఱనాహ్వయుల్.

కవి యవతారికలో నెఱ్ఱాప్రెగడను "చెదల్వాడనిలయు నాదువంశక
నని పేర్కొనుటయే కాక యాతనికిఁ 'ప్రబంధపరమేశ్వర' యనుబిరుదమునే
మముగా నుపయోగించి యాతనివంశమున జన్మించినవాఁడ నని యర్థమును
ల్పుచు నతని ఫక్కినే యనుసరించి యాశ్వాసాంతములయందు "ఇది శ్రీశం:
స్వామిసంయమీశ్వరచరణసరోరుహధ్యానానంద సౌందర్యధుర్య ప్రబంధపరమేశ్వ
వంశపవిత్ర లింగనమనీషిపుత్ర శ్రీకాళహస్తీశ్వరదయాసహాయ చెదల్వాడ మల్లన
నామధేయప్రణీతం బైన" యని వ్రాసికొనుటచే వీరియింటిపేరు తప్పక చెదల్వాడ
వా రని తెలియుచుండఁగా, రావుబహాదరు కందుకూరి వీరేశలింగముపంతులుగా
యాంధ్రకవులచరిత్రము, గురుజాడ శ్రీరామమూర్తిగారి యాంధ్రకవిజీవితము
గూడఁ గవిత్రయప్రసిద్ధుఁ డగునెఱ్ఱాప్రెగడ యింటిపేరు 'ఏర్చూరివా' రని తెలి
పుటకుఁ గారణ మేమో చర్చింపఁదగి యున్నది.

ఇందులకుఁ గారణము భాగవతషష్ఠస్కంధకర్తయుఁ గసువనామాత్య
పుత్రుఁడు నగుసింగయమంత్రి యాఱవస్కంధము మొదల—

సీ. శ్రీవత్సగోత్రుండు శివభక్తియుక్తుఁ డాపస్తంబసూత్రుఁ డపారగుణుఁడు—
నేర్చూరిశాసనుం డెఱ్ఱనప్రెగడపుత్రుండు [illegible]

గీ. లుద్భవించిరి తేజంబు లూర్జితముగ, సారిది మూర్తిత్రయంబన శుభకీర్తిఁ
బరఁగి రందులఁ గసువనప్రభువునకును, ముమ్మడమ్మనుసాధ్వి యిమ్ములను వెలసె.

క. ఆకసువయమంత్రికిఁ బు,ణ్యాకల్పశుభాంగి ముమ్మడమ్మ మము న్నా
వ్యాకులచిత్తుల నిరువుర, శ్రీకరగుణగణులఁ బుణ్యశీలురఁ గాంచెన్.

అని తనవంశమును వర్ణించికొనిన పద్యములోని శ్రీవత్సగోత్రత్వమును, శివభక్తియుక్తుఁ డనువిశేషణముచే నాకర్షింపఁబడిన శంభుదాసత్వమును, ఎఱ్ఱాప్రెగడ యనునామమును, సరిపోవుచున్నవి గదా యని యాయెఱ్ఱాప్రెగడయే భారతారణ్యపర్వశేషము దెలిఁగించిన యెఱ్ఱాప్రెగడ యని భ్రాంతిపడుటయే కాని వేఱుగాదు. సింగనమంత్రి తెల్పినవంశావళిలో నెఱ్ఱాప్రెగడవంశమునందు వీరన, ఆదెయ్య, కసువమంత్రి, సింగయమంత్రి యనువారు క్రమజనితపురుషులుగాఁ గనఁబడుచుండ, మనకవి తెల్పిన తనవంశావళిలోని ఎఱ్ఱాప్రెగడ, మల్లన, యెఱ్ఱన, లింగన, మల్లన యనువారిక్రమము పైక్రమమునకుఁ గేవలము విరుద్ధముగాఁ గనఁబడుచున్నది. ఒకవేళ, ఎఱ్ఱాప్రెగడవంశమునందు భాగవతషష్ఠస్కంధకర్తకుఁ దరువాత నీమల్లకవి తెల్పిన వంశావళిలోని మల్లన యెఱ్ఱనాదులు పుట్టియుండిరేమో యని యెవ్వరయినను హాస్యాస్పద మయినయుక్తి చెప్పవచ్చును గాని, యిది యెఱ్ఱాప్రెగడయొక్క సువిదితకాలమునకే హాని తెచ్చును. కావున నీయెఱ్ఱాప్రెగడ లిద్దఱు వేర్వే ఱనియు, వీరికిఁ దోడు శ్రీవత్సగోత్రుఁడు, శివకృపాపాత్రుఁడు, కూచనమంత్రిపుత్రుఁడు, కొక్కొకకర్తయు నగునెఱ్ఱాప్రెగడ యింకొకఁడు గలఁ డనియు నెఱుంగునది. సింగనమంత్రి వంశకర్త యగునెఱ్ఱాప్రెగడయే కవిత్రయములోని యెఱ్ఱాప్రెగడయేని యతఁడు భారతారణ్యపర్వశేషరామాయణహరివంశాదులను రచియించినట్లు సింగనమంత్రి భాగవతమున వ్రాసికొనకపోవునా! ఇంతయేల, భారతారణ్య హరివంశాదులను రచియించిన యెఱ్ఱాప్రెగడ నావంశకర్త యని మనమల్లయకవి ఘోషించుచుండఁగా నాతనియింటిపేరు చెదల్వాడవా రగుటలో సంశయమేమి? కాఁబట్టి సింగనమంత్రి భాగవతషష్ఠస్కంధములోని పైపద్యమందలి 'ఏర్చూరిశాసనుం' డను విశేషణమును బట్టి కవిత్రయములోని యెఱ్ఱాప్రెగడ యింటిపేరు 'ఏర్చూరివా' రని భ్రాంతిపడరా దనియు,

మండలమునందలి యేర్చూరుగ్రామమున నుండువాఁడు. కవిత్రయములోని యెఱ్ఱాప్రెగడ పాకనాటిదేశమువాఁడు. అతఁడు భారతారణ్యపర్వాంతమున—

సీ. భవ్యచరిత్రుఁ డాపస్తంబసూత్రుండు శ్రీవత్సగోత్రుండు శివపదాబ్జ
సంతతధ్యానసంసక్తచిత్తుఁడు సూరనార్యునకును బోతమాంబికకును
నందనుం డిలఁబాకనాటిలో నీలకంఠేశ్వరస్థానమై యెసకమెసఁగు
గుడ్లూరునెలవుగ గుణగరిష్ఠత నొప్పు ధన్యుఁడు ధర్మైకతత్పరాత్ముఁ

గీ. డెఱ్ఱనార్యుండు సకలలోకైకవిదితుఁ, డైననన్నయభట్టమహాకవీంద్రు
సరససారస్వతాంశప్రశస్తి దన్నుఁ, జెందుటయు సాధుజనహర్షసిద్ధిఁ గోరి.

అనుపద్యమునఁ దననివాసము గుడ్లూ రని వ్రాసికొనుటచే నప్పటి కతఁడు గుడ్లూరు నందే యుండి పిదపఁ జెదలవాడకుఁ జేరియుండుటచే నేతద్వంశ్యులకుఁ జెదల్వాడవా రనుగృహనామము స్థిరపడి యుండు నని తోఁచుచున్నది. కావుననే యితఁడు తననివాసము గుడ్లూ రని భారతములో వ్రాసికొనుట యెఱింగి యుండియు మనకవి యాతనివర్ణించుసందర్భమున "చెదల్వాడనిలయు నాదువంశకర్త" నని చెప్పియుండెను. కాఁబట్టి యెఱ్ఱాప్రెగడ యింటిపేరు చెదల్వాడవా రగుట నిర్వివాదాంశము. ఏర్చూరివా రనుట భ్రాంతి మూలకము ననాకరము నగును. ఇఁక నీతని "చిన్నిమనుమఁ" డగు మనమల్లయకవి కాలము నీక్రింది విధముగాఁ దెలియఁ దగును.

— * కవికాలము. * —

పూర్వోదాహృతపద్యములలో మల్లనముత్తాతయుఁ దాతయు సాళువనరసింహరాజువలనను, గజపతివలనను గౌరవింపఁబడినా రనుటయే యీతనికాలము తెలియుటకు ముఖ్యాధారముగా నున్నది. ఈసాళువ నరసింహరా జాంధ్రపద్య జైమినిభారతమునకుఁ గృతిపతి. డిండిమకవికృత సాళువాభ్యుదయనామక సంస్కృతకావ్యమునకుఁ గృతినాయకుఁడు. ఆంధ్రవరాహపురాణకృతిపతి యగు తుళువనరసింహరాజునకుఁ బ్రభువు. ఈరా జించుమించుగాఁ గ్రీ. 1500 సంవత్సరపర్యంతము కర్ణాటరాజ్యము పాలించినట్లు శాసనములవలనఁ దెలియుచు
[illegible]

స్వాధీనముచేసికొనెను. దీనింబట్టి మల్లయకవి తాత 1500 సంవత్సరప్రాంతమున జీవించియుండవచ్చు నని యూహింపనగును.

మఱియు, నీకావ్యము కార్వేటినగరరాజగు తిరుమలరాజున కంకితము. ఈ తిరుమలరాజు తండ్రి మాకరాజు. ఈమాకరాజుకొడుకగు తిరుమలరాజు కుమారుఁడు రాజ్యము సేయుచుండఁగాఁ గార్వేటినగరసంస్థానములోఁ జేరిననారాయణవనగ్రామము నందలి కల్యాణ వేంకటేశ్వరస్వామికి 1544, 1545 శాకాబ్దములలోఁ గొందఱు భూమ్యాదిదానములు చేసినట్లు దేవాలయద్వారములమీఁద రెండు శాసనము లున్నవి. 1545 వ శాకాబ్దము 1623 వ క్రైస్తవాబ్దమునకు సరిపడును. ఈసంవత్సరము మల్లయకవికుమారుని తరములోనిదయి యుండు నని యూహించినచో మల్లనతాతకును మల్లనకుమారునకును 120 సంవత్సరముల యంతర ముండును. తరమునకు 30 సంవత్సరములపైగాను, 40 సంవత్సరములలోపుగాను నయినది. ఇది యసంభావ్యముగాదు. ఈలెక్కను బట్టి మల్లయకవి రమారమి 1585 వ క్రైస్తవాబ్దమున నుండినట్లు చెప్పవచ్చును.

పరమయోగివిలాసకర్త యగుతిమ్మభూపాలుఁడు నీకాలమువాఁడే. ఇతఁడు తా నళియరామరాజ తిరుమల వేంకటాద్రులకు భాగినేయుఁడ ననియుఁ, గొండవీటి రాజ్యమును బాలించునపు డీగ్రంథమును రచియించితి ననియుఁ జెప్పికొనెను. ఈతని మేనమామ లగుపైరాజులు కర్ణాటరాజ్యాధిపతి యగుసదాశివరాయలకు మంత్రులుగా నుండిరి. 1565 లోఁ గర్ణాటులకును తురుష్కులకును తల్లికోటలో జరిగిన ఘోరయుద్ధములో రామరాజును వేంకటాద్రియు హతులైరి. మఱి కొంతకాలమునకు సదాశివరాయలు చనిపోయి యంతటితోఁ దుళువవంశ మంతరింపఁగాఁ దిరుమలరాయలు కర్ణాటరాజ్యమునకు రాజయ్యెను. సదాశివరాయల కాలములో 1486 వ శాకాబ్దమునకు సరియగు రక్తాక్షిసంవత్సరమం దాషాఢ శుద్ధ ౧౧ నాఁడు “ శ్రీమన్మహామండలేశ్వర రామరాజుతిరుమలరాజయ్యదేవ మహారాజులుంగారు” అప్పాపండితుఁ డనునాయనకుఁ గొండవీటిసీమలో భూదానముచేసి తామ్రశాసన మిచ్చి రనియు, నానంగతి “సిద్దిరాజు తిమ్మరాజయ్య వారికి ఆనతిస్తేను ఆసిద్దిరాజు తిమ్మరాజయ్యవారు దానమును బరిపాలించి

చున్నది. ఇది తల్లికోటయుద్ధమునకుఁ బూర్వసంవత్సర మయినది. ఈకాలము నందే పరమయోగివిలాసము పుట్టిన దనికొనినచో దానికిని మన మింతవరకు న్నే ర్పఱచిన యీవిప్రనారాయణచరిత్రకాలమునకును రమారమి 20 సంవత్సరముల యంతర ముండును.

ఇఁక వైజయంతీవిలాస మెపుడు పుట్టినదో చూతము. తమ్మయకవి తనవం శము వర్ణించుచుఁ జివర నిట్లు చెప్పెను.

చ. ఇనసమతేజు లౌనృపుల నెల్ల మహమ్మదుశాహి యేలునీ
యెనుబదినాల్గుదుర్గముల నేలినయేలిక గోలకొండఁ ద
ద్ఘననగరస్థలిం గరణికం బొనరించెడుఁ దమ్మమంత్రి యా
జనపతి రమ్ము పొ మ్మనఁ బ్రజల్ జయవెట్ట గృహస్థు లౌనన౯.

పైపద్యములో వర్ణింపఁబడిన తమ్మమంత్రియే వైజయంతీవిలాసకర్త యని రావుబహదరు వీరేశలింగము పంతులుగా రభిప్రాయపడియున్నారు. దీని పై పద్యములలో వర్ణింపఁబడిన వంశక్రమమును బట్టి పంతులుగారి యభిప్రాయము సరి యైనదిగానే తోఁచుచున్నది. కాని, పద్యములోఁ బ్రథమపురుషప్రయోగమును, దాని తరువాత "అట్టివంశంబున మహోన్నతుండనై వివిధభోగంబు లనుభవించు చుండ" నను వచనంబును, పైపద్యమునందుఁ బేర్కొనఁబడిన తమ్మమంత్రి కవికిఁ బూర్వుఁ డేమో యనుసంశయము గలిగించుచున్నవి. మహమ్మదుశాహి యను గోలకొండనవాబు 1581—1611 క్రైస్తవ సంవత్సరముల నడుమ రాజ్యముచేసెను. ఇతని కాలమందు గోలకొండకుఁ గరణముగా నున్నతమ్మమంత్రి వైజయంతీవిలాస గ్రంథకర్తయే యయినయెడల నాతఁడు 1600 సంవత్సరప్రాంతమున నుండె నని యూహింపవచ్చును.

పై చర్చంబట్టి తిమ్మభూపాలుఁడు క్రీ. 1564, మల్లయకవి 1585, తమ్మయ కవి 1600 సంవత్సరములయం దుండి రని తెలియుచున్నది. అనఁగాఁ గొంచె మించుమించుగా నీముగ్గురు సమకాలికులే యని తేలుచున్నది. 1600 ప్రాంతమం దుండిన తమ్మమంత్రి వైజయంతీవిలాసకర్తకుఁ దాత యని యూహించినచో

చరిత్రమునకు మెఱుఁగుపెట్టవలె ననుతలంపుతోఁ దమ్మయ వైజయంతీవిలాసము రచియించె ననియు స్ఫురింపకపోదు.

— * మూలకథ * —

పన్నిద్దఱాళ్వారు లనుభగవద్భక్తులలోఁ జేరిన తొండరడిప్పొడియాళ్వారు (భక్తాంఘ్రిరేణువు) చరిత్ర మీగ్రంథమున వర్ణింపఁబడినది. దీనిమూలకథ ద్రవిడ భాషలోనిది. అదియే ప్రపన్నామృత మనుసంస్కృతగ్రంథమునకును మాతృక యయినట్లు తోఁచుచున్నది. తొండరడిప్పొడియాళ్వారుచరిత్రము పరమయోగి విలాసము మూఁడవయాశ్వాసమున నున్నది. ఆకథను మాత్రమే గ్రహించి చెదలవాడ మల్లయకవి విప్రనారాయణచరిత్ర మనియు, సారంగు తమ్మయ్య వైజయంతీవిలాస మనియుఁ బ్రబంధములు రచియించిరి. ఈమూఁడుగ్రంథముల పౌర్వాపర్య మిదివఱకే నిర్ణయింపఁబడినది.

ఈమూఁటియందు నీషద్వైషమ్యముగా మూలకథాసారము సమానము. ఎట్లన:- చోళదేశములో మండగుడి యనుగ్రామమున నొకబ్రాహ్మణుఁ డుండెను. అతనికి విప్రనారాయణుఁ డనుకొడుకు గలఁడు. అతఁడు సహజవైరాగ్యసంపన్నుండును భగవత్కైంకర్యతత్పరుండు నయి శ్రీరంగమునకేగి యచ్చటఁ బుష్పవన మొకటి సర్మించికొని పూలదండలు గ్రుచ్చి నిత్యము శ్రీరంగనాథున కర్పించుచు మాధుకరవృత్తిచే దేహధారణము చేయుచుండెను. ఇట్లుండ నొకనాఁడు వేశ్యాంగన లిద్దఱు దారినిఁ బోవుచు నావైష్ణవబ్రహ్మచారిని గని "యీతఁడు దృఢవైరాగ్యసంపన్నుఁ" డని యొకతెయు, "నెట్టివాఁడయిన వనితకు వశ్యుఁడుగాక పోఁ" డని యొకతెయు వాదించికొని వారిలో దేవదేవి యనునది "యీతనిఁ దప్పక కాముకునిఁ గావించెద" నని ప్రతిజ్ఞయొనరించెను. వెంటనే యది తనభూషణములను త్యజించి దాసరిసాని వేషమును బూని యాభూసురునిఁ జేరి "నీచమైన వేశ్యావృత్తికి రోసి వైరాగ్య మూని నీసేవకై వచ్చితి" నని కపటవాక్యములు చెప్పి యాతని నమ్మించి యాతఁడు తనదాస్యమున కంగీకరింప నాతనికి సాహాయ్యమొనర్చుచు నందే యుండెను.

తుదను నాతనికిఁ గనఁబడెను. అంత దయార్ద్రహృదయుఁ డగునతఁడు దానిని గుడిసెలోనికి రమ్మని పిలిచెను. అదియే సందు చేసికొని దేవదేవి లోపలఁ బ్రవేశించి తనజాణతనమున నాబ్రహ్మచారిచే మదనసామ్రాజ్య మేలించెను. పిదప దానితోఁ గూడి యతఁడు దానియింటికిఁ బోయి, రిక్తుఁ డగుటఁ గొంతకాలమునకు దాని తల్లిచే నిల్లువెడలఁగొట్టఁబడి విచారించుచు దానిపంచనే పడియుండె. ఇట్లుండ, శ్రీరంగస్వామి తనభక్తునియందలి యనురాగమున శిష్యవేషముఁ బూని తనయాలయములోని బంగరుగిన్నె యొకటి తీసికొని వచ్చి విప్రనారాయణుఁడు పంపినట్లుగా వేశ్య కొసంగెను. పిదప నదియు మరల నాతని రావించి ప్రేమించెను. అంత, మఱునాఁడు గుడిలోని స్వర్ణపాత్రము లేమిని బూజారు లధికారికి విన్నవింప నావృత్తాంతము చిట్టచివరకుఁ జోళరాజు వఱకుఁ బోయెను. రాజభటులు దేవదేవీవిప్రనారాయణులను బంగరుగిన్నెతోఁ గూడ రాజునెదుటకుఁ దీసికొని వచ్చిరి. రాజును వా రిరువురను గిన్నెవృత్తాంత మడిగి తెలిసికొని, తుదకు విప్రుఁడే దొంగ యని నిశ్చయించి, దండనము విధింప నున్నంతలో శ్రీరంగనాథుఁడు ప్రత్యక్షమై యిది యంతయు విలాసార్థ మై తానుజేసిన పని యనియు, విప్రనారాయణుఁడు దోషిగాఁ డనియుఁ జెప్పి యంతర్ధాన మయ్యె.

— * కథారచనము. * —

తిమ్మభూపాలుఁ డీకథను బెంచక భక్తిరసప్రధానముగా మృదుమధురశైలిని వర్ణించెను. మల్లయ తమ్మయ్య లిరువురును యథామతిగాఁ బెంచి శృంగారరసప్రధానముగాఁ బ్రబంధశైలిని రచియించిరి. వీరిలో మల్లయకవి కథాప్రారంభమునఁ జోళదేశము, అందు మండగుడి యనుగ్రామము, హరివనమాలికాంశ మాగ్రామమున నొకవైష్ణవస్త్రీకి విప్రనారాయణుఁడై జన్మించుట, విష్ణుభక్తుం డగునతఁడు కథకు రంగస్థల మయిన శ్రీరంగపురమును జేరుట, శ్రీరంగపురము, తత్ప్రాంత మందలి కావేరీద్వీపంబున నొకపుష్పారామము నిర్మించుకొని యతఁడు నిత్యము పూలమాలికలు శ్రీరంగేశునకు సమర్పించుచుండుట యనునంశములను యథాక్రమముగా సందర్భోచితంబుగ సరసముగా వర్ణించె. వైజయంతీవిలాసమందుఁగూడ నియ్యంశము లన్నియుఁ జక్కఁగా వివరింపఁబడినవి, గాని,

యణుని పుష్పమాలికయే స్వయముగా భూమిపై నవతరింపఁదలఁచి యొకవిప్ర స్త్రీగర్భమునఁ బ్రవేశించె నని యిందును, గొండొక వైష్ణవాంగన సంతానము లేక విచారించుచుండఁగా నామెకుఁ గలలో శ్రీహరి గన్నడి పూలదండ నిచ్చిన ట్లును దానిచే నామె గర్భము దాల్చినట్లును వైజయంతీవిలాసంబునను గొంచెము భేదముగాఁ గన్పట్టుచున్నది. ఇక్కథకు మూలమైన ద్రవిడపురాణములో నె ట్లున్నదో కాని, పెక్కండ్ర విష్ణుభక్తులకథలను దెల్పు పరమయోగివిలాసమందుఁ గూడ—

ఉ. ఆపురియందు నొక్కవసుధామరముఖ్యునకుం జనించెఁ బ
  ద్మాపతిదాల్చునట్టి వనమాలికయంశమునం దనూజుఁడు ...

అని యుండుటచే వైజయంతీవిలాసంబున స్వప్నవృత్తాంత మపూర్వముగాఁ గల్పింపఁబడిన దని చెప్పవచ్చును.

మఱియు—

చ. అనుచును సంతసించి తనదైన వినోదము చూపఁగోరి చ
  క్కని దగు నిందుజవ్వని నొకానొకయచ్చరఁ బ్రావుఁబోఁడిఁ జ
  య్యన హృదయంబునం దలఁప నయ్యది సమ్ముఖమందు నిల్చి వం
  దన మొనరింపఁ జూచి యెలనవ్వు గనుంగవ నంకురింపఁగన్.

అనునదియాదిగా నవ్యాజభక్తియుక్తుం డగువిప్రనారాయణునిభక్తి కానందించి, శ్రీరంగేశుఁ డొకవినోదము సేయఁదలంచి, యొకయప్సరసను రప్పించి 'నీవుభూలో కంబున వేశ్యవై జనింపు' మని చెప్ప, నదియే యిందలికథానాయిక యగు దేవ దేవియై పుట్టినట్లుగా నీగ్రంథమున వర్ణింపఁబడినది. కథాంతంబున బంగరుగిన్నె దొంగిలించె ననెడి యపవాదమును దొలఁగించి శ్రీరంగస్వామి విప్రనారాయణుని రక్షించె ననెడి విషయంబునకుఁ బ్రధానబీజమై యొప్పెడి యీకల్పన మిందే కాక పరమయోగివిలాసంబునఁగూడ—

క. ఈరీతి ననుదినముఁ బుష్పారాధన సేయుచుండ నాత్మనలరుచున్
  శ్రీరంగవిభుఁడు సిద్ధమనోరథుఁ డొకచిట్టకపువినోదముకోరెన్.

న. అప్పుగోవెలాసిని నొక్కతె రప్పించి ... నీవు నరక్తివై యుదయింపుము.

సినచోఁ గొన్నిపట్లఁ దమ్మకవియే యధికుఁ డని చెప్పఁ దగినను, ననేకప్రధానవిష యంబుల మల్లయయే మేలనిపించుకొను నని మాయభిప్రాయము.

— * నాయకుఁడు. * —

సహజవైరాగ్యసంపన్నుండును, భగవదధీనమానసుండు నగుబ్రహ్మచారిని దేవదేవి విటునిఁగావించుపట్టే యీకథయందు రసమున కునికిపట్టు. తిమ్మభూపాలుఁ డీవిషయము నొకవిధముగాఁ దేర్చివైచెను, గాని, రసపోషణ మంతగాఁ గావింపలేదు. విప్రనారాయణునిమన స్సొకసంవత్సరమువఱకుఁ జలింపకుండె నని నిరూపించి యాదృఢధైర్యమును ఛేదించుటకై చీఁకటిలో గాలివాన నుపాయముగాఁ గల్పిం చెను. ఇది యుచితముగానే యున్నది గాని, "చీఁకటు లిఁవిరియు టారసి మబ్బు తెఱంగుఁ జూడ" నాబ్రాహ్మణుఁడు గుడిసెతలుపు తీసి చూచె నని చెప్పుటచేఁ దలుపు తెఱచిచూచుటకుఁ బ్రయోజన మంతగా లేకపోయినది. ఇది కథలో ముఖ్యాంశ మగుటచే దీనికిఁ దగిన హేతువుఁ గల్పింపక పోవుట యొకలోపము, మఱియు, దేవదేవి యలంకరించికొని గుడిసెలోపలకుఁ బోఁగానే—

ఉ. ఇమ్మెయి నేగుదెంచిన మృగేక్షణఁ గన్గొని చోద్యమందుచుం
గ్రమ్మఱ నోనితంబిని సుగంధపటాభరణాదికంబు నీ
నెమ్మది కింపె నేఁడు ... ...

అని విప్రనారాయణుఁడే ముందుగాఁ బల్కరించె ననియు, నంతమాత్రము ననే యావేశ్య చనవుఁ గల్పించికొని,

ఉ. ఏమని దూఱుదాన నొకయేఁ డగుచున్నది నిన్నుఁ జేరి యో
భూమిసుపర్వ తోఁటపనిపూనికవేళనకాని యెప్పుడుం
బ్రేమను జేరవచ్చుట యభీష్టముఁ జెప్పుట మంచిచూపుచే
నామొగముం గనుంగొనుట నవ్వుట గానము యించుకేనియుఁన్.

గీ. ఏను దక్కినట్టియింతులయట్లకా, కకట! యధికనే సమస్తవిదుఁడ!
పెక్కులేల యొర్వఁ బ్రియుఁడయింక! విడంబ, మనుచుఁ జేరి పట్టె నంగ్రిఫితలము.

ఇట్లావిప్రుని లోఁబఱచుకొనె ననియుఁ జెప్పుటచే విప్రనారాయణుని

[illegible]

దానిపైఁ దగులుకొనె నని సూచించుచున్నది. దానివలన నాయకుని ధీరతకుఁ గొంత హాని గలిగినది.

ఇంతకంటెఁగూడ వైజయంతీవిలాసములోని నాయకుఁడు మిక్కిలి బేలగా వర్ణింపఁబడుటచే మొత్తముమీఁద విప్రనారాయణచరిత్రయందలి నాయకుఁడే యౌచిత్య మతిక్రమింపక యామూలాగ్ర మొక్కరీతిగా వర్ణింపఁబడె ననుట నిక్కము. దేవదేవి దాసరిసాని వేషంబునఁ బరిచర్య సేయవచ్చుటయు, దానివైరాగ్యమునకుఁ గారణంబుఁ బరీక్షించుటయు, దానిసపర్య నంగీకరించుటయు ననుకథాంశంబు లుభయత్ర సమానముగానే యున్నవి, గాని, యిందలి నాయకుఁడు దానిని వేఱుగా నొకపాదలో నుంచెను, గాని, వైజయంతీవిలాసమందు వలెఁ దనపర్ణమందిరముననే యుంచికొన లేదు. మఱియు, నిందు నాయిక యొకసంవత్సరముగా సేవసేయుచున్నను నాయకుఁడు రాతిగుండెతో నెప్పటివలెనే వైరాగ్యధీయుఁడై యుండెను, గాని, వైజయంతీవిలాసమందువలెఁ గొన్ని దినములకే దానిపరిచయమున మెత్తపడి దానిపరిచర్యకుఁ దాను బూనుకొన నారంభింప లేదు. మఱియు, నొక్కనాఁడు నడికిరేయి పెద్దగాలియు వానయు రాఁగాఁ దనపుష్పవన మేమయినదో యని తలుపుతీసి చూచుచున్న యిందలి నాయకుఁడు, వానలోఁదడియుచుఁ దన్నుఁ బిలుచుటకుఁగూడ జంకి రావిచెట్టు చాఁటున నిలువఁబడియున్న నాయికను మెఱుపుఁగాంతిచేఁ జూచి విచారించి తనయింటిలోనికిఁ బిలిచి యిందుండు మని చెప్పినకథాభాగ మెంతయు స్వభావసిద్ధముగా సరసముగా నున్నది గాని, వైజయంతీవిలాసమందువలె వాన గురియుచుండఁగా నాయకుఁడు తనంతఁ దానే నాయికను బలాత్కరించెద నని తలంచినట్లుగాఁ జెప్పఁబడియుండ లేదు.

ఈసందర్భంబున నిందు నాయికను బిలిచినతరువాతఁగూడ నాయకుఁడు చెప్పినమాటలును, వైజయంతీవిలాసములో వాననెపంబున నాయికను బిలువఁ దలఁచికొనుచుఁ దనలో నాయకుఁ డనుకొనినమాటలును నాయకౌచిత్యనిర్ణయంబునకు నిదర్శనములు గాఁగల వని యిం దుదాహరించుచున్నారము.

సీ. తడికాళ్లతోఁ ద్రొక్కెఁదవుసుమీ యిదె కుశాస్తరణ మాత్మధ్యానసమయమయ్యె
నెడలేదు వేష్టువ లిటురమ్ము *ముట్టెదు కనకపాత్ర స్నానమునకు వలయుఁ
[illegible] వేంచేసి యున్న వా రపచార మోసరిల్లు

గీ. పల్లవామ్రముల వలిపిరి చల్లు నిచట
నురియు నీచాయ నిద్రమై నుందు నిచట
మహితరామానుజోదీర్యమాణభాష్య
ముఖబహుగ్రంథసామీప్యమునకుఁ జనకు. విప్రనారా.

ఉ. వారిజపత్రనేత్ర నిటు వాననెపంబున నింటిలోనికిం
జేరఁగఁ బిల్చి నాతలఁపుఁ జెప్పినఁ జేకొనకుండినన్ బలా
త్కారము దోషమంచుఁ బలుకం బరభామిని గాదు చెంతకుం
జేరినమీఁదఁ గుక్కుటము సేయు నుపాయముఁ జేయు టొప్పగున్.
వైజయంతీ.

వైజయంతీవిలాసములోని నాయకుఁడు దేవదేవిని లోపలకుఁ బిలిచి తానే ముందుగాఁ దనమనోరథమును వావిడిచి తెలుప నమ్మాయలాఁడి కొంతబింకము సూపి యాతని నలయించి చిట్టచివర కియ్యకొనియెను. వేశ్యాసాహచర్యమువలన లోకాపవాదమును బ్రమాదమును గలుగునని భయపడుటచేతనే యందలినాయకుని మనసు పదిలముగా దని స్పష్టపడుచున్నది. కావుననే యతఁ డత్యల్పకాలముననే కాముకుఁ డయ్యె. నాయికయు నెట్లయిన నతని వశపఱచుకొనుటకే యత్నించుచుండె. ఇట్లిరువురకు సమావేశాసక్తి సిద్ధమై యుండ గాలివాననెపమును గల్పించుట కంతగా నవసరము గానరాదు. దీనివలన నాయిక ప్రౌఢధీరయు, నాయకుఁ డధీరుఁడు నైనట్లు తెలియవచ్చుచున్నది. సహజవైరాగ్యసంపన్నున కధీరత యనుగుణము గాదు. నాయకుని ధీరునిఁగా వర్ణించినచో నాయకలక్షణము పోషింపఁబడుటయేకాక, యట్టివానిని వశపఱచుకొనిన నాయిక ప్రౌఢిమగూడ నతిశయించును. మల్లయకవి యీసందర్భమున కందము దెచ్చెను. ఎట్లనఁగా:——

విప్రనారాయణచరిత్రనాయకుఁడు గాలివాననాఁటిరాత్రి తోఁటగతిఁ జూచుటకై తలుపు తెఱచి మెఱుపువెలుతురున దేవదేవిని జూచువఱకు నీసంవత్సరములోను నాతనిధైర్య మిసుమంతయుఁ జలింప లేదు. అట్టిదృఢధైర్యమును భేదిం

దూరముగానుండ నియమించెను. కాని, దేవదేవి యింతకంటె సమయము లే దని
తలంచి——

ఉ. గోపవధూసనాథపదకోకనదద్వయభక్తియుక్త యో
తాపసవర్య యీచలికతంబున నిద్దురరాదు విష్ణుగా
థాపదలీలలం గడపెదం దగుప్రొద్దని విన్నవించి యా
లాపము సేసి కోకిలకలధ్వని యెంతయు వింతసేయఁగన్.

మ. తలిరుంబోఁడి దొడంగి మాధవుఁడు రాధంగూడి క్రీడించుగా
థలు కుబ్జం గయికొన్న వార్తలును సత్యావాంఛ లీడేర్చు సు
ద్దులు నాభీరవధూటులందుఁ గలపొందున్ రుక్మిణీదేవిపై
చెలిమిం గ్రొన్ననవిచ్చులాగు వినిపించె న్మాధురీవైఖరిన్.

వ. ఇవ్విధంబున శృంగారప్రధానంబు లగుకథాప్రసంగంబులం గొంత యభి
ముఖుంజేసి కలఁకయగు ధైర్యంబున నున్న యతనిఁ జేరంజని.

చ. పడఁతుక తేనె లుట్టిపడఁ బల్కెను మానికులావతంస యిం
పడరఁగ మార్దవంబునెల వయ్యెడు నీచరణంబు లొత్తెదన్
బడలినవార లిందనుకఁ బాదులు ద్రవ్వియుఁ గారె మొత్తియున్
మడవలు దీర్చియుం బిదప మార్చియుఁ గాలువ లేర్పఱించియున్.

అని యిట్లుగా నతని కసురాగ మంకురింపఁజేసి యాతని సమీపించి, పాద
సంవాహనంబున కంగీకరింపఁజేసి, తుద కతని మనోజాస్త్రంబుల కెరవు గావించె.

దీనివలన నాయకుఁడు సహజముగా ధీరుఁడనియు, నాయిక సహవాస
మొకసంవత్సరమువఱకు నతనిధైర్యమును జలింపఁజేయక పోయిన దనియు, గాలి
వానలో నాయికను మెఱుపువెలుతురునఁ జూచినపుడే రాగ మావిప్రుని హృదయ
మును స్పృశించి, శృంగారగీతాశ్రవణంబున నాశ్రయించి, పాదసంవాహనంబునఁ
బ్రజ్వరిల్లి యతని ధైర్యమును నిర్మూలముచేసిన దయుఁ దేలుచున్నది. మద
నుఁడు విప్రనారాయణుని హృదయదుర్గముకు సంవత్సరము ముట్టడివైచి
యేమియుఁ జేయఁజాలక, యంత దైవసంకల్పముచే నొక్కయదను కుదుర నది
సందుచేసికొని చీఁకటిలో విద్యుత్కాంతిచే దేవదేవిని జూపుట, యాసుందరిచే
[illegible] నొకటి

అంతకాలము సురక్షిత మయినధైర్య మొక్కగడియలోఁ జెడిపోయె ననుట స్వభావసిద్ధము గా దని కొందఱకుఁ దోఁచవచ్చును, గాని, యది సరిగాదు. కలకాలము జాగరూకులుగా నున్నపురుషులు దైవవశమున భ్రష్టులగుట యసాధారణమని చెప్పినఁ జెప్పవచ్చును, గాని, యదిస్వభావవిరుద్ధము గాదు. స్వాభావికము నసాధారణము నయినవస్తువే కావ్యయోగ్యము. ఈకారణములఁబట్టి కథాసన్నివేశమందును, నాయకచరితౌచిత్యమునందును మల్లయకృతియే యుత్తమ మని తేలుచున్నది.

— * నాయిక * —

జితేంద్రియుఁ డగు నివ్విప్రుని వశపఱచికొనుట యశక్య మనుతలంపుతో మధురవాణికిని, ఎట్లయిన నితని విటునిఁ జేయవచ్చు ననెడియూహతో దేవదేవికి నేదో యొకవిధముగాఁ బందెము జరగె ననుట యీరెండుగ్రంథములయందును గనఁబడుచున్నది. కాని, యీపన్నిదముయొక్క యుద్దేశమున కనుగుణముగా నిందలి నాయిక యొకసంవత్సర మతిక్లేశపడి, యేల యూరక లేనిపోనికష్టము తెచ్చిపెట్టికొంటి నని విచారించి, తుద కెట్లో తనప్రతిజ్ఞ నెఱవేర్చుకొనినట్లుగా వైజయంతీవిలాసనాయిక ప్రతిజ్ఞానిర్వహణమునకుఁ గ్లేశపడినట్లే కానరాదు. కాని, వైజయంతీవిలాసనాయికవలె నిందలి నాయిక హావభావాదిశృంగారచేష్టలచే నాయకుని మనసు కరఁగించుటకై యెడనెడ విశేషించి యత్నించినట్లును గానరాదు.

— * అమానుషకార్యములు. * —

శ్రీరంగనాథుఁడు వినోదార్థమై మోక్షకామి యగు విప్రనారాయణుని గామిగాఁ జేయఁదలంచి దేవదేవిని జన్మింపఁ జేసెననియు, సంవత్సరమువఱకు నది యేమియుఁ జేయలేమిని జూచి తానే గాలివాన కల్పించె ననియుఁ, తానే శిష్యరూపముదాల్చి బంగారుగిన్నె దేవదేవి కిచ్చె ననియు నిట్లు మూఁడుస్థలములయందమానుషకార్యములు కల్పింపఁబడినవి. వీనిలో మూఁడవది యవశ్యకథాంశమే కావున నుండవలసినదియే; కాని, తక్కినవిరెండు ననావశ్యకము లగుటయేకాక రసభంగకరములుగాఁగూడఁ గన్పట్టుచున్నవి. పరమభాగవతోత్తముఁడు నియమభ్రష్టుఁ డగుటకు భగవత్ప్రేరణము దక్క వే ఱొండు కారణము దగ దని యీయుప

డెల్ల వాల్మీకి వారిని మానవులనుగానే వర్ణించెను; కాని, యాధ్యాత్మరామాయణమందువలె నమగడుగునకు వారు లక్ష్మీనారాయణు లని ప్రశంసింపలేదు. కావుననే, వాల్మీకిరామాయణము కావ్య మైనది. సాధారణముగా నాయికానాయకులు తోడిమానవులుగా నుండినఁగాని చదువరులకు వారిచరిత్రమును దెలిసికొనుటయం దాసక్తియుఁ గుతూహలమును గలుగవు. దివ్యపురుషులచరిత్రములు వర్ణించునపుడుగూడ వారిని మర్త్యసమానులనుగా వర్ణించుటయే యుచిత మగుచున్నదని విదితమే. ఎంతటి దృఢచిత్తుఁ డైనను గాలవశమునఁ బ్రమాదవశుఁడు కావచ్చు ననునదియే విప్రనారాయణచరిత్రములోని సారాంశము. విప్రనారాయణుఁడు కాముకుఁ డగుట దైవప్రేరణమువలనఁ గలిగినది గాని, యతనిస్థైర్యము చెడుటవలనఁ గాదని చెప్పుట ప్రధానకథోద్దేశమునకు భంగము గలిగించుచున్నది.

— * వర్ణనములు. * —

పరమయోగివిలాసములో హృద్యము లగువర్ణనములు గొన్ని గలవు గాని, భక్తిరసము ప్రధాన మగుటచేతను, గథ విస్తరింపఁబడకపోవుటచేతను వర్ణన లంతగా లేవు. తమ్మయకవి దేవదేవి విప్రనారాయణునిఁ జేరుట, వేశ్యావృత్తి, విప్రనారాయణుని వంచించుట, నాయికశృంగారచేష్టలు మొదలగువానిని మిక్కిలి సరసముగా వర్ణించెను, గాని, కొన్నిచోట్ల సందర్భౌచిత్యమునకు విరుద్ధముగా వర్ణనములు పెంచెను. నాయకుని వర్ణించినపిదప గ్రీష్మర్తువర్ణనమునకుఁ బూర్వము వసంతవర్ణనము గావింపఁబడినది. ఇది నిష్ప్రయోజనము. మల్లయ దీనిని విసర్జించెను. దేవదేవీమధురవాణులు రాజసభనుండి యింటికిఁ బోవుచు విప్రనారాయణుఁ డున్నచోటికి వచ్చి రని చెప్పునపుడు మల్లయ నాలుగుపంక్తులలో నిమిడ్చిన రాజసభావర్ణనమునకుఁ దమ్మయకవి యైదాఱుపద్యములు వినియోగించెను. ఇదియు నప్రస్తుతమే. మఱియు, దేవదేవి నాయకునియొద్దకు వచ్చి తనవృత్తాంత మంతయుఁ దెల్పునసందర్భమును మల్లయకవి తొమ్మిదిపద్యములతో హృద్యముగా వర్ణించియుండఁగాఁ దమ్మయకవి దానిని బెంచి ముప్పదిపద్యములు చెప్పెను. దేవదేవి తన వైరాగ్యమును విస్పష్టపఱచుటకు వేశ్యావృత్తిని నిందించుట యుచితమే, గాని, తమ్మయకవి చేయించిన ట్లతిమాత్రగా నిందించుట యుచితము గాదు. నాయకునిఁ

[illegible] తమ్మయకవి వర్ణించినవర్ణన

— * హాస్యరసము. * —

మల్లయకవి హాస్యరసమునుగూడ సమయోచితముగా నందందుఁ బ్రయోగించెను. దేవదేవి వైరాగ్యోపన్యాసముఁచేసి, తనమాటల నాబ్రహ్మచారి విశ్వసించి తన్నుఁ గుశలప్రశ్న మడుగఁగా నది "చిక్కె దమ్మఁ" డని సంతసించినట్లును, దేవదేవి పర్ణశాలలోనికి వచ్చినపుడు దానిసంపర్కము తనకెక్కడఁ గలుగునో యనుభీతిచే "తడికాళ్లతోఁ ద్రొక్కెదవుసుమీ..." యనునట్లును జెప్పినవర్ణనములు నవ్వు పుట్టింపకపోవు. నాయిక వెంట వేశ్యావాటికకుఁ బోవునపుడు తన వస్తువులన్నియుఁ బొఱవైచి, దానిబట్టల మోచుకొని పోవుచున్ననాయకుని వర్ణన మెట్టివారికైనఁ గడు పుబ్బ నవ్వింపక పోదు. విటకంటకివేషము, దానిమాటలు, దానికృత్యములును దెల్పుభాగమును జదువునపుడు హాస్యముతోఁగూడ వేశ్యాసాంగత్యమునందలిరోఁత కన్నులకుఁ గట్టినట్లు తెలియకపోదు. శ్రీరంగస్వామి బంగరుగిన్నె తెచ్చి తలుపుతీయు మని పిలిచినపుడు విప్రనారాయణుఁడే వచ్చినాఁ డనికొని విటకంటకి యన్నమాట లామాయావిష్ణువునకుఁగూడ నవ్వుగలిగించుట యచ్చెరువు గాదు. ఇట్లే యీభాగమంతయు సరసముగా హాస్యశృంగారముగా వర్ణింపఁబడినది. తమ్మయకవియు నీపట్టున హాస్యరసపోషణము గావించెను, గాని, కొన్ని తావుల హద్దు మీఱెను.

వేశ్యలు తొలుత విప్రనారాయణునిఁ జూచినసందర్భమునఁ దమ్మయకవి—

సీ. ప్రతిమాసవపనముండితమైనమస్తంబు పెడతలఁ దూలాడుపిల్లసిగయుఁ
దులసినెత్తమ్మిపూసలగొప్పపేరులు విపులరంధ్రములైనవ్రేలుఁజెవులు
నడువీధి గల నిల్వునామంబుపట్టెలు శోభితం బగుతిరుచూర్ణరేఖ
పెన్నాలిత్రాటఁ గీల్కొన్న కౌపీనంబు వితతంపు నీర్కావివేష్టువలును
గలిగి పద్మాసనస్థుఁడై కన్ను మోడ్చి, భగవదారాధనైకతత్పరతనున్న
శ్రీమదష్టాక్షరీమంత్రచింతనాప, రాయణుండైన విప్రనారాయణుండు.

అని వర్ణించెను. ఈవర్ణనము కొంతవఱకు స్వభావోక్తియే యైనను, రూపము హాస్యాస్పదముగా వర్ణింపఁబడినది. ఈసందర్భమున విప్రనారాయణుని గౌరవాస్పదుఁ డగుభగవద్భక్తునిఁగా వర్ణింపవలయును గాని, హాస్యాస్పదునిఁగా

సీ. తొగఱేనిలోకందు దిగజాఱె ననఁగ మొగమ్మున బవిరిగడ్డమ్ము మెఱయ
నుదయాద్రిశిఖరంబు తుద భానుబింబంబు సాటి నొదలఁ గావిశాటి మెఱయ
బొమల నెన్నడిమిపద్మము దళంబుల రేఖ రహిఁజూపు నూర్ధ్వపుండ్రంబు నిగుడ
లోనిడి హరిభక్తి పైని ముద్రించె నా శంఖచక్రములు భుజములఁ జెలఁగఁ
గీ. త్రిపథగాభావ మొకచోటఁ దెలుపుచున్న
త్రిదశనదివోలె నఱుత జన్నిదము దనరఁ
బూర్ణతరుమూలజలకుంభముల గణించు
సరణితోఁ జుత మాధవస్మరణ మమర.

మల్లయవర్ణించిన—

క. నామములు దీర్చి తులసీ, దామంబులు వైచి వేలతననుగఁ దగునీ
సాములె కారా మగువల, బాములఁబడు వారు వేషభాషల గుఱుతే?

అనుపద్యముకంటెఁ దమ్మకవి చెప్పిన—

క. ఇటువంటయ్యలె కారా, చిటుకుమనక యుండ సంజచీఁకటివేళ౯
ఘటచేటికటులై యిక్కటకంబునఁ దిరుగువారు కంజదళాక్షీ!

అనుపద్యమే సరసముగా నున్నది. కాని, దేవదేవి యోగినీవేషము వేసికొని విప్ర నారాయణునిఁ జేరినపు డాతని—

క. అమ్మగువ గనుంగొనియె౯, ముమ్మరముగఁ బట్టెనామములు మై నెల్లం
గ్రమ్మికొన నుట్టిఁ బెట్టిన, గుమ్మడికాయయును బోలెఁ గూర్చున్నతని౯.

అని పరిహాసించినపద్యముకంటె మల్లయ కవి చెప్పిన యీక్రిందిపద్యమే సరసముగా నున్నది.

చ. ననిచినగుజ్జుమావికెలనం దగుగందపుద్రానికొమ్మలం
బెనఁగొనియున్న మల్లికలపెక్కువ గన్గొని నీళ్లుగట్టి సం
జనితకుతూహలాంకురము శాఖలువాఱఁగ వచ్చుచున్నయ
మ్మునికులసార్వభౌముని ముముక్షువరేణ్యు మహానుభావుని౯.

దేవదేవి దాసరిసానివేషము, విప్రనారాయణుఁడు దేవదేవిని వెంబడించు టయు నిండు నందును గొంచె మెచ్చుతక్కువగా సమానముగానే సరసముగా

నీపట్టెతిక మణి నీతిరుచూర్ణంబు గణికకు వెండిబంగారు లగునె

యనుపద్యముం బోలినపద్య మిందుఁ గనరాదు. ఆవిటకంటకియే తన ొప్ప చెప్పికొనుసందర్భమున మల్లయకవి చెప్పిన—

. కచుబట్టతలల మోఁకాళ్లను ముడివెట్ట నేనేర్తు మఱియును నేనెనేర్తు

అనుపద్యముం బోలినపద్య మందును గానరాదు. ఇట్లే పరిశీలింపఁగా నేవో న్ని మెఱుఁగులు, కొన్నిలోపములు నిందు నందును గానవచ్చును గాని మొత్తము ాఁదఁ బరికింపఁగాఁ దమ్మకవికంటె మల్లయకవియే యౌచిత్యమున కెక్కువ ాటుపడె ననుట నిశ్చయము.

ఒకటేకథ గలిగినరెండుగ్రంథముల నొకదానితో నొకటి పోల్చి పరిశీలించు పుడిట్లే యేవో కొన్నితారతమ్యములు కనుపట్టక పోవు. ఈ దిఙ్మాత్రం బగు మర్శన మైనను బ్రాచీన మయ్యు నవీనముగాఁ దలయెత్తుచున్న యీవిప్రనారా యణచరిత్రయందలి సారస్యమును లోకమునకుఁ దెలుపుటకొఱకే, కాని, యిది ఱకే లోకములో సుప్రసిద్ధ మైన వైజయంతీవిలాసంబునఁ గొఱంతలు గలవని తెలుపుటకుఁ గాదు.

— * కవిత్వము. * —

ఈకవి ప్రబంధపరమేశ్వర బిరుదాంకితుఁ డగునెఱ్ఱాప్రెగడవంశములోనివా డయినందుల కీతని కవిత్వ మావేరు నిలువఁబెట్టుటకుఁ దగినట్లుగా సరసజనరంజకంబుగా లలితశైలిచే నిరర్గళధారచే నొప్పుచున్న దనుటకంటె వేఱుగా వివరింప నక్కఱ లేదు. ఆంధ్రకవులు సామాన్యముగా వాడినవేకాక యిందుఁ గొన్ని క్రొత్తకల్పనలు గూడఁ గలవు. ఇందుల కొక్కయుదాహరణము.

ఉ. ఎల్లజనుల్ పయోరుహభవేశ్వరవిష్ణుమయాత్ముఁడైనవాఁ
డల్లవికర్తనుం డనుచు నాతఁడు రాతఁడు గాఁడు నేనసూ
తెల్లమటంచు లోకులకుఁ దెల్పినరీతిని జంద్రునందు రా
గిల్లెను మేనిపైఁ బొడుపుఁగెంపును బాండిమముం గళంకమున్.

కథ లోకప్రసిద్ధ మగుటచే దీనిని దీనియందలి వర్ణనాదికమునుగూర్చి వి

యుండలే దనుటయు, నీతని కవిత్వము నిర్దుష్టమై ప్రామాణికముగాఁ దగియున్న దనుటయు నిందలి విశేషాంశము లని సంతసింపఁదగును.

— * గ్రంథముద్రణవిశేషములు. * —

ఈగ్రంథము ప్రతి యొక్కటియే పరిషత్తునకు లభించినది. దొరకిన ప్రతి యైనను నడుమనడుమఁ గొంచెము శిథిలమై యున్నది. సాధ్యమైనంతవఱకు కాయాక్లిష్టభాగములను లేఖనదుష్టభాగములను సవరించి ముద్రించుటకై ప్రయత్న మొనరించితిమి. అందందుఁ గుండలీకరణము చేయఁబడిన పదవర్ణవాక్యములు సందర్భానుసారముగాఁ బూరించితిమి. కవియభిప్రాయ మేమియుఁ దెలియని భాగములను చుక్కలు పొడిచి విడిచిపెట్టితిమి. మఱి కొన్ని తప్పు పాఠములను మూలమున సవరించి యాయపపాఠములను మాతృకలో నున్నట్లుగా నడుగు భాగమునఁ జూపితిమి. మాతృకలో లేనియర్ధానుస్వార శకటరేఫముల నిందుఁ జేర్చితిమి. కేవలలేఖనదోషములు సవరించుటతప్ప పాఠము దిద్దలేదు.

ఎట్లయిన రెండవప్రతి సంపాదింపవలయు నని యెంతో యత్నించితిమి. కాని, మాప్రయత్నము నెఱవేఱ దయ్యె. మల్లయకవి యెంతో శ్రమపడి లోకోపకారకముగా రచియించిన యీగ్రంథము యొక్క జీవన మీయొకప్రతితోనే యుండుటచేతను, నిదియు మిక్కిలి శిథిలావస్థకు వచ్చుచుండుటచేతను, నాంధ్రభాష కలంకారముగాఁ దగిన యీకావ్యమును ముందుగా నెట్లయిన ముద్రించుటయే మంచి దని యట్లుగావించినారము. ప్రథమముద్రణ మగుటను, ప్రతి యొక్కటియే యగుటను సంభవించిన ముద్రణలోపములను మన్నింప విద్వల్లోకమును వేఁడుకొనుచున్నారము. మఱియుఁ జిరకాల మీప్రతిని సంరక్షించి మాపరిషత్తున కొసంగిన చిత్తూరుజిల్లా పెద్దతిప్పసముద్రగ్రామనివాసులగు మ. రా. తాళంకి వేంకటపతి గారి కెంతయుఁ గృతజ్ఞులము.

ఇట్లు, గ్రంథప్రకాశకులు,

జయంతి రామయ్య.

మల్లాది సూర్యనారాయణశాస్త్రి.

విషయసూచిక.

	పుట.
ఇష్టదేవతాదిప్రార్థనము	1
అవతారిక	2
కృతిపతివంశావతారము	4
షష్ఠ్యంతములు	7
కథాప్రారంభము	8
విప్రనారాయణుని జన్మము	9
విప్రనారాయణుని వైరాగ్యము	10
శ్రీరంగపురవర్ణనము	13
విప్రనారాయణుఁడు పుష్పవనము నిర్మించుట	17
శ్రీహరిలీలావినోదము	20
దేవదేవీసౌందర్యవర్ణనము	21
వేసవి వర్ణనము...	22
వేశ్యలు విప్రనారాయణునిం గనుఁగొనుట	25
వేశ్యలు పంతములు వేసికొనుట	26
దేవదేవి విప్రనారాయణుం జేరుట	29
సూర్యాస్తమయాది వర్ణనము	31
దేవదేవి విప్రనారాయణు వంచింపలేక వగచుట	35
దేవదేవికి రంగనాథుఁడు స్వప్నమునఁ గనఁబడుట	,,
సూర్యోదయాది వర్ణనము	,,
విప్రనారాయణుఁడు దేవదేవిం గాంచి పర్ణశాలకు రమ్మనుట ...	38
వేశ్యమాత విప్రనారాయణుని వెడలఁగొట్టుట	45
రంగపతి దేవదేవికి బంగరుగిన్నె నిచ్చుట	49
విప్రనారాయణుఁడు మరల వేశ్యయిల్లు సొచ్చుట	53
తలవరులు బంగరుగిన్నెఁ గనిపెట్టుట	60
రంగపతి చోళరాజునకుఁ బ్రత్యక్షమగుట	

శ్రీరస్తు

విప్రనారాయణచరిత్రము.

ప్రథమాశ్వాసము.

—* ఇష్టదేవతాదిప్రార్థనము *—

ఉ. శ్రీముకురంబు లైననునుఁజెక్కులఁ బర్విడుమందహాసరే
ఖామధురాధరప్రభలు గన్నులహైమకరార్కకాంతులుం
దామును వియ్యమంద భువనత్రయ మేలెడురంగశాయి కాం
తామకరాంకు మాకనరనాథునితిమ్మనృపాలుఁ బ్రోవుతన్. 1

మ. తన కాఖేటకసారమేయములు గంధర్వంబు లిచ్ఛావిహా
రనిశాంతంబులు వందిమాగధులు గాఁ బ్రామిన్కులం జేసి ని
త్యనవౌన్నత్యముఁ గన్నదేవుఁ డవనీధౌరేయబాహాభుజం
గునకు న్మాకయతిమ్మశౌరికి నొసంగున్ శాశ్వతైశ్వర్యముల్. 2

చ. గరిమ హిరణ్యగర్భుఁ డయి కావలి గా నిడికొన్నయామికో
త్కరముగతిం గెలంకులను గ్రమ్ముచుఁ దుమ్మెద లుల్లసిల్లఁగా
సరవిని దమ్మిక్రొవ్విరిహజారమునం గొలువుండుభారతీ
శ్వరుఁడు చిరాయురున్నతు లొసంగును మాకయతిమ్మశౌరికిన్. 3

మ. నిను మాయాతరుణి న్వరించునెడ నానెయ్యంపుఁ దోఁబుట్టు విం
దునవోత్తంసుఁడు గట్టఁబోలు గళమందుం దాల్చిబొట్టంచు నా
త్మనపినద్యుతిఁ బొల్చుకౌస్తుభమునుద్యద్భానువుం జూపి వి
ష్ణుని నర్మోక్తులఁ దేల్చుపెద్ద* దయఁ బ్రోచున్ సాళ్వతిమ్మాధిపున్. 4

ఉ. క్రొన్నెలబాసికంబు నెఱికొప్పున వెన్నెల గాయఁ గేలుఁద
మ్మి న్నవరత్నదర్వి నునుమించులు మించఁగ సామజంబుమో
మన్నను గన్నతల్లి తుహినాచలకన్యక యన్నపూర్ణ యి
ర్థి న్నిరతంబు మాకవిభుతిమ్మనయింట వసించుఁగావుతన్. 5

శా. తాయిం బద్మభవాపదానములపాటల్ తేట లుప్పొంగఁ జం
దోయిం గచ్ఛపిఁ జేర్చి గోర్గొనలకాంతు ల్వింతలై వెన్నెలల్
గాయం దంతులు మీటి తాలు గరఁగంగా గానముం జేయుభా
[illegible] తీశ్వరునకున్ సంధించు వాగ్గేఖరుల్. 6

ఉ. తల్లికిఁ బ్రీతిగా సవతితల్లి యటంచును మంచుగట్టురా
యల్లుని శేఖరంబు గుడియున్నది యింక జలంబు లన్నియుం
జల్లఁ దలంచి శైశవమిషంబున నందఱుఁ బట్టఁబట్టన
ల్లల్లనఁ దొండ మెత్తు గిరిజాత్మజు దంతిముఖున్ భజించెదన్. 7

గీ. భక్తకోటికిముంగొంగుపసిఁడియగుచు, గరిమఁబురుషార్థసిద్ధులుగలుగఁజేయు
మామకాన్వయదేశికస్వామి యైన, శంకరస్వామిసంయమీశ్వరు భజింతు. 8

క. తవిలి నుతించెద విద్వ, త్కవులన్ వాల్మీకిఁ గాళిదాసు మయూరున్
శివభద్రు బాణు మల్హణు, భవభూతిం జోరు మాఘు భారవి దండిన్ 9

ఉ. ధారఁ జెలంగి నిత్యపరితర్పితరాజరసజ్ఞమై యసా
ధారణభారతాదృతపదంబులు మించి నిరంతరక్షణా
ధారమహామహత్త్వసహితం బగుచున్న యభట్టభారతీ
సారసుధారసంబు బుధసంస్తవనీయము గాకయుండునే. 10

క. ప్రాకటనవరసకలనా, సాకల్యము మెఱయుమధురసమధుద్రాక్షా
పాకప్రబంధరచనన్, జోకం దగు తిక్కయాయజూకుం దలఁతున్. 11

గీ. సుకవిసంస్తుత్యు శంభుదాసుని నుతింప, నేర్తునే యైన నేను వర్ణింతు నతని
చిన్నిమనుమఁడఁగావునఁజెఱుతవాండ్ర, కొదలుపలుకులుముద్దు సేయుదురుగాదె?

సీ. ప్రతిభతో నారణ్యపర్వశేషముఁ జెప్పెఁ గవులకుఁ జెవులపండువులుగాఁగ
వల్మీకభవువచోవైఖరి రామాయణంబు నాంధ్రప్రబంధంబుఁ జేసె
నారసింహునిపురాణ మొనర్చె హరిమెచ్చినన్ను నెన్నఁడుఁ జూచినాఁడవనఁగఁ
ప్రౌఢిమై హరివంశభాగముల్ (రెండును) రచియించె సభలందుఁ బ్రాజ్ఞులెన్న
ఆ. దురితహరుఁ బ్రబంధపరమేశ్వరుని జెద, ల్వాడనిలయు నాదువంశకర్త
ధన్యమూర్తి శంభుదాసు నెఱ్ఱాప్రెగ, డను నుతింప బ్రహ్మకును దరంబె!

ఉ. ఒచ్చెము లేనిచో వెదకు నొచ్చెము లచ్చతురాస్యు నేనియున్
మెచ్చఁడు విద్యలం గలుగు మేలిమియుం గడువట్టి ప్రజ్ఞచే
నిచ్చకు వచ్చినట్లు చరియించును దుష్కవి తచ్చరిత్ర మే
యచ్చున నెన్ని చూచిన నహా నగుఁబాటుగదా గణింపఁగన్. 14

—* అవతారిక *—

వ. అని యిష్టదేవతా నమస్కారణంబును గురుచరణస్మరణంబును బురాతన మహాకవిస్తుతియునుం సుకవినిరాకృతియునుం గావించి వంశపరంపరాను
బంధప్రబంధ[illegible]

యవసరంబున విశ్వవిశ్వంభరాభారధురేయనిజభుజాదండుండును మేదినీ
మీసరగండుండును నిరాఘాటధాటీమరుజ్జవనకంఖాణరింఖాసంఘాత సము
ద్ధూతధూళీపటలచటులాంధకారఖద్యోతాయమానద్యోతితాదిత్యుండును ని
జయశశ్చంద్రచంద్రికాధవళితాశాకటాహుండును విలాసవతీమనోహరరూ
పరేఖాహల్లకభల్లుండును జౌహత్తమల్లుండును, సకలజనస్తూయమానాస
మానదానధారాతరంగిణీమోహితవాహినీకళత్రుండును గరోరధారాసము
ద్దండదోర్దండకరవాలఖండితాహితసమూహుండును ధరణీవరాహుండును
ముఖరితపటుపటహభేరీభూరిభాంకార ప్రతిభయపలాయితప్రతిభట(పట)లా
వసథాయమాన గిరిగహనగుహాముఖవిముఖశరభసింహశార్దూల వరాహో
చ్ఛభల్లుండును జాణూరమల్లుండును నిజచరణశరణాగతవిమత (ధరణీ)పాలబా
లికాకరధృతకనత్కనకకలాచికనకాలుకాకర్పూరపేటీపేటీకరంభుండును నైవ
రగండుండును మాకరాజన్యగర్భాబ్ధిరాకాచంద్రుండును నగుతిరుమలరా
జేంద్రుండు. 15

మహాస్రగ్ధర. కర్ణాటాధీశదత్తోత్కటవివిధమణీకంకణానర్ఘకోటి
స్వర్ణగ్రైవేయభూషాచకచకరుచిరాస్థాన మెల్లం జెలంగన్
నిర్ణిద్రాశేషవిద్యానిపుణకవిసుధీనీతివిద్యాసమాసా
భ్యర్ణుండై భద్రపీఠిం బ్రకటితవిభవప్రౌఢిం గొల్వుండి వేడ్కన్. 16

క. వినయోన్నతుఁ గామాక్షీ, జననీనందనుని సరససాహిత్యజనీ
జనకుని నాగ్వేలాన్వయు, జనితుని శ్రీవత్సగోత్రు శైవాచారున్. 17

సీ. నన్నుఁ బిలిపించి యర్ధాసనమున నునిచి, యాదరోక్తుల నిట్లని యానతిచ్చెఁ
బెక్కు దెఱఁగులఁ గృతులు చెప్పించుకొంటి, నైన నాకొక్క పద్యకావ్యంబువలయు.

మ. శాతకృపాణనిర్దళితశత్రుఁడు సాళువనారసింహధా
త్రీతలభర్తయు న్గజపతిప్రముఖుల్ చతురంతయాన భూ
షాతపనీయవస్తువు లొసంగఁ దనర్చిరి నీయనుంగుము
త్తాతయుఁ దాతయు న్భువి ప్ర(థా)తలు మల్లనయెఱ్ఱనాహ్వయుల్. 19

శా. రాజుల్ మెచ్చఁగఁ జెప్పి కావ్యములు హేరాళంబుగా నద్రిక
న్యాజాని న్భజియించు నిత్యనియతిం దత్కాలపూజాక్రియా
భ్రాజిష్ణుత్వమునన్ జపించు దినముం బంచాక్షరీమంత్రముం
దేజోవంతుఁడు లింగనార్యుఁడు గుణోత్కృష్టుండు మీతండ్రియున్. 20

క. అనఘ నురచనం దింపదగ మును రుక్మాంగదచరిత్రమును మహిమ నొన

వ. కావున విష్ణుభక్తిపరాయణం బగు విప్రనారాయణుచరిత్రంబొనరించి మదీయమనోరథంబు సఫలంబు సేయు మని కర్పూరతాంబూలజాంబూనదాంబరాభరణంబు లొసంగినం బరిగ్రహించి కృతిముఖాలంకారంబుగాఁ దదీయవంశావతారం బభివర్ణించెద. 22

—* కృతిపతివంశావతారము *—

ఉ. అం(చల)తేరుఁ బల్కుజవరాలును బొక్కిటితమ్మిరచ్చ క్రొ
మ్మించులనీనుమేను నునుమిన్కుపొగడ్తయుఁ (జివ్వ)బోన మూ
సించినకాన్పు ముజ్జగముఁ జేసిననేర్పును జన్నిదంబుఁ దీ
వంచమొగంబులుం గలుగువాఁడు చెలంగును వేల్పుఁబెద్ద యై. 23

క. అతఁ డత్రిఁ గనియె నతనికి, సుతుఁ డయ్యెను జంద్రుఁ డతనిసుతుఁ డయ్యెబుధుం
డతనికిఁ బుట్టెఁ బురూరవుఁ, డతఁ డాయువుఁ గాంచె నహుషుఁ డతనికిఁ గల్గెన్.

ఉ ఆకమనీయమూర్తికి యయాతి జనించెను దత్కులంబునం
బాకమురాచిరా జనునృపాలుఁడు పుట్టె బలంబు శత్రులుం
టాకముగాఁగ లోకము ననారతనైజభుజాపదానజ
ల్పాకముగాఁగ మించెను దపఃపరిపాకమహత్త్వసంపదన్. 25

క. ఆజనపాలుఁడు గాంచెను, రాజకరాంభోజుఁ దిప్పరాజు నతండు
ద్వేజితశరణ్యశరణాం, భోజుం గనె భానుతేజు ముమ్మడిరాజున్. 26

ఉ. ఆపృథివీశరత్నమున కాత్మజులుం బెదమూకరాజు శౌ
ర్యాపరబాహులేయుఁడు గుణాభరణుం డెఱమూకరాజు ల
క్ష్మీపతిరాజు దానగుణశీలుఁడు ముమ్మడిరాజు నెఱ్ఱధా
త్రీపురుహూతుఁ డర్థిసురధేనువు తిమ్మనృపాలచంద్రుఁడున్. 27

క. అందు నెఱమూకమహీశు, క్రందనుఁ డగు కుమారమూకఘనుఁ గాంచె నతం
డిందుముఖికందర్పు న, రిందము శ్రీరంగనృపవరేణ్యునిఁ గాంచెన్. 28

ఉ. వారలలోన దానగుణవంతుఁడు ముమ్మడిరాజచంద్రుఁ డం
భోరుహబంధుతేజుఁ డతిపుణ్యుఁడు వైరిమదాపహారి దే
వేరులుగా వరించె జనవిశ్రుతరాచమదేవి నంచితో
దారగుణాన్వితం దిరుమలాంబను సౌఖ్యరసైకశీలుఁడై. 29

సీ. ఆపురంధ్రులయందు నగ్రపత్నికి ధైర్యమంథానగిరి యెఱ్ఱమూకరాజు
వెంగళక్షితిపాలపుంగవుండును(1)బట్టుమూకరాకన్న రఘుపతిరాజు
ఘనుఁడు లక్ష్మీపతిక్ష్మాపతి తిప్పరాజేంద్రుఁడుఁ గలిగిరి యితరసాధ్వి
వలనఁ దిమ్మఘనుండు నలరామచంద్రుండు వరదరా జెఱమూకధరణిధవుఁ డను

గీ. జననమును బొంది శాశ్వతైశ్వర్యమహిమఁ, జక్రవర్తులఘాతిని షడ్గుణముల
సరణిఁ బురుషార్థములఁ దేవఁ జతురుపాయ, ములవిధంబున ప్రఖ్యాతి వెలసిరందు.

క. మానధనుల్ దానస్వ, ర్ధేనుసమానులును నైనతిరుమలదేవీ
సూనులలోఁ దిమ్మమహీ, జాని ఘనుఁ డయ్యె రామచంద్రుని దేవఁ. 31

తరలము. అతఁడు సంగరరంగమందుఁ గరాసిభిన్నవపుఃపర
క్షితవిరోధిగళక్షతక్షతజంపుటేఱులు విక్రమో
న్నతగతిం గలిగించి పేర్చె ననారతంబు మహీతలం
బతులభంగి ననేకశోణనదాన్వితం బన మించఁగాఁ. 32

గీ. ఆనృపాలుఁడు తనకు సర్ధాంగలక్ష్మి, యైనబొమ్మలదేవియం దాత్మజులను
గనియె లక్ష్మీపతీంద్రు మాళక్షితీశుఁ, బాపవిభునిం ద్రిమూర్తులపగిది వారి.

వ. అందగ్రజుండు. 34

క. పరమపతిభక్తిగుణసం, భరిత సుజనవినుత మల్లమాంబాదేవిం
బరిణయమై చినతిరుమల, నరపతిఁ గనె విష్ణుకీర్తనప్రవణాత్ముఁ. 35

శా. ఆలక్ష్మీపతిసోదరుండు నయవిద్యాశాలి మాకావనీ
పాలుం డాదిమదానవర్తనమునం బ్రఖ్యాతుఁడై వైభవ
శ్రీల న్మించెను బంధుజాలమును బ్రోచె న్నీతిచే భూతలం
బేలెఁ వైరులఁ దోలె వింధ్యగిరిమధ్యేకాననశ్రేణికిఁ. 36

మ. నృపచూడామణి యావదాన్యగుణశాలినుండు జన్యక్రియా
నిపుణుల్ డెబ్బదియేడుపాళెములమన్నీ లేకమై పైచగుం
డ్లపయి న్వచ్చినఁ గోట వెల్వడియె లీలన్ గోట(మా)కతమా
ధిపుఁ డంచు న్నుతియింప వారి భుజశక్తిన్ గెల్చె సామాన్యుఁడే! 37

మ. అలఘుప్రాభవుఁ డానృపాలుఁ డనసూయారుంధతీతుల్యఁ ది
ప్పలదేవి న్వరియించి కాంచె సుతులం బ్రత్యర్థిధాత్రీధరేం
ద్రులఁ దిమ్మక్షితిజాని బొమ్మనరనాథున్ భీమబాహాబలో
జ్జ్వలు లక్ష్మీపతిరాజుఁ బ్రాక్తనతపస్సంపత్ప్రభావంబునన్. 38

క. ఆభూపాలకులందుం, బ్రాభవశౌర్యప్రతాపభాగ్యోన్నతులన్
శోభిల్లెఁ దిరుమలేంద్రుఁడు, నాభాగదిలీపరంతినహుషులదేవఁ. 39

సీ. విమతగర్వావంధ్యవింధ్యాద్రి కెవ్వానిభీమకరాసి కుంభీభవుండు
త(రుణీజనమ్ముల) తలఁపునేత్రమ్ముల కెవ్వానిసౌందర్య మి(నకరంబు)
సరససరసంసహశారిక కెవ్వానిబాహుపీఠిక వజ్రపంజరంబు

గీ. యతఁడు ప్రెగడొందుజన్యక్రియానుకూల, సకలసన్నాహసదనన్యసాధ్యదుర్గ
గిరివిభేదనమార్గజాంఘికబలుండు, ధీరగుణహారి మాకయతిమ్మశౌరి. 40

మ. హలిబాహాబలశాలి మాకవిభుతిమ్మాధీశుఁ డుద్యద్గుణా
కలితుం డభ్యుదయంబుఁ బొందుట మొదల్గా నర్థివిద్వత్కవీం
ద్రులసద్మంబుల మిత్రమందిరములందున్ బాంధవాచార్యమా
న్యులగేహంబులనుం దడంబడుచు నుండు న్పొండియుం బైఁడియున్. 41

ఉ. ఇందిర నంబుజాక్షుఁడు శచీందుముఖిం బురుహూతుఁ డద్రిక
న్యం దరుణేందుమౌళి (యుఁబ్రియం) బెనఁగ న్వరియించినట్లు గో
విందమదేవి నుజ్జ్వలనవీనగుణాభరణ న్వివాహమ
య్యెం దగ సాళ్వమాకధరణీశ్వరుతిమ్మనృపాలుఁ డిమ్ముగన్. 42

ఉ. ఢాక నరాతు లెల్లను వడంకుచుఁ గప్పము లీక యానతుల్
గాక నిరంతరంబు నుడిగంబులు సేసెద మంచు నొండొరుల్
రాక భయంబు లేక సమరస్థలిలో నెదిరింప శక్తులే
మాకయతిమ్మభూవరుసమక్షమునన్ శరచాపహస్తులై. 43

. అతులసాహసగుణవిక్రమార్కవిభుఁడుఁ, జండకోదండవిద్యాధికుండు నైన
మాకభూవరుబాలబొమ్మక్షితీశ, వరుఁడు తిప్పమదేవి నుద్వాహమయ్యె. 44

. సత్పాత్రదానప్రశస్తికి శిఖరప్రతిష్ఠగా వినయంబు తేజరిల్ల
నంగనాజనమనోహరలీలకును మేలుబంతిగా నవికారభావ మొప్ప
ధైర్యశౌర్యవివర్ధతకుఁ దలకట్టుగా సాహంక్రియావృత్తి యతిశయిల్ల
సరసమాధుర్యవాక్సరణికి వన్నెగా నతులితసత్యసంధత చెలంగ

. దర్పితాహితధారణీధవమహాప్రతాప, ధాసమర్పితవస్తుసాదరకటాక్ష
వీక్షణుండైనమాకభూవిభుకుమార, వరుఁడులక్ష్మీపతిక్షితీశ్వరుఁడు వెలయు.
పెక్కుమాఱులుపార్వతీప్రియరమాధి, పులకుఁ జేయించెనవలక్షపూజనములు
వరుసఁ జెప్పించికొనియె సంవరణచరిత, మెలమి మాకయలక్ష్మీపతీశ్వరుండు.
(చండ)జ్యోత్స్నాపతి ధరణీ, మండితనిజభుజుఁడు గండమండలవిచల
త్కుండలుఁ డహితారుంతుద, కాండుఁడుమాకవిభుతిమ్మ ఘనుఁడు చెలంగున్.

. కదనమునందుఁ దిమ్మవిభుఖడ్గముచే హతులైనవారిఁ దా
మెదురుకొనంగ నేసలు పయింబడఁ జల్లఁగ సంభ్రమంబునం
బొందువ సుధారసంబుఁ దమి బువ్వము వెట్టుచు నుండఁగాఁ జుమీ

మ. మహిళాసూనశరుండు మాకవిభుతిమ్మక్షోణిపాలుండు పూ
ని హరిప్రీతిగ నర్థితోడ నొసఁగున్ హేమాద్రికల్పోక్తహే
మహయగ్రామమదేభధేనుకధరామాణిక్యముఖ్యంబుగా
సహిరణ్యోదకదానపూర్వముగ నిచ్చెల్ భూసురశ్రేణికిన్. 49

చ. అరుదుగ మారుతాశనగళాకృతికిన్ భయమందె ధారుణీ
ధరకటకస్థలీకఠినత న్వొలఁగందె దిశామదేభరా
ట్కరపుటభేదనక్రియలు గావని రోసి ధరిత్రి నిల్చె ను
స్థిరముగ మాకభూవిభునితిమ్మన బాహుపురిం బ్రియంబునన్. 50

చ. ఇల నెలకోటలందుఁ జరియింపఁగ సాధము లెక్కఁ జిత్రప
ఱ్ఱులమృగరాజిఁ జూడ సమకొల్పునుకాఁ దమకూర్చు నెయ్యపుం
జెలులకు సాళ్వమాకనృపశేఖరుతిమ్మ నృపాలచంద్రుతోఁ
గలసను మార్కొనంగడఁగు గబ్బివిరోధు లదేమిచిత్రమో! 51

—* షష్ఠ్యంతములు. *—

క. ఈదృగ్గుణగణపేటికిఁ, గోదండకళావహాసితకుంజరరక్షో
భేదికి(సమ)ధికరణయవ, సాదవిధేయునకు విక్రమాజేయునకున్. 52

క. అతులితనుతవితరణయుత, చతురకరోదగ్రునకును సమరా(హూత)
ప్రతిపక్షక్షితిపక్ష, త్యతివక్షఃక్షతజలక్షితాస(హను)నకున్. 53

క దోర్గర్వదళితరిపుకట, కార్గళవర్గునకు శాశ్వతైశ్వర్యకళా
భర్గునకు సాధితాహిత, దుర్గాధ్యక్షునకు శ్రీవధూవక్షునకున్. 54

క. వేదండ...నవకర్ణన, కాదినృపాలప్రతాపహాసదఖిలదిశా
మేదురపద్గుణరేఖా, ప్రాదుర్భవదతులకీర్తిపరిపూర్ణునకున్. 55

క. ఇలరాజదిలీపునకును, సలలితరూపునకు సత్యసల్లాపునకున్
బలవద్విరోధిపార్థివ, కులసంతాపునకు సోమకులదీపునకున్. 56

క. నరనుతకఠారిసాళువ, వరబిరుదాంకునకుఁ గాంతివంచితరాకా
హరిణాంకునకును మాకయ, తిరుమలనరపతికి సారథీగీష్పతికిన్. 57

క. [illegible] విపనారాయణచరి

—* కథాప్రారంభము. *—

సీ. ప్రాచీనకంటకప్రకటకుట్టనగళత్పుండ్రేక్షురసఝరాపూరితంబు
సకలజాంతవపిపాసాహారినారికేళాంబుసంభృతతటాకావృతంబు
గారుత్మతాశ్మశంకామిళత్ఖేచరపాటలక్రముకశలాటుకంబు
తనుమరుచ్చ్యుతమహీతలబహుధాభిదేళిమపాంథనాగవల్లీదళంబు
గీ. రంగదురుగోష్ఠరింఖత్కడంగరీయ, జిగమిషాత్వరఖురహతజీర్ణచూర్ణ
తోదమారీచరేణుసంయుక్తదశది, శాప్రదేశంబు చోళదేశంబువెలయు. 59
క. తిరునాళ్లను దేరులు నన, వరతంబును నంగరంగవైభవములునుం
దిరమగును దేవళంబులఁ, బరఁగఁగ నెఱకకోఁడి గూయుపల్లియనైనన్. 60
క. అంద మగు భరతఖండం, బందును గాశ్మీరఖండ మనఁ దద్దేశం
బెందును మహిమను రాజ్యము, లందున శ్రీరామరాజ్యమనఁగా వెలయున్.
క. ధారణి మండంగుడి యను, పేరం దద్రాజ్యమందుఁ బెంపు దలిర్పన్
వైరించిపురప్రత్యా, హారంబై యొక్క యగ్రహారము వెలయున్. 62
సీ. హుతహావిశ్చర్వణోద్యుక్తులై గీర్వాణపుంగవుల్ గ్రుక్కిళ్లు మ్రింగుచుండ
హవ్యముల్ భుజియింపనలవిగా*కొరులగ్నిసప్తజిహ్వలకుముచ్చటలుమునుఁగ
మఱపునఁదాఁబితామహుఁడుప్రాఁజదువులుచదువసంధ్యలుసొచ్చియొదిఁగివినఁగ
సతతాహ్నికక్రియాసంశయంబులు దీఱ నందంద బ్రహ్మర్షు లధివసింపఁ
గీ. బరఁగు పరిపక్వఫలభారభరితవిటపి, లసితసురభిళకిసలయప్రసవభసల
విసరలసదుపవనతీర విబుధ......నియవ్విప్ర... 63
క. సాదులనందగు నానా, వేదులు నాగమపురాణవేదాంతకళా
వాదులుఁ జెలఁగుదు రప్పురి, వేదులపై సోమసూర్యవీథులయందున్. 64
క. స్వస్తి యననోళ్ల రప్పురి, వాస్తవ్యద్విజులు వస్తువాంఛల ధనదున్
స్వస్తి యనుమాట విన్నను, నాస్తియు నన నోళ్ల రందునం గలవిప్రుల్. 65
శా. ఖ్యాతి న్మించి సదక్షిణాకముగ నాహారంబు ధాత్రీసుర
వ్రాతం బందుఁ బసిండిపళ్లెముల ధారాదత్తముల్చేయ న
య్యో తారాధిపమౌళి యేమిటికి రాకున్నాఁడు వే రాఁగ న
య్యాతిథ్యం బొనరింప నీక్షణమె భిక్షాన్నంబు వారింపఁడే. 66
సీ. ఆనగరంబునం బ్రతిగృహంబున నధ్వరకర్తలైనతే
జోనిధు లెందఱో యెఱుఁగఁ జోద్యము లెప్పుడు చూత మంచు స్వా
హానినదంబులు స్మృతి యజాంచితఘోషము యాయజూకహే

సీ. చందురులోనున్నకందుఁ దామఱఁగించు తేవ* జెందలలకొండీయలు చెలఁగ
జిగిమీఱు మడుఁగుఁగుచ్చెళ్లు దుత్తూరపుష్పముల కైవడిఁ గటిస్థలుల మెఱయ
మేచాయకోడి క్రొమ్మెఱుఁగులు చరణానతములైనగతిహంసకములు మొరయ
మొలకచన్నులతోడిముచ్చట కత్తాడు చెలువునఁ దడఁబాటుచెవులు వ్రేలఁ

గీ. గలిత మంజులమం(జరీగాథ)వికచ, చకచకద్యుతి గండపాళికల నెసఁగఁ
బావనక్షోణిసురబాలికావరేణ్య, లమరుచుండుదు రయ్యగ్రహారభూమి. 68

మ. నటదలోర్ధ్వశిఖాభిరాములు సువర్ణగ్రంథిభూషాపరి
స్ఫుటకర్ణద్వయరంధ్రదర్శితనిజాంసుల్ దర్భముద్రాంగుళీ
ఘటితాలంకరణుల్ జలస్నపనరాగద్యోతధౌతాంబరుల్
నిటలాలంకృతగోపిచందనులు వర్ణింపం బురిభూసురుల్. 69

మ. గోనబై దండములందుఁ గ్రొంబసుపునిగ్గుల్ దేఱుకౌపీనబం
ధనము ల్ముంజులు వ్రేల్మిబొట్లుఁ గడు నందం బొందఁ గృష్ణాజినం
బునఁ గీలించినజన్నిదంబులు మనోమోదంబు సంధింపఁగా
ఘనతం బొల్చు సమిత్కుశాహరణరింఖద్బ్రహ్మచార్యోఘముల్. 70

—* విప్రనారాయణునిజన్మము *—

క. హరివనమాలికయంశము, ధరలోపల నవతరింపఁ దలఁచిన దై య
ప్పురి నొక్కవిప్రకాంతయు, దరముఁ బ్రవేశింప సతికిఁ దగ నెల మసలెన్.

సీ. ఇతరమానవకాంత లెన గారు తన కనియుమియుకైవడినిఁ జిట్టుములు బలిసె
హరిత్రివిక్రమమూర్తియయ్యెనీక్రియ యనన్న గతిఁ గ్రమక్రమమునఁ గౌను వొదలె
నర్భకుకీర్తి పై కావిర్భవించెనో యన మోముపాండిమ యతిశయిల్లె
విశ్వంభరుని మనోవీథి నిల్పినపుత్త్రుఁ దాల్చుట నన సోలుఁదనము మించెఁ

గీ. బ్రకటదౌహృదకుంభసంభవవిభూతి, యౌవనారంభఘనవిలాసార్ణవంబు
నింకఁ జేసినచోఁ దిరోహితము లైన, తత్తరంగంబు లన నింతితఱులు విరిసె.

ఉ. అంతట జిష్ణుతారను ధరామరతామరసాక్షి వేదవే
దాంతరహస్యవేది సుగుణైకశరణ్యు నగణ్యశేముషీ
మంతుని భూరితేజు సుకుమారుఁ గుమారునిఁ గాంచె దేవకీ
కాంత సరోరుహాక్షుని జగన్నుతు వెన్నునిఁ గన్నకైవడిన్. 73

* చెన్నుశబ్దమిందు స్త్రీత్రియందుఁగూడ సుందరార్థమునఁ బ్రయోగింపఁబడినది. ఉ. చెం

క. ఘుమఘుమ యనునెత్తావుల, క్రొమ్మరమరె న్విరులసోన గురిసెన్ మ్రోసెన్
ధిమిధిమిని దివ్యదుందుభు, లమరమనోహర్షహేతు వగునవ్వేళన్. 74

చ. అలఘుమణిప్రదీపనికరాకర మై తగుసూతికాగృహ
స్థలమున నూత్నరత్నఖచితం బగునుయ్యెలతొట్లలోనఁ బో
త్తుల వసియించి మించెను సుతుండు సవిద్రుమ మైనవార్ధిఁ జి
ల్వలదొరకుప్పసంపుఁబొరలం బవళించుమురారియో యనన్. 75

మ. జననీదుర్భరగర్భగోళముననే సర్వజ్ఞుఁ డై ప్రజ్ఞచే
ఘనతం బొల్చెను దత్పరాశరుని రేఖన్ భూరివైరాగ్యబో
ధనిరూఢిన్ శుకయోగిచందమున నందం బందెఁ దా నెన్నఁడే
జననం బొందె నతం డదే మొదలుగా సర్వంసహామండలిన్. 76

క. కూరిమిసుతునకు మాఱట, నారాయణునకును విప్రనారాయణుఁ డ
న్పే రిడి జననీజనకులు, గారవమునఁ బెనుప నతఁడు గడు వర్ధితుఁ డై. 77

క. అపు డఖిలవేదవిద్యా, నిపుణుం డగుతండ్రిచేత నిర్మలతేజో
నుపమానమూర్తి యాసుతుఁ, డుపనీతుం డయ్యె శుభముహూర్తమునందున్.

గీ. శౌనకుని భీష్ము శుకు విభీషణునిఁ బుండ, రీకు రుక్మాంగదుని నంబరీషు దాల్భ్య
వరుని నారదునిం బరాశరు వసిష్ఠు, వ్యాసుఁ బ్రహ్లాదుమించె నవ్వైష్ణవుండు.

ఉ. ఆసమయంబునందు సొబ గయ్యెను నంగభవాంగరేఖ, మి
థ్యాసఖ మయ్యెఁ గౌను, వదనైందవబింబరుచుల్ నితంబినీ
భాసురదృక్చకోరములపండువు లయ్యెను, జెన్నుమీఱె భూ
మీసురసూతికి న్నొలకమీసము, ప్రాయము డాయవచ్చినన్. 80

—* విప్రనారాయణుని వైరాగ్యము *—

ఉ. అవ్వసుధాసుధాశనకులాభరణం బతిరమ్య మైనయా
జవ్వన మాజవంజవవిశాలసుఖానుభవైకయోగ్య మై
నివ్వటిలన్ విరక్తిసరణిం (దిగె) నిందుముఖుల్ రతీచ్ఛచే
నువ్విళు లూరుడెందముల నోలిఁ జివుక్కు రటంచు నుండఁగన్. 81

క. వానికి ఘటికాచపక, స్థానోదక మనఁగఁ బొదలసాగెను దినమున్
దా నసమాననవీన, జ్ఞానానూనప్రధానుసంధానంబున్. 82

క. అంతంతకు వైరాగ్యం, బింతిం తనరాక యెలమి నిగుడొత్త నతం

సీ. అనఘుఁడు మాగుణంబునకుఁ బెట్టనికోట యీషణత్రయమున కెదురుఁజుక్క
చింతామహాంబురాశికిని జెల్లెలికట్ట రాగంబునకుఁ జేరరానిచోటు
బలవదంతర్విరోధులకును వేర్విత్తు శ్రేయోవధూటికి జీవగఱ్ఱ
చిత్తనైర్మల్యసంస్థితికిని విడిపట్టు ప్రహ్లాదమునకును బట్టుఁగొమ్మ

గీ. చారుగుణరత్నములకు విదూరభూమి, శమదమాదికములకును సంశ్రయంబు
దైన్యరసమున కెంచదవ్వు హైన్యమునకు, నప్రదేశంబు వైరాగ్య మరసిచూడ.

వ. అని వితర్కించి యెండియు నఖండజ్ఞానలీలావిహారుం డగునవ్విప్రునారాయ
ణుండు నితంబవతీగేయం బగునెలప్రాయంబు క్షణభంగురం బనియును
గుటిలకుంతలప్రభాజితమదవ(దిందిందిరమందిరేం)దీవరమందిర యగునిం
దిర కెందమ్మికెందలిరుటాకునం జెందినసలిలబిందువుచందం బనియును సుకు
మారంబు లగుశరీరంబులు చలదళస్పందంబు లనియును గృతార్థీకృతభోగి
భవంబు లగుస్రక్చందనవనితాద్యనుభవంబులు నశ్వరంబు లనియును ననేక
జన్మపరంపరాసంపాదిత పుణ్యపరిపాకవ్యయప్రభవంబు లగుసితచ్ఛత్రచామ
రాందోళికాదివిభవంబులు నీరుబుగ్గలుంబోలెఁ దగ్గు ననియును నాజవంజ
వప్రమదాపాదు లగుసుతకళత్రాదులు మాయారూపంబు లనియును మా
సర్తుసంవత్సరమయం బగుసమయం బమేయం బనియును శైశవాదికదశా
ప్రవణం (బగునా)యుఃప్రమాణంబు (భిన్నఘటీపయఃప్రమాణంబున) కుప
మానం బనియును నభిజాతం బగుజాతంబు శంపాకంపమానం బనియును
సకలజనస్తుత్యం బగుమిత్రసాంగత్యంబు మతంగజ(కర్ణచపలం బ)నియు నిజ
నిర్మాణ విచక్షణవిరించం బగుఘటపటాదికవస్తువిస్తారితవిశ్వదృశ్యప్రపంచం
బు స్వప్నంబు తెఱం గనియును బ్రశస్తం బగుసమస్తంబు నింద్రజాలోపమా
నం బనియును నిశ్చయించి భనలతాలవిత్రంబును నవిద్యాక్షేత్రంబును
బవిత్రజ్ఞానకందంబునుం బరమానందసుధానిష్యందంబునుం బురందరబ్ర
హ్మాదికృతసపర్యంబును నగువిష్ణుకైంకర్యంబు కార్యం బని యవలంబించి
తదనుసంధానపరాయణుం డై వర్తించుచుండె. ౮౫

శా. కద్రూజప్రతిపక్షజిజ్జవన(రంగ)ప్రేయసీగేహ లే
ఖద్రూరీకృతదానఖేలన సమిద్ధాంగేయ సౌభాగ్యజా
గ్రద్రూపప్రియతానుధావదబలాకందర్ప సామ్రాజ్యసం

అంబుధిగభీర మత్త, స్తంబేరమకటమదాంబుధారాలహరీ
జంబాలవద్గృహాంగణ, యంబాళాచార్యపదసమాశ్రయహృదయా! 87

స్రగ్విణి. సర్వసర్వంసహైశ్వర్యదానీకినీ
దుర్వితాత్తద్విషద్భాషశంకాసమీ
చర్వితద్విట్ప్రదాంచద్గరుత్త్నణీ
ధూర్వహాలంక్రియా దూరితాహంక్రియా! 88

గద్యము. ఇది శ్రీశంకరస్వామిసంయమీశ్వరచరణసరోరుహధ్యానానంద సాం
ద్రధుర్య ప్రబంధపరమేశ్వరవంశపవిత్ర లింగనమనీషిపుత్త్ర శ్రీకాళ
హస్తీశ్వరదయాసహాయ చెదలువాడమల్లననామధేయప్రణీతంబైన విప్ర
నారాయణచరిత్రం బనుమహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు.

విప్రనారాయణచరిత్రము.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీరంగేశ్వరపదప, ద్మారాధననిరతతిప్పమాంబాగర్భ
క్షీరాంభోనిధిచంద్ర సు, ధీరక్షణ మాకరాజుతిమ్మనృపాలా. 1

గీ. అవధరింపుము విప్రనారాయణుండు, విష్ణుకైంకర్య మిట్లు గావింపఁ బూని
నైజగమనోచితప్రయత్నమునఁ గదలి, కతిపయ గ్రామములు లీలఁ గడచి యెదుట.

--- * శ్రీరంగపురవర్ణనము * ---

ఉ. అంగభవాహితప్రియపదాంబుజభృంగ మతండు గాంచె శ్రీ
రంగము గారుడాశ్మగృహరాజివిభాయవసాగతేందుసా
రంగము రక్షకీకృతవిరాజతురంగము ముక్తినర్తకీ
రంగము నంతికోపవనరమ్యకవేరసుతాతరంగముల్. 3

శా. నాళీకాక్షులు చూతు రప్పురమున న్జాబిల్లిలోకందు గుం
దేలో వార్నిధిపంకమో హరిణమో నిక్కం బెఱుంగంగఁ ద
త్కేళీసౌధము లెక్కి నెక్కొనిన సందేహంబువో బింబముం
గేలుందమ్ములఁ బట్టిపట్టి యనురక్తిం గ్రమ్మఱం గ్రమ్మఱన్. 4

మ. పురి నింద్రోపలగోపురోపరిసముద్భూతప్రభల్ భూనభోం
తరము ల్నిండ నకాలసంజనితకృష్ణవ్యంజనచ్ఛాయలా
హరిదశ్వాశ్వకపక్షలీనవివృతాస్యవ్యక్తదంతంబులం
దరుదారం *గనుఁ దా ననూరుఁడు తదీయాయుఃపరిజ్ఞానముల్. 5

శా. భూరిప్రాక్తనవర్తమాననృపు లంభోజేక్షణప్రీతిగా
సారద్రావిడవేదవేత్తలబుభుక్షుల్ దీర నానావిధా
హారోదారములై తిరంబులుగఁ జేయం బొల్చు నచ్చోట న
చ్చో రామానుజకూటము ల్సకలవస్తుశ్రీనిరాఘాటముల్. 6

చ. అతులితభంగి నున్నతి నహంకృతినిం దమతోడ నీడు గా
వితరమతంగజంబులు మహీస్థలిలో ననుమాట నందు న
ప్రతిమమదాంబులోలదుదరంభరిబంభరగంధసింధుర
ప్రతతి నిజంబు సేయును గరంబుల విష్ణుపదంబు ముట్టుచున్. 7

ఉ. లలితోత్సాహములై సువర్ణమణిమా*లాకంధరాస్ఫూర్తి రం
జిలఁ గందంబులు గల్గి మంగళమహాశ్రీలం బ్రకాశించి కాం
తిలసత్కేసరబంధురంబు లయి పృథ్వీవర్ణితఖ్యాతి ని
చ్చలుఁ గావ్యంబు లనం జెలంగు బురి నాజానేయగంధర్వముల్. 8

సీ. పుణ్యజనాధారపురభేది యగుభూతపతికి నశ్వంబులఁ బట్టెఁగాక
ధీవరులకు డాఁగి తిరుగుజంతువుచేత నరయ విద్యావంతుఁ డయ్యెఁగాక
పద్మినీరతుఁడు రేపటివేళఁ దాన వైయె యసురులతోడఁ బోరాడెఁగాక
తనయాడు విబుధసంతతిదండ వసియింప మహి నిమ్ము లేకుండ మసలెఁగాక
తే. కాకయుండిన విధికృతక్రతువిశేష, హుతసమూహహూతపురుహూతహితసమస్త
దివిజతత్పరిధారణీదివిజవరుల, సాటిగాకున్నె పంకజసంభవుండు. 9

ఉ. హైమకరార్కవంశభవు లప్పురి రాకొమరు ల్పరాక్రమో
ద్దాములు వారు బాహుబలదర్పమునం బగఁ బూని రేని సు
(త్రాముని నైన హే)ల సమరంబునఁ బిల్తురు దానవైఖరిన్
హేమనగేంద్రమొక్కనిక యిత్తురు కైవసమై చెలంగినన్. 10

కం. పటుబుద్ధిని నేర్చెను ద, త్కటకస్థకిరాటవరులకట్టెడ ధనదుం
డెటుపలె నయ్యెను యక్షుం, డట తాను మనుష్యధర్ముఁ డటు గాకున్నన్

తే. వైరివిజయ మగ్రవర్ణత్రయీసేవ, ప్రకటితాచ్యుతైకభక్తివిరతి †
సత్త్వగుణముఁబోలెసన్న్యాసులునుబోలెఁబురమునశూద్రవరులుపోలుతురందు.

చ. లలితపదాబ్జసంపద కలాపవిభూతి సుదర్శనప్రభా
విలసనముం బయోధరనవీనరుచుల్ జితనాగయానముల్
దలిమభుజంగభోగకలనంబు సువర్ణపటాభిరామమును
గలిగి తనర్తు రప్పురముకాంతలు విష్ణునిమూర్తులో యనన్. 13

వ. మఱియు నప్పురంబునం (గవేరకన్యాలలామం బభిరామం బగుచు) వివిధ
సమీప మహీరుహాచ్ఛాదిత శ్యామాయమానకూలంకషలహరీముహుర్ము
హుర్విహరమాణస్వాయంభువసైంధవగరుత్పవమాన పరంపరాసముద్ధూతం
బులై ఘుమఘుమాయమానంబు లగునెత్తావులఁ గ్రేవలంగప్పుపుప్పొళ్లదు
మారంబులఁ దోరంబు లగుకెందమ్మితేకులఁ దొరంగుమధురమధురసంబులు
స్రోలి సోలి వ్రాలి మత్తంబు లగునెలదేఁటిమొత్తంబులపైఁ బడి పతితంబు
లగుచు సింధురాజదత్తంబులై నిజధమ్మిల్లబంధంబునఁ గనుపట్టు తలఁబ్రాల

చందంబున నందంబు లగుశీకరబృందంబులును, నతిత్వరితనిరంతరజగజ్జగమి
షావధానుం డగుపవమానుం డంచెలంచెలం బెట్టినఁ గట్టాయితంబులై కను
పట్టు హయఘట్టంబులచందంబున నందందుఁ దుటుములై పరిత్యక్తయవస
గ్రసనమంథరారోమంథ పరిపతత్పాండుడిండీరభంగంబు లగుతురంగంబుల
కర్ణరసాయనాయమానంబు లగుసామగానంబులనుం బరిపరివిధఖండితేతర
మతభేదంబు లగుశాస్త్రవాదంబులను గుశసమిత్పలాశప్రదేశంబులను హరి
ణవాంఛాచరితప్రత్యుటజపరస్వగవేషణంబు లగుపటునటుకభాషణంబులను
బోలిచి బహువిధసంచారభరితాధరకౌశలంబు లగుయాగపూజాప్రదేశం
బులును, హుతహుతాశనముఖంబుల మిగులం బుగులుకొను హవిఃపరిమ
ళంబులతోడం బరిమిళితంబులై పొడమి పుడమి నెల్లెడల నిండి మెండుకొని
జగదండఖండంబునఁ గార్కొని తార్కొన్నతమకంబుల బుత్విగాహ్వానంబు
లకుఁ జనుదెంచునిర్జరులవెంట నంటి తానును నాతిథ్యంబునకు వచ్చియున్న
యన్నింగితెఱంగునఁ గనుపట్టు హోమధూమంబులకు జన్మస్థానంబు లగు
రోదోఽవనివితానంబులును, నక్రగ్రాహఝషఘులీకులీరంబులు పరస్పర
వైరంబులఁ బోరాడు సమ్మర్దంబునఁ గోర్వక బహిర్గతంబు లగుజటిమానుషక
దంబంబులపయిం గనుపట్టుమేల్మసుంగులతెఱంగున రంగుమిగిలి ఖరకరుం
డురుకిరణనికరంబులు నఱపి తెఱపిఁ గని పయఃపూరంబు లపనయింపఁ జల
పట్టి పట్టినజలంబులు మరలఁ గ్రక్కించెద మని దండయాత్రాకుతూహల
మానసంబులగు జలదేవతాసంచయంబులు వెలి విడియించిన భటభవనం
బుల చందంబున రంగత్తరంగఘట్టనం బుచ్చి తెట్టువలు గట్టి దరులం దొట్టి
గనుపట్టు క్రొమ్మురువుతండంబులును, నహరహఃపయోరుహవిహరణ పరా
యణప్రవిళధవళేక్షణావక్షోజమంజరీమంజుమంజులసంకలితకుంకుమపంకంబు
బుగులుకొన నిగనిగలు మిగుల గగనతరంగిణీతోడి సాపత్న్యదోషంబునం
బోలె నెఱ్ఱవాఱి ఘూర్ణిల్లుచు మిన్నుముట్టి మరుల్లోలంబు లగునుల్లోలంబు
లును, మృదంగంబులఁ బెల్లగయు ధింధిమిధ్వానంబులకుఁ జంచరీకగానం
బులకును బహువిధావధానంబులఁ గమలహాస్తాభినయంబులతోడ నాడు
పద్మినీనికరంబులం గని కరం బలరి దిగ్వధూజాలంబులు పొసంగ నొసంగు
నొసంగులు నైన దుకూలచేలంబులమాడ్కిఁ జూడ్కిపండువులై పరితఃప్ర
వర్తనంబుల నుత్పతనహేతువు లగురాజమరాళంబులును, సింధునాథావరో

పులినతలంబుల నెసకమెసఁగ నుసకంబులఁ జెలంగుచుఁ దరళతరంగపరం పరం బొంపిరివోవుతుంపురులఁ బొలయు మలయమరుదంకురంబులు మెసవుచు సముగ్రంబు లగునుదగ్రమణిగణచ్ఛాయామండలంబు లీరెండలకు మార్గలయ నుత్ఫణంబులై యాడుచు భృంగసంగీతంబులకుఁ జొక్కుచుం జలసమీపంబునం గ్రీడించు చిలువతంశంబులుం గలిగి నిరంతరదిగంతరాగంతుకయై దిశోద్ధరణకారణంబై మహామహిమం బ్రవహించుచుండఁ దదీయంబు లగుకృతకతరంగిణీజాలంబులు కటిదఘ్నంబులుఁ బెందొడలబంటులు నై యెగనుబ్బి దిబ్బతీర్థంబు లై పొరలి తెరలెత్తి పల్లంబుల వెల్లివిరిసియుఁ గమలకుముదకల్హారమకరందంబులం దుందిలంబు లగుకెలంకులఁ దొలంకెడుకొలంకులం బడియును నసకట్టలఁ దొట్టియు మొనసి పనసక్రముకనారికేళసహకారజంబీరజంబూ తాంబూలవల్లీమతల్లికాకదంబంబులకుఁ బ్రోది గావించియు నిక్షుదండ మండితంబు లగుపాదులఁ బాదుకొనియుఁ (బొఱు చురలఁ దజ్జల)పూరితంబు లగుచుఁ బెరిఁగి తట్టొఱగి పండి మెండుకొని దుర్వహకణిశభారంబు లగుశాలికేదారంబులును, సుధాలిఖితశంఖచక్రంబులం గనుపట్టు బహిర్ద్వారకుడ్యప్రదేశంబులం గలవైష్ణవుల తిరుమాళిగెలును, నిరాఘూటఝుంఝూగంధవహారభసంబునకు బెదరి చెదరి పలాయితంబులై పవనభుక్పరివృఢంబులు మఱుంగుచొచ్చిన ఘనాఘనంబుల చందంబున భుజభుజంగంబులం బనమానంబు లగుతిరుణాపుతిత్తులం జెన్నారు తన్నీరుదానల్లును, నాంజనేయమహోత్సవంబుల కాటకూటంబు లగుసామకూటంబులును, బ్రశిష్యశిష్య పరివేష్టితోపాంతంబు లగునయోమయశంఖచక్రముద్రాదండమండితహసంతికలసమీపంబులం బఱచిన నవరత్నకంబలంబులమీఁదఁ బద్మాసనాసీను లై నానాగత్నసంకీర్తనంబు లగు మేరుగిరితటప్రదేశంబులం గనుపట్టు గండశైలంబులలీలఁ బ్రకాశించు నాచార్యపురుషులును, బుణ్యపురుషధామం బగునీ రంగధామంబున వసియించుపురుషులకుఁ బురుషోత్తమతాదాత్మ్యంబు గలుగుటకు సందియంబు లే దని తెలిపెడుపొలుపున జల . . . . వెలుంగ శేముషీహారిశయ్యాలగుజియ్యలును, బ్రత్యక్షీకృతమోక్షలక్ష్మీవిశేషంబులంబోని యనశనవ్రతశుష్కీభూతంబు లగుమేనులుం గలకొత్తైమసానులును, జిత్రపటనిర్మితచలద్ధ్వశకదలికాలంకృతంబులై కిసలయసంఘటితస్రగ్రమ్యాగ్రంథిబంధురంబు లగు

విడబించు చోడచప్పరంబులునుం గలిగి రాజమందిరంబునుం బోలె నైష్ఠి
కాధిష్ఠితంబును, గగనమండలంబునుం బోలె వాజివిహారయోగ్యంబును,
గృష్ణాగమనంబునుంబోలె హరిభక్తవిరాజితంబును, స్వారోచిషమనుసంభ
వంబునుం బోలె వరూథినీప్రధానంబును, మధ్య(మ)పురుష హృదయంబునుం
బోలె రాజసమానంబును నై హిరణ్యకశిపుచరిత్రంబు చందంబున ససహ్యా
తనయాభంగ ప్రవర్తమానాభిరామంబుగాక సహ్యాతనయాభంగప్రవర్తమా
నంబై, నహుషాహంకారంబు విధంబున నహితాపాదనకారణంబు గాక
హితాపాదనకారణంబై, పురుషధనుఃకోదండంబుకైవడి నమార్గణవిహా
రానుకూలం(బుగాకమార్గణవిహారానుకూలంబై), యోగిజనవర్తనంబుపగిది
నభవనవ్యాపార విభవాస్పదంబుగాక భవనవ్యాపార విభవాస్పదం బై
యొప్పు నప్పురంబుఁ బ్రవేశించి. 14

— * విప్రనారాయణుఁడు పుష్పవనము నిర్మించుట. * —

శా. ఆరాజీవభవాన్వయాభరణుఁ డాత్మారాముఁ డై యందుఁ గా
వేరీవార్యవగాహనంబులు మహోవిద్వజ్జనాసక్తిచే
శ్రీరంగేశ్వరపాదపద్మయుగళీ సేవాక్రియాసంతత
ప్రారంభంబున నిత్యమాధుకరచర్యన్ ధన్యుఁ డై యుండుచున్. 15

చ. పొలుపుగ రంగధామునకుఁ బువ్వులతోఁట యొనర్చి తొంటి నా
కలిగినపాతకంబులు కకావికగా విడనాడి బ్రహ్మవే
త్తలఁ గని ముక్తిఁ గాంతు నని తత్పురిపశ్చిమసీమఁ గాంచె ని
ర్దళితసమస్తసాధుపరితాపము శ్రీమకుటాంతరీపమున్. 16

క. కని యాదీవికిఁ జేరం, జని యమ్మునివరసుతుండు సహ్యమహీభృ
త్తనయాంతటము తలంపున, కనుకూలము సమతలంబు నతులం బనుచున్.

గీ. గ్రామనికటంబు గాక దూరంబుగాక, చౌటిపారగాక చిట్టాటచోటుగాక
వెల్లితలగాక క్రిఁజెద ల్వేరుపురువు, రాతిపోటును లేని బారాటి నేల. 18

క. పూనిక గడచన విష్వ,క్సేనప్రార్థనము సేసి చేకొని యచ్చోఁ
గానఁబడు చెట్టుసేమలు, గానం బడ నఱికి కంపగట్టిన పిదపన్. 19

ఉ. ఆఁగునసుండు దారుజలయంత్రముచేతఁ గవేరకన్యకా

పోయి ధరిత్రి దాఁ దనివిపొందినదాఁకను నీళ్లు గట్టి ప
ర్యాయముతోడఁ బాటిపడనై యదనైన ముదంబు తోడుతన్. 20

సీ. లుబ్ధకాద్భుతసితస్తబ్ధరోమాకృతిఁ దలపోయుచును నేల ద్రవ్వి త్రవ్వి
సింధుగర్వాపహాపంక్తికంధరారిధ్యానకలితుఁడై కట్టలుఁ గట్టికట్టి
యందమొందఁ గళిందనందినీభేదికిఁ దెలుచుచుఁ గాలువల్ దీర్చితీర్చి
చక్రి త్రివిక్రమవిక్రమక్రీడలు గొనియాడుచును మళ్లు గొలిచి కొలిచి
గీ. మిట్టపల్లంబు లెల్లను మెలఁపుతోడ, సరసి నాలుగుమూలలుఁ జదునుగాఁగ
నేర్పుతో నాలవాలంబు లేర్పఱించి, తమిని నానాఁటికిని వానితతి యెఱింగి.

క. కొన్నిటికి నారునాటుచుఁ, గొన్నింటికి నంట్లు పాదుకొలుపుచు మఱియుం
గొన్నిటికి విత్తనములు త, గన్నాటుచుఁ దోఁట సేయఁగడఁగిన యంతన్.

ఉ. నీటను దేమయెక్కి పసి నిల్చి యొకించుక వాడుదేఱి య
ప్పాటున వేరువాఱి ధృతిపాటన మొప్ప నతం డొనర్చ న
ప్పాటునఁ జెన్నుమీఱి పరిపాటిగఁ గెంజిగు రక్కడక్కడన్
మోటికలెత్తి క్రొవ్విరులు మొగ్గలు వెగ్గల మయ్యె నయ్యెడన్. 23

క. అమరఁగ లతికలు దరువులు, దమరసమై పసిమి మిసిమి దగ్గక మిగులం
గొమరై ప్రొద్దోకచాయల, గుమురై యెలదోఁట యనలుగొనలుంబాఱెన్.

వ. వెండియుం జకచక ప్రభాభరిత జాలకంబు లగువకుళజాలకంబులును, బరితః పరీత పరిమళమిళిత పరాగంబు లగుపున్నాగంబులును, దరవికచప్రసవమంజరీ మంజుళంబు లగువంజుళంబులును, గిసలయశ్యామాయమానంబులై వెలసి యొండొంటిం గలసి మెలసి విలసిల్లు తులసియును, నిజవాసనాకందళిత సకలజనానందంబులగు కుందంబులును, విరిదేనియలసోనలం దోరంబు లగు కరవీరంబులును, నిరంతర భ్రమరీగానంబు లగుపాటలీవితానంబులును, విరికెలంకులం బొదలు గొజ్జంగిపొదలును, సాయంతన సమయవికసనంబు లగువికచవిచికల నిచయంబులును, మీఱు కురువేరును, అంకురితగంధకదంబంబు లగులామజ్జకస్తోమంబులును, మితిగడచి లతికలకెల్ల నేలిక లగు నవమాలికలును, వికస్వర ప్రసవగేయంబు లగుచాంపేయంబులును, నర విరి విరులఁ గొఁజలి యుతరసౌరభలోలుభ ద్విరేఫంబులకు వల్లియ లగు

వ్రాతంబగు కేతకీజాతంబును, రాలచ్చికి రచ్చ యగుపచ్చయును, విరహిణీ
జనకంటకంబు లగుకంటకంబులును, నయనానంద సంపాదు లగుజాదు
లును, నాదిగా సల్లలిత పల్లవిత కోరకిత ప్రసవిత లతికాతరుషండంబులు తం
డతండంబులై ప్రవీలిత చ్ఛాయాజాలంబులు విగుడం బొగడం దగి ఖరకర
కిరణప్రకాశంబులకు నిరవకాశంబులై చలువలం జెలువమరి పథికజన పరి
శ్రమం బపనయించుచు సకలసౌరభాభిరామం బగునారామంబుఁ గనుంగొని
పరమానంద కందళితహృదయారవిందుండై యవ్విప్రనందనుండు 25

క. అరవిరు లగు *నాపెట్టిన, తరువాటికవిరుల రంగధాము రమేశున్
హరిఁ బూజింపఁగఁ గంటిని, జరితార్థుఁడ నైతిఁ దపము సఫలం బయ్యెన్. 26

మ. అని గొజ్జంగులచెంగట న్సురభిళం బై దట్టమై చెట్లఁ బ్రాఁ
కినయాచల్లనిమాధవీలతలచక్కిం జొక్కమై యుండ నే
ర్పునఁ గావించిన పర్ణశాలకడ నేప్రొద్దుం బ్రవర్తించుచున్
ఘననిష్ఠామహిమం దనర్చి మురజిత్కైంకర్య ధౌరేయుఁ డై. 27

చ. పొలుపుగ నీరుకావిపటముం గటిఁ బింజె మడంచి కట్టి విం
తలు దళుకొత్తుచుండఁ దిరునామముఁ జాఁది తదంతవీథిక్రే
వలను దశావతారములు వ్రాసిన బిల్వకరండమందు రం
జిలు తిరుచూర్ణ మార్ద్రముగఁ జేసి శలాకను రేఖ దీర్చుచున్. 28

చ. అనఘుఁ డతండు నిత్యము నహర్ముఖకృత్యము లాచరించి పా
వనమతి జిడ్డు లేక కయిబ్రాలక వాడక తావివోక వ
చ్చునివసి మొగ్గగాక (కడ)సారిని మేలిమి నేర్పరించి గ్ర
క్కునఁ బరువంపుఁ గ్రొవ్విరులఁ గోయుచు వంశపుటీతలంబునన్. 29

క. సురభిళతులసీపరిమళ, పరిమిళితములుగ నొనర్చి పరిపరిగతులం
గర మరుదుగ నతిచతురతఁ, గరకుశలత మెఱయ మాలికలు గట్టి తగన్.

క. తిరువాముడి పఠియించుచు, హరిభక్తులఁ గన్న భక్తి నడియఁడ ననుచున్
శిరమటు వంచుచుఁ బ్రాకృత, పురుషుల నెడగిల్లి దూరమునకుం జనుచున్.

శా. శ్రీరంగేశ్వరదివ్య గేహమునకుం జేరంగ నేతెంచి త
త్ప్రారంగాంకదినాధినాథనయనున్ దర్శించి యందంద వం

దారుం డై తనచేత నున్నసుమనోదామంబు లర్పించి ధ్యా
నారూఢస్థితిఁ గొంతసే పచట నాత్మారాముఁడై యుండుచున్. 32

చ. మరలి వసుంధరామరకుమారుఁడు వైష్ణవరాజమందిరాం
తరముల కేగి యందు నియతం బగుమాధుకరంబుఁ దెచ్చి శ్రీ
హరికి సమర్పణం బని తదన్నము సాపడి రేవగల్లు దా
వరముగ నుండె నయ్యుటజవాటికఁ దోఁటకుఁ బ్రోదిసేయుచున్. 33

— * శ్రీహరి లీలావినోదము. * —

క. ఈలీల నిజపదార్చన, కేలీతత్పరత నతఁడు గిఱికొని యుండన్
నాళీకగేహినీకుచ, పాళీలోలుండు రంగపతి మదిలోనన్. 34

ఉ. ఆజలజాసనప్రముఖు లైన సుపర్వులు భక్తియుక్తి మైఁ
బూజలు చేయరో మఱి తపోమహిమం జరియింపలేదొ యే
పూజలు నేతపంబులును బోధనిధాన మితం డొనర్చు నీ
పూజకు నీతపంబునకుఁ బోల్పఁగ నెందును సాటి వచ్చునే. 35

చ. అనుచును సంతసించి తన దైవవినోదముఁ జూపఁ గోరి చ
క్కని దగు నిందుజవ్వని నొకానొక యచ్చరపూవుఁబోఁడిఁ జ
య్యన హృదయంబునం దలఁచి నంతనె సమ్ముఖమందు నిల్చి వం
దన మొనరింపఁ జూచి యెలనవ్వ కనుంగవ నంకురింపఁగన్. 36

సీ. కమలనేత్ర ! కవేరకన్యాతరంగిణీ వరతటంబునకు నుత్తరమునందు
బహుభోగరాగసంపన్న మై యున్నతప్రాకారగోపురభరిత మగుచుఁ
గను పట్టు సర్వజ్ఞమనుపేర దేవతా స్థానమందిర (1) ....
... ...

* * * * * *

ఉ. లాలి మనోహరాంగి శుభలక్షణలక్షిత లాలి లాలి యో
లాలితనీలనీలకచ లాలి యటంచు సువర్ణడోలికాం
దోళనఖేలనంబులను నున్నని నిద్దుర సోలగింప నా
బాలికఁ బాడుచుండుదురు పాటలగంధులు జోలపాటలన్. 38

— * దేవదేవీ సౌందర్యవర్ణనము. * —

క. (1) తరుణివిలాసం బెన్నం, దరమే పరమేష్ఠికైనఁ దలఁపఁగ నోహో
హరిమధ్యం బఁట బంధుర, కరిగమనం బఁట విచిత్రకర మిది గాదే! 39

చ. మొలకమెఱుంగు లింపడర మున్నదరీఫల మౌట వెనుక నా
మలకఫల స్వరూపము క్రమంబున నౌట ననంతరంబు శ్రీ
ఫలఫలరూప మౌట బహుభంగుల నెన్నఁగ నిక్కమే చుమీ
జలరుహనేత్రచన్నవ భుజంగతపఃఫలరూప మౌటయున్. 40

ఉ. తిన్నని లేఁతపోయగవుఁ దీఁగెలు కన్నియచేతు, లిట్లు గా
కున్న సరాగపల్లవవయోరుచిరూపము లౌనె, కంకణా
భ్యున్నతిఁ జెందునే, చెలువుఁ జెందునె, వ్రేళ్లను గత్ఖరోచిరు
త్పన్నవిలాసరేఖ గనుపట్టునె, కొమ్మకు వన్నె దెచ్చునే! 41

క. అందంబున నలవలమురి, చిందంబు ముకుందుఁ డర్థిఁ జేఁ(2) బట్టినదా
నిం దగ నెఱుఁగముగా కీ, యిందీవరనేత్రగళము నెనయంగలదే. 42

గీ. కలికికనుఁగవ యబ్జవిఖ్యాతిఁ దనరు, బింబమును మీఱి తావిడంబించిమించు
దాన నంబుజవైరిచందంబు గెల్చు, దా సనఁగఁ బొల్చు నాప్రమదాననంబు.

క. జలచరములు తలచూపక, కలవరపాటునఁ జెలంగుఁ గన్నులసమతన్
జలరుహదళములు చిలుకల, కొలికిం గనుఁగొన్న నొకట కొలికికి వచ్చున్.

ఉ. ఎంచఁగ మేచకద్యుతి వహించుట సోఁగ లనంగఁ దాము రా
ణించుట నెమ్మిమైఁ గడు గణింపఁగఁ బొల్చుట దా విభూతిచే
మించుట నాలతాంగినునుమించుకురు ల్సరులై తనర్చియుం
బించెము లై చరించె ననిపించె ఘనాఘనజిద్విలాసతన్. 45

క. పలుకోలమున మేలగు చెలి, పలుకులకును గప్పురంపుఁబ్రతిగాఁ దమ్ముం
బలుకు లనవలసికాదే, పలుకుల నమ్మృగపదాది పదములు గలవే! 46

ఉ. ఆనలినాక్షి చూడఁ దమిరైయె కనుపట్ట విభావరీకరుం
డాననబింబ మయ్యెఁ, గురు లయ్యెను గందు, సుధాధరా(ధర)
శ్రీనిగిడించె మున్న తనుఁజెందిన కెంపు, కృశత్వ మెల్ల నా
హా నడు మయ్యె, దానిదరహాసము వెన్నెల గాక యుండునే! 47

వ. ఇట్లభినవరూపరేఖావిలాసంబులకు నావాసంబై, సాహితీనృత్యగీత ప్రసం
గావధానంబులం దనకు నెదురు లేకయుండం బెరసి రసికతావిశేషంబులం
గురు కుకురు కరూశ మగధ మాళవ చోళ ప్రముఖ దేశాధినాయకులచేత
వాదంబునం బవాడంబులం గొనుచు సోదరీ ప్రముఖ నిఖిలసఖీజనపరివృ
తయై మగిడి శ్రీరంగసమీపంబునం జనుచున్న సమయంబున. 48

— * వేసవివర్ణనము. * —

సీ. అధ్వన్యభిజ్ఞశ్రమాధ్వన్యసంఘంబు ప్రతిపద్ధతిప్రపాపరికరంబు
పల్వలోదస్వయంపచ్యమానఝషంబు బహుళభిదేళిమశిరఃపటలరురుక
మస్తముస్తావిహస్తస్తబ్ధరోమంబు కీచకనికషణోద్గీర్ణదవము
పరితోవిభిన్నభూపదదృష్టపాతాళ మానాభిగళనీరసాచ్ఛభల్ల
గీ. ముదరభాగ(ప్రపూర)ణోద్యోగవిముఖ,వమధువిరహాలోన్నమత్తరవ్యక్తవిటప
కించిదాతపహృద్వనీసంచరిష్ణు, మదగజేంద్రంబు వేసవి మొదురుకొనియె.

ఉ. ఏచినఘర్మవాసరము లెవ్వఁడు నేర్చుఁ దరింపఁ దత్సుధా
సేచన మొందియుం జలువఁ జెందియు రాజును నుండ దర్కవే
ళాచకితంబులై మునుపు లావుగ నెండలు గల్గు వేంద్రముం
జూచిన వాటఁ గాదె తలచూపవు వెన్నెలలుం దివంబునన్. 50

మ. సెకలార్పన్ బుసకొట్టు పాన్పుగల రాజీవాక్షుఁడుం జేఁదు కు
త్తుకనుం గల్గిన వేల్పు మున్కలుగఁ బాథోరాశిలో నుండఁ గై
శికమందు న్నది దాల్ప బా మిపుడు గాచెం గాక కాకున్న నిం
తకు నేమౌదురొ నేఁడు వేసవిని మార్తాండాతపజ్వాలలన్. 51

సీ. కర్పూరశకలసంగతవీటికాచర్వణములఁ జకెర రపానకములవలన
మిసిమితావులఁ గదంబించు గందంబులఁ దేటకట్టాణిము త్తెంపుసరుల
శైత్యబంధురగంధసలిలగండూషల నభినవతాలవృంతానిలముల
జిలుఁగుఁజెంగావిదువ్వలువల నాసీతశీతలనీహారసేచనముల
గీ. మఱియుఁగలిగినవస్తుసంపదలఁబాదల, నయినఖేదంబులకుఁబ్రతిక్రియలుగొన్ని
కొన్నివిధములఁదగినెదుకొలఁదినపుడు,కువలయేక్షణలొనరించుకొనుచుఁజనుచు

ఉ. కగిన (చెమ్మలుం,) [illegible]

మ్రొగ్గెడు పాదము ల్మృగుల ముంచినఖేదము లెండసోఁకుడు
న్వెగ్గల మైన యూర్పులును విన్ననిమోములు గానిపింపఁగన్. 53

క. జలదాకృతి ధృతతులసీ, దళదాముఁడు రంగశాయి, తద్దయ మనపైఁ
గలదాయెనేని యుండ, న్వలదా యీయెండ నొక్కవన మీయుండన్. 54

చ. అనుచును దేవదేవి మొదలైన మృగేక్షణ లొయ్యనొయ్యనం
జన ననుపాత్తపూర్వ మనిజస్థితిదూర మధఃకృతాతపం
బనవసరాగతం బవిదితాత్మజనుస్స్థల మప్రచోదితం
బనితరలభ్య మప్రతిహతార్జవ మత్వరితాగమంబునై. 55

సీ. కొలనిపట్టదయామికుల నెల్లఁ గన్నుఁ బ్రామి ననగురివెంకకన్నానఁ దూఱి
పొగడలకమ్మపుప్పొడి చొక్కపైఁ జల్లి గృహమేధిపికములఁ గికురువెట్టి
విరిదమ్మినెత్తావి సరగున గిలుబాడి పఱపైన చిగురుజొంపములు నెమకి
పొన్నలమకరందములు చల్లుపోరాడి తెలిమించు మల్లెమొగ్గలఁ గెరల్చి

గీ. యలబలముసేయుశుకశారికలనదల్చి, శౌర్యహృతవస్తుధృతపరిశ్రమము మీఱ
విప్రనారాయణారామ వీథివెడలి, యలసగతి వచ్చె మందమందానిలంబు.

క. వడదేఱఁ గొంతయులసత, లుడిగెన్ మొగములను దెలువు లొందెను డిందె
న్వడిఁ జెమటయు జిహ్వాలకుం, దడి వచ్చెం బవనురాకఁ దరుణుల కెల్లన్.

క. మరుదక్షుభరదరవిచల, ద్గరుదంచలచంచరీకకాంతనితాంతాం
తరుదంచితపరికుంచిత, తరుదంతురదళలతాంతతాంతప్రౌఢిన్. 58

ఉ. తోరపువేడ్కసేయు నెలదోటఁ గనుంగొని దానియున్న శృం
గారము పుష్పమంజరుల కమ్మనితావులు భృంగరాజముల్
గేరెడు సొంపు నింపు గలిగింపఁగ హాయని చొక్కి యాదరం
బారఁగ దేవదేవి తనయగ్రజకి ట్లనియెం బ్రియంబునన్. 59

శా. అక్కా యీగురివెందపందిరులచాయం గంటివే మంజరుల్
దిక్కూలంకషకాంతితో మనల నుద్దేశించి సౌరభ్యముల్
బుక్కాముల్లు నొసంగుచు న్మనకుచంబు ల్లాల్చు ఘర్మాంబువుల్
దక్కంగై కొనె మైత్రిచే ననఁగ జూడం దేనియల్ గ్రమ్మెడున్. 60

... మొగ లనుచు నమ్మందగదో

మ. హరిణీలోచన కంటివే యెదుట నొయ్యారంబుగా సౌరభో
త్కరగుంజాతరుసీమఁ దెమ్మెరల రాక న్వేఁక నల్లాడు క్రొ
వ్విరితీఁగం గని యొక్క రాచిలుక క్రీవిగా బోటు లీక్షింప నం
దిరవై యుయ్యెల లూఁగుచున్నయది తాయిం దుమ్మెదల్ పాడఁగన్. 62

క. గామి డిదె గండుఁ దుమ్మెద, మామిడి విరితేనె లాను మత్తియొకతె చనుం
గామిడి వాడిచెను నావలి, మోమిడి తాఁ గ్రోలె నిందుముఖి కనుఁగొంటే.

వ. అనుచు నయ్యెలజవ్వను లవ్వనవిలాసంబులకుఁ జొక్కుచుఁ బెక్కు చందం బులఁ గొనియాడుచు వెడవెడ పోఁకులఁ గడలుకొను నొడలిబడలిక లెడలిం చుచు నెడనెడ శీతలతరుచ్ఛాయామండపంబులం దలిరులశయనంబుల శయ నించుచుం బురస్కృత తిరస్కరిణీ పరిసరంబుల భాసిల్లు లాస్యకీజనంబుల చందంబునఁ బుష్పితలతాకుంజంబుల సందుల నందంద తెల్పుచుఁ జెలికత్తి యలం బిల్చుచు సాయంతన జలధరంబుల మఱుఁగుననుండి యొండొండ వెడలు క్రొమ్మెఱుఁగుల తెఱంగునఁ జివురుజొంపంబులం బొదలుపొదలు వెలువడి తళుకుకునఁ బ్రకాశించుచుం గుఱంగట మధ్యప్రదేశంబులు ప్రవే శించుచుఁ గెందమ్మికొలంకుల కెలంకులఁ జరియించు రాయంచలచందం బున మకరంద ఝరసనీడంబుల నడయాడుచుఁ బాడుచు మొత్తంబు లగు జేగుఱు నెత్తంబుల కరిగెడు మయూరవనితలచొప్పునఁ బుప్పొడితిప్పలఁ బరిభ్రమించు మదభ్రమరంబులఁ జూచుచు రాచిలుకలవలెం గిలకిలం బలు కుచుం జనిచని. 64

సీ. అలవిధుంతుదునిచే నగుతాప మాఱదే హరిణాంకుఁ డిదె చూడఁ డయ్యెఁగాక
కాలకూటానలగ్రసనార్తి మానదే పురహరుఁ డిటు రాకపోయెఁ గాక
బడబాగ్నిశిఖలఁ జొప్పడుపాటు దీఱదే జడధి కియ్యనికి చేపడదుగాక
తపనుఁడు మార్గఖేదము వీడనాడఁడే లీల నిందు వసింపలేఁడు గాక

తే. యనఁగఁ జలువల నెలవు వాసనల కిరవు, నిబిడమును నైనద్రాక్షపందిరులచక్కి
నున్న యొకకన్నెసురపొన్నగున్ననీడ, జలరుహేక్షణ లుబుసుపోకల వసించి.

ఉ. ఇల నితరంపువాసనల నెల్ల నుచు క్కనిపించు చున్నదీ
లలితలతాంతగంధము, కొలంకులఁ దేఁటులపాట వల్లకీ
కలకలగానముల్ తెలుపఁగా ననిశింతు లతాంగులారా! [illegible]

క. అనుచుం జిలుకలపలుకులు, వినుచుం బూఁబొదలఁ బొదలు విభవంబుఁ గనుఁ
గొనుచుం గెండడుగులు నటు, చనుచుం బన్నీటి కాల్వజాడం జూడన్.

— * వేశ్యలు విప్రనారాయణుం గనుఁగొనుట. * —

సీ. తొగరేనిలోకంబు దిగజాఱె ననఁగ మొగమ్మున బవిరిగడ్డమ్ము మెఱయ
నుదయాద్రిశిఖరంబుతుద భానుబింబంబుసాటి నొదలఁ గావిదాటి మెఱయ
బొమలనెన్నడిమి పద్మముదళంబుల రేఖ రహిఁజూపు నూర్ధ్వపుండ్రంబు లెసఁగ
లో నిడిహరిభక్తి పైని ముద్రించెనా శంఖచక్రములు భుజములఁ జెలఁగఁ
త్రిపథగా భావ మొకచోటఁ దెలుపుచున్న, త్రిదశనదివోలెనఱుతజన్నిదము దనరఁ
బూర్ణతగుమాలజలకుంభములగణించు, సరణితోడుతమాధవస్మరణము సెయ.

మ. అలమాకందము కుండ్ల దింపఁ దగు, నియ్యం ట్లొక్కచో వేయఁగా
వలె, సంపంగికిఁ ద్రవ్వటం బిడవలె, న్వాసంతికల్ నేఁడు గూఁ
ఘులు గట్టం దగుఁ, గన్నెగన్నెరులు వాడుం దేఱె నంచు న్వనిం
గలయం గన్గొనువానిఁ జూచి రెలనాఁగల్ విప్రనారాయణున్. 69

క. కనుఁగొని తమ్మతండు కడకంటను జూడక యొక్కచీరికిం
గొనక వచోవిలాసములకుం జెవి దేలఁగిలంగ నీక యా
నన మరవాంచి తోఁటపయి నాటినకోర్కుల నిర్వికారుఁడై
యునికికి విస్మయం బొదవ నుగ్మలి సోదరివంకఁ జూచుచున్. 70

ఉ. అంగన నీవు వీనిహృదయంగమమోహనరూపరేఖ లె
ల్లం గనుఁగొంటివే కిలకిల న్నగు క్రొన్ననవిల్తునైన, నీ
యంగము(శేవ)కుం దగినయందముగా దితఁ డున్నవేష మై
నం గలఁకం దలంకదు మనం బిటు వచ్చుట కెంతవింతయో! 71

సీ. జటియునై ననవిల్తుకుటము గ్రాఁచినస్వామి దారువన క్రీడఁ దగిలె ననఁగ
శుచియైనయవ్వేల్పుచూపు తాపసకులస్త్రీలపై వలపులఁ జిక్కె ననఁగ
వానిశిరోరత్నమైనయాద్విజరాజు గురువధూటికి మరులుకొనియె ననఁగ
నమరులకును బెద్ద యతనిసారథి వాలఖిల్యాదిమునులఁ గల్గించె ననఁగ

గీ. వీనికథ యెంత యెన్నంగ వీరిలోన, నెవ్వరిని బోలు మహిమల కెంతదవ్వొ
విప్రసామాన్యుఁ డూరకే విట్టివీఁగు, చున్నయంతనె యధికుఁ డౌనొక్కొ తాను.

అందెలరవళి విన్నంతనే పోయెనే చిరకాలనియతిఁ జేసినతపంబు
మనలను నిటు గనుంగొనినంతమాత్రనే తఱిఁగెనే హరిపదధ్యాననియతి
యే మని మాటాడ నెన్నంగఁ దొడనే పోయెనే తనవ్రతంబులు కొఱంతఁ
గటకట యిటు గుఱంగట నిల్చినంతనే పొరయునే షట్కర్మములను హాని
ఘనతపోరూఢి నధికులు గలరు గాని, యిట్లు చరియించు నియతుల నెందుఁ జూడ
మిదియ వర్తన మైనచో నిగురుఁబోఁడి!, కౌశికాదుల కూర్ధ్వలోకములు లేవె!

పాటలగంధి! సౌఖ్యపరిపాటి యెఱుంగనిమూఢుఁ డౌట నే
పాటియు వీఁడు తాఁ దనకె పైకొనఁ డాయెనుగాక కాక నా
పాటల నాటల న్మధురభావలఁ జొక్కి లతాంతబాణుచే
వాటులఁ జిక్కి కెంజిగురుఁబానుపుఁ జెందకయుండ శక్యమే. 75

అనుటయుఁ గటకటంబడి యక్కుటిలకుంతల చెలియలిం జూచి యిట్లనియె.

హరిహరి! యెంతమాట! యెటు లాడితివే తరళాయతాక్షి! కా
పురుషులఁ బల్కిన, ట్లఖిలభోగములు న్విడనాడి సత్క్రియా
నిరతిని బ్రహ్మచర్యసరణిం మహనీయతపో మహత్త్వముం
బొరసినయట్టి యిట్టిమునిపుంగవుభావ మెఱుంగ వేమియున్. 77

ఏమరుఁడే యితఁ డెక్కడి, పామరుఁడే నిలువు నూరు పండినరీతిం
దామరవిం దన నున్నాఁ, డో మరువపుమొలక! యెట్టియోగివరుండో. 78

తెలిమించుమడుఁగు రింగులువారఁ గట్టక కాషాయములు దాల్పఁగాఁ బనేమి
నెలవంకతిరుమణి నీటుగాఁ దీర్పక పెనుపట్టెనామముల్ వెట్ట నేమి
గొనబుమీఱఁగఁ గొరకొప్పు దిద్దక నెరుల్ జడ గట్టఁగా నీళ్లఁ దనుప నేమి
గోవాళ్లతోఁ జతఁ గూడియాడక తోఁట గావింతు నని యిట్లు గడఁగ నేమి
వికచనానాప్రసూనమాలికలు చాలఁ, గలిగి యుండఁగఁ దులసిపూసలసరంబు
వైవ నేమి మహాయోగివరుఁడు గాక, మగువ యీయన యితరసామాన్యుఁ డైన.

క. రాగంబు నొడిచి ముక్తి, శ్రీగౌరవముల కపేక్ష చేయుమునులకున్
నాగేంద్రయాన! యైహిక, భోగంబిది మేడికాయబోనము సుమ్మీ. 80

— * వేశ్యలు పంతములు వేసికొనుట. * —

మ. అనుపం గెంపుమెఱుంగు కన్నుఁగవచాయన్ జేవుఱింపం గనుం
గొని యొక్కించుక జాఱుపయ్యెద చెఱంగున్ రంగుగాఁ జెర్చి కొ
ప్పును జక్కన్సవరించి యౌవనమదంబు న్సత్కుచప్రౌఢియుం
దనరం దొయ్యలి రెంటుమూఁడడుగు లంతన్ డాయఁగా నేఁగుచున్. 82

చ. పని మఱి లేనికోడిగపుబాఁపని నీ వొకప్రోదినేసి పె
ర్కొని మును నావిలాసగుణరూఢి నెఱుంగనియట్లు పన్నిదం
బని కపు మించ నాడితివి యాడినమాటకుఁ దారసిల్లినన్
వెఱుకకుఁ బోకు మంచుఁ జెలి వెండియు జంకెన లుల్లసిల్లఁగన్. 83

సీ. మాధవస్మరణంబు మాన్పి కోకోక్కాది పఠనంబునకుఁ బాలుపఱుపనేని
కనుసన్న నేసి యాకడవనె నాయింటి కెల్లను నీళ్లు మోయింపనేని
తిరుచూర్ణరేఖ మచ్చరణలాక్షాలక్త దృష్టితో వియ్య మొందింపనేని
మునిపండ్లఁ గొఱికిపై చిన నాగవల్లికాదళములకై యాసగొలుపనేని
గీ. కలఁపనేనియు వలపంతఁ గఱపనేని, కేళికెలయింపనేని చొక్కింపనేని
విటుల కెకిమీఁని వీనిఁ గావింపనేని, యుగ్మలీ! నీకు దాసినై యుండుదాన. 84

వ. అని యమ్మంజులాలాప కెంజిగురంటినచందంబునఁ గేలుఁగెందమ్మి నగ్రజహ
స్తంబునం బన్నిదం బని చఱచి యనుచరనిచయంబుతోడం గూడ నిజనగరం
బున కనిచి ననిచినకుతుకంబునం గపటనటపరిచయంబునం గాని వీనిం జొ
క్కింప రా దని వితర్కించి కుఱంగటం గురవకలతావలయంబునం గిసలయప్ర
సవమంజరీరంజితం బగు నొక్కతరుకోటరక్రోడంబునందు. 85

క. అరవిందయన శోభా, కరము ల్మణికింకిణీనికరము ల్మణినూ
పురముల్ చీనాంబరము, ల్సరము ల్కరముల్లసిల్ల శాటిం బెట్టెన్. 86

గీ. చాతురీరీతి వేర్వేఱ సంగ్రహించి, వనిత యొక జీనిపావడ వానిమీఁద
ముసుఁగువడఁజుట్టి పైలకముద్రఁ బెట్టి, యొరులు గనకుండ నలుదిక్కు లరసిచూచి.

శా. నాభాగప్రతిమాన దానజితకర్ణస్వర్ణగోత్రంస ధా
టీభీధావితజాతవేపథువధూటీచిత్తవైకల్యదీ
[illegible]

క. తుక్ఖారధట్టఘనజవ, యుక్ఖురజరజఃపలాయితోదితరక్షా
రక్ఖవచోరిపుయాచిత, మక్ఖాకటకాదిరాజ్య మహీగృహమేధీ! 89

పంచచామరము. అహంక్రియాసమగ్రవిగ్రహస్థలీభటానటీ
మహోహళాహళీవిహారమంత్రయంత్రకల్పిత
స్పృహాస్వయంగతానురాగహృజ్జయాంగనాముహు
ర్ముహుర్భుజోపగూహనానుమోదమానమానసా ! 90

గద్యము. ఇది శ్రీశంకరస్వామిసంయమీశ్వరచరణసరోరుహధ్యానానందసౌందర్య
ధుర్య ప్రబంధపరమేశ్వరవంశపవిత్ర లింగనమనీషిపుత్ర శ్రీకాళహస్తీశ్వర
దయాసహాయ చెదల్వాడ మల్లయనామధేయప్రణీతం బైన విప్రనారా
యణచరిత్రం బనుమహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు.

విప్రనారాయణచరిత్రము

తృతీయాశ్వాసము.

క. శ్రీబంధురమందిర బిసి, నీబాంధవతేజ త్రిభువనీగండరగూ
ళీబిరుద సత్కృపాంబుని, ధీ బుధనుత మాకరాజుతిమ్మనృపాలా !

గీ. అవధరింపుము పయి, భూషణాంబరాదు, లీవిధంబున దాఁచి తా దేవదేవి
తాను వైష్ణవురాలిచందంబుఁ బూని, చాలఁ దగినట్టి సంజోక సవదరించి.

— * దేవదేవి విప్రనారాయణుం జేరుట. * —

సీ. మెఱుఁగులు పైకిఁ గ్రేళ్లుఱికెడు గబ్బిగుబ్బలమీఁదఁ గావిపుప్పసము దోడిగి
యడఁచి క్రొమ్ముడి బయల్పడకుండఁగా ఖండశాటి యాదలను మించఁగ బిగించి
బెళుకుఁజూపులఁ గెలంకులు దాఁటఁగా నీక నిజపదనఖరేఖ నెలవు కొలిపి
హరినీలములఁగొప్పు నడికించు కెందమ్మిజమిలిపూసలకంటసరి యమర్చి

గీ. యల్లనల్లనహరిహరిహరియటంచు, గోలయునుబోలెనొదుఁగుచుఁగొడిగికొనుచు
విష్ణుపదభక్తి మూర్తిభవించె ననఁగఁ, జకితహరిణాక్షి దాసరిసాని యయ్యె. 3

క. ఇటువలెఁ గుహనానటనా, ఘటనాపర్యటననటనకౌశలయై య
న్నటదిందీవరకుంతల, యట చని కర్పూరకదళికాంతరవీథిన్. 4

చ. ననిచినగుజ్జుమావి కెలనం దగుగందపుఁబ్రానికొమ్మలం
బెనఁగొని యున్నమల్లికలపెక్కువ గన్గొని నీళ్లు గట్టి సం
జనితకుతూహలాంకురము శాఖలువాఱఁగ వచ్చుచున్న య
మ్మునికులసార్వభౌముని ముముక్షువరేణ్యు మహానుభావునిన్. 5

చ. తనమది భక్తి గల్గినవిధం బటు దోఁపఁగ దవ్వుదవ్వులం
గనుఁగొని తత్పదాంబుజనఖప్రభ లొక్కట ఫాలపీఠి సోఁ
కను బ్రణమిల్లి యోమునిశిఖామణి! యోకరుణాపయోధి ! యో
యినవిభ తేజ ! కావఁదగదే నను నార్త ననాథ నెంతయున్. 6

... లనలీదళగండమండలిం

ల్చన నిజసోదరీశపథసమ్యగహంకృతివాక్యవంచనా
ఘనకుహనావిహారపరికల్పితగద్గదకంఠవైఖరిన్. 7

అప్పు డాజంత పలుకువాక్యంబు లెల్ల, మనసుబోపల నిక్కంబు లనుచు వగచి
యబల! లే లెమ్ము లెమ్మని యాదరించి, యిట్లు వలికెను వాచంయమీశ్వరుండు.

ఎయ్యెడనుండి వచ్చితివె యియ్యెడకున్ ? హరిభక్తురాల ! పే
రెయ్యది ? యార్తిబొందఁ గత మెయ్యది ! నీకును మే మొనర్పఁగా
నయ్యెడుకార్య మెయ్యది ? భయంపడ కిం కెఱిఁగింపు నావుడుం
దొయ్యలి చిక్కఁ దమ్మఁ డని దుర్భరహర్షనిమగ్నచిత్తయై. 9

దేవా ! విన్నప మే మని, కావించెద నీదుసమ్ముఖమ్మున యావ
జ్జీవజుగుప్సాజీవన, జీవాతుఘనాఘహేతుశీలకులంబున్. 10

అయినను నార్తజనవరేణ్యుండ వగు నీ నిమిత్తంబునఁ గడతేఱఁగలదాన నగుట
నాకలతెఱం గెఱింగించెద దత్తావధానుండ వై యవధరింపు మని యిట్లనియె.

నేరముల కునికి యాఁబడి, కారయ విడిమట్టు వట్టియపకీర్తులకుం
జేరుగడ దోసములకు హా, జారము వెతలకిర వాఁడుజన్మము దేవా ! 12

అట్టి మహావిహీనభవ మయ్యును నీలువు మాటవాసియుం
జుట్టఱికంబుఁ బుణ్యమును సున్నగ మిన్నలఁ గూడఁబెట్టు చో
గుట్టు దొఱంగుచుం బసుపుఁగూటికి నోఁచినవారిజాతిసం
బుట్టి క్రమక్రమంబునఁ దపోధన ! యావన మావహిల్లఁగన్. 13

కళలం దక్కఁ బెనంగి గానములఁ జక్కంజేసి లాస్యక్రియా
కలన న్మెచ్చుఘటించి నేర్పునను గాఁకల్ పుట్టఁగావించి మా
యల వంచించి నరేంద్రనందనుల నుడ్డాడించి సప్తాంగముల్
బలుసొమ్ముల్గొని సంయమీ ! యిసుపులుం బంగారుగాఁ జేసినన్. 14

పెల్చ నల్లింట్ల నిల్పెద నన్న నదలించుఁ జెఱువు గావింప నెంచినను గసరు
వనము వెట్టింప నెంచిన నెంతలే దను గుడికి యత్నముసేయ గొణఁగసాగు
బుధుల కీ వేఁడినఁ బ్రొద్దు వో దను నీకు నతిథిపూజలకు మల్లాడఁ దిట్టు
దోసాన కలిగిన నోసి ! పో లె మ్మను బేదసాదలఁ బ్రోవ గీదుపోరు
దేవ! [illegible]

క. సామీ ! పలుమఱు దేవర, కే మని వినిపింతు నింక నీఁగకు నిసురుం
బాముసకు బలియుఁ బెట్టక, యాముసలిగరాసు పిసికి నైమె వర్తింతున్. 16

సీ. వదనపద్మము పల్లవప్రకరోచ్చిష్టలాలితవీటీకలాచిఁ జేసి
గాత్రంబు జ్యాకిణీకర్కశభుజా గ్రైనమగలకు గరిడికంబములు సేసి
కూర్మి యొక్కెడఁ బాదుకొననీని యాజ్ఞింపు దొరలకు నిర్వంకతుంగ సేసి
మొలకమెఱుంగుఁజన్నులు భుజంగనఖాంకుశములకుఁ గలభకుంభములు సేసి

గీ. గుట్టు నానయు విడనాడి కొంగుపఱిచి, యగడువడి పడిచి పడసిన యట్టి పసిండి
కటకటా! యేమిటికి నెక్కె గడనవంక, నేమి గంటిని దొంగను నాకేల యనుచు.

ఉ. ఏను విరక్తురాల నయి యిట్లు భవత్పదసేవ గోరి యో
మానికులావతంస ! గరిమంబున వచ్చితి నాదరంబు లో
నూనఁగఁ జూచి నీ దయినయాడిగముక్ దయచేసి ప్రోవు నీ
యానతిపద్ధతిం దగ నహర్నిశముం బరిచర్య సేసెదన్. 18

సీ. నెఱినొప్పులకుచముల్ నీచేతఁ గాయలు గాచెఁ బొమ్మనిపింపఁగలఁ గడంగి
చిన్నికొమ్మల మించు కన్నెమామిడి చెట్టుఁజేర్చి నీకును మెచ్చుసేయఁగలను
నెలమిఁబల్వరుసల నీమోవిఫల మంద సొరిది నీకును జవినూపఁగలను
బాగడను దగు విధంబులను బెక్కులు గల్గ నలరించి నిను మరుల్గొలుపఁ గలను

గీ. జతురబహుబంధములఁ బరిచయము కలిమి, రాజయోగవిలాసాభిరామ నగుట
ఘనకళానుభవంబుచేఁ గలుగు నేర్పు, మించ నిన్నును గడకుఁ దేలించఁగలను.

వ. అనిపలుకుటయు జటివరుండు నమ్మోటుమాయలాడిపలుకులు నిక్కువంబులు
గా వగచి విష్ణుకైంకర్యంబునకుఁ దనకు సాహచర్యంబు గలిగె ననుచు నంగీ
కరించి దానిం దగువిధంబునం బనిగొనుచు నేమంబునఁ బుష్పదామంబులు
రంగశాయికి సమర్పించుచు మాధుకరచర్యాసంపన్నంబు లగునన్నంబులు భుజి
యించి యిష్టశిష్టాదనం బయ్యింతికిఁ బ్రసాదించుచుఁ దనయుటజంబున కనతి
దూరం బగునొకలతాకుటీరంబున నుండ నియమించె నివ్విధంబున నొక్క
సంవత్సరంబు గడపినయనంతరంబ. 20

— * సూర్యాస్తమయాదివర్ణనము. * —

(1) క. గగనమణియను చ...కి, దగడిన మిది నిదెగాదు తరుణీ యనుచున్
[illegible]

ఉ. నాదగుతారకారుచిధనంబు హరించిన కన్నగాఁడు వీఁ
డే దివసాహ్వయుం డగుకడిందిమలిమ్లుచుఁ డంచుఁ బశ్చిమా
శాధయితుండు చూడఁ గడసారి నవారణఁ జేలము న్వియ
ద్వాది కడంకతో ముడియ నైచె నన న్రవి గ్రుంకె నెంతయున్. 22

చ. తిమిరపుదాడికోఁడు చనుదేఱఁ దొడంగెను నా కెదుర్పఁగా
సమయము గాదు గూఢతరచర్యను వర్తిలి వేగ వచ్చెదన్
రమణఁ దమోనుదాశ్రయమున న్నిలు మంచును నైజతేజమున్
గమలహితుండు నిల్పె ననఁగాఁ బొడకట్టెను సాంధ్యరాగముల్. 23

క. జలజహితభీతి నెల్లెడ, నిలిపిన నయ్యరులదొరలనిసువులు తఱిమై
వెలువడె ననఁ దొగమొగ్గల, నెలదుమ్మెదదిమ్ము లటు ధురీ(I)యన వెడలెన్.

క. మురహరున కేకచక్రము, సరసిజబంధునకు నేకచక్రము, కవయై
తిరుగుట కా దనుకరణిన్, సరసులఁ జక్రంబు లేకచక్రము లయ్యెన్. 25

మ. అహరంతావసరంబునందు నొకకల్హారంబుచక్కి న్మహా
ర్మహరిచ్ఛారతిఁ దేలి తేఁటిమిథునంబు ల్గూర్కఁ దత్తద్గరు
త్పిహితంబై తగుతేన వేఁటొకటి యర్థింగ్రోలెఁ దా నయ్యెడన్
సహజక్రీడలు గావె యెల్లప్రజకున్ జౌర్యక్రియావైఖరుల్. 26

చ. బుగబుగతావులం బొదలుపుప్పొడిచే మకరందధారచే
నొగిఁ దముఁ బ్రోచినంతవడియు న్గమున ర్మిలిఁ జేరి కొల్చి మా
పగుటయుఁ దుమ్మెద ల్జలరుహంబులతొల్లిటిరూపు దప్పినం
దగఁ దొగల న్వసించెను గృతఘ్నుల నెందును నమ్మవచ్చునే ! 27

సీ. దైవతైర్థికులు మందాకినీతోయము ల్గొప్పరించిన గాజుఁగుప్పెలనఁగ
ఘనపదద్యుతి నవగ్రహరత్నములు దాఁప నిరవైనదంతంపుబరణు లనఁగ
నలవిధూదయహేతు వగుతూర్పుఁజూలాలు హవ్వన నుమియుచిట్టుమ్ము లనఁగ
వెలయురాసులఁ బొల్చువినువీథికల్లానఁ జెన్నొందు సెలగదొసిళ్లనంగ

గీ. శేయిసురతాణి జగమావరింపఁ దలఁచి, పొలుచు నిరులను బలురికీబులను బనిచి
కొఱలనెత్తినసున్నంపుఁగుండ లనఁగఁ, జాలఁ గనుపట్టెఁ దారకాసముదయంబు.

మ. ఘనగాంగగభూమిక లగనసాతొన్నారు లా| మేడితాం

ర్తనభాకృత్యవధాదిమార్గములు నక్తంవార్ధిశైవాలము
ల్పునరుక్తార్కసుతాచ్ఛట ల్దగెఁ దమంబు ల్తండతండంబు లై. 29

క. దిక్కుల నిండి ధరిత్రిం, గ్రిక్కిఱిసి మహాతమంబు గిటికొనె నిఁకఁ దా
నొక్కింత దలఁకి కాంతు, ల్దక్కక విలసిల్లు చుక్కలం గప్పతటిన్. 30

గీ. పొడిచె ధవళిమ జాబిల్లిపొడుపునందు, రమణసమయపు వజ్రపురాజురాక
తగ నెఱింగింపఁ జీఁకటు ల్దామె దారి, కడకు వ్రాయంగఁ దెచ్చు కాకల మనంగ. 31

వ. అంత. 32

చ. కుముదములందు సామముఁ జకోరములందును దానము న్రథాం
గములయెడ న్విభేదనము గాటపుఁజీఁకటియందు దండన
క్రమమును గానిపింపఁగఁ దగం బగ లెల్లను నీఁగి విక్రమ
క్రమ మమరంగ రాజు దగఁ గైకొనె నయ్యుద * యాద్రిపీఠమున్. 33

ఉ. ఎల్లజను ల్పయోరుహభవేశ్వరవిష్ణుమయాత్ముఁ డైనవాఁ
డల్లవికర్తనుం డనుచు నాడుదు రాతఁడు గాఁడు నేన సూ
తెల్ల మటంచు లోకులకుఁ దెల్పినరీతిని జంద్రునందు రా
గిల్లెను మేనిపైఁ బొడుపుఁగెంపును బాండిమముం గళంకమున్. 34

సీ. ఖరకరుం డతిశీతకరలీలఁ దనయందు వహియించె నీతనివంకఁ గాదె
మును దిస్సమొలసామియును రాజశేఖరత్వము దాల్చె నీతనివంకఁ గాదె
యమరు లై వేర్వేఱ యదితినందను లున్నవారు దా రీతనివంకఁ గాదె
నరులు సేవను జిదానందానుభవయోగివరు లౌదు రీతనివంకఁ గాదె

గీ. జలజభవువంక హరివంక శౌరివంకఁ, గొదవ లెన్నుచు మ్లేచ్ఛులు మొదలుగాను
వరుస నీక్షింతు రీతనివంకఁ గాదె, యనఁగ జాబిల్లిఁ బ్రాఁకె నయ్యభ్రవీథి.

ఉ. పెంపునఁ జందమామ ప్రతిబింబముఖంబునఁ జుంబనంబు గా
వింపను రాయఁ దత్కరనవీనరుచు ల్పులితభ్రమంబు పు
ట్టింపఁగ రోసి పద్మిని ముడించెను మోమునఁ దమ్మి మోడ్పునా
యిం పటు సూచి నవ్వె నన నెంతయును న్వికసించెఁ గల్వయున్. 36

గీ. భానభోవీథిఁ బాలారఁబోసినట్లు, కడలిదొరపట్టి వెన్నెల గాయసాగెఁ
[illegible] చాలఁగును లేదె దీని కాశ్చర్య మేల?

వ. (1)ఇవ్విధంబునఁ జంద్రికాపూరంబులు తోరంబులై బిసప్రసవకోరకవిసరంబులం
బొదల దళంబుల సందుసందులం దెఱపి గని చొరంబాఱి మధురసమిళితపరా
గయోగంబు పొంగార గాఱ యిచ్చినచందంబున నందంద తొరఁగొను కోక
నదగేహినీగేహంబులకు నోముబిల్లలఁ గప్పినయొప్పును గల్పించుచు నటమున్న
హిమకరతరుణకిరణఘనఘనికనికరక్రియానటీరంగంబు లగు సురంగంబులును
దరవికచోత్పలనిర్ముక్తప్రభామండల యంత్రోపలంబులను దళంబు లను కొత్త
ళంబులు విరియించి మకరందవాహినీనిర్ఝరంబులకుఁ దగుతత్తటంబు లను
వంకదారులఁ జొచ్చియు నగ్గలికలం గలకుఘుంగడినంగడిం జడిసి యెడనెడఁ
దొరంగు లగు మధుకరఝుంకారంబు * * * * * *
రావంబు తననందనునికువలయప్రతిపాలనఖేలనావిశేషంబు గనుంగొని హ
ర్షోత్కర్షంబునం బొంగి నింగి ముట్టంబోలుఁ గాకున్న మకరకర్కటమీనంబుల
క్రిందనుం బడి యేమి యని వెఱఁగున సురగరుడసిద్ధవిద్యాధరముగ్ధధవళేక్షణా
సముదయంబు వీక్షింప జారసారసముఖజాలంబులకుఁ బ్రతికూలంబును మలి
మ్లుచప్రచారంబులకు దూరంబును విరహిణీజననివహంబునకు దుర్వహంబును
జంద్రకాంతశిలావిటంకంబులకుఁ బొంకంబును నై జగదండఖండంబున నిండి
మెండుకొనియె, నయ్యవసరంబున. 38

గీ. అంతకటమున్న సమయకృత్యములుదీర్చి, యవనిసురుఁడుండెఁబర్ణశాలాంతరమున
దేవదేవియుఁ దాఁ దదాదేశమునను, గడక మునుమాపె తనపాదకడకు వచ్చి.

సీ. మెదిచి మెత్తినమృగీమదపంక మాయెను మడవలు గట్టఁ బైఁబడినరొంపి
తావి గుబాళింపఁ దగుగందవొడి యయ్యెఁ బొఁదులుద్రవ్వఁ బైఁబడినదుమ్ము
నిండారు కుల్కుపన్నీటితుంపురు లయ్యె బడలికచేఁ గానఁబడినచెమట
కంతుకేళిని గచాకచిఁ బెనంగుట యయ్యె వడిఁ బొదల్ దూరఁ జిక్కువడినకురులు

గీ. అనుచుఁ దనయింట సకలభాగ్యములు గలిగి
తొలుతఁ దానున్నయునికియుఁ దలఁచి యప్పు
డచటఁ దానున్న యునికియు నరసి యరసి
దిగులు మదిఁ దోఁప మఱియుఁ జింతింపఁ దొడఁగె. 40

— * దేవదేవి విప్రనారాయణుని వంచింపలేక వగచుట. * —

ఉ. అక్కట! నాఁడు మాయపువనానిల మేటికి వచ్చె వచ్చెఁబో
యిక్కడికంచు వెంబడిన యే నరుదేఁ బని యేమి గల్గెఁబో
యిక్కఱినాత్మఁ డయ్యెడల నేల వసించె వసించెఁబో యితం
డెక్కడఁ బోయె నే మనక యీగతిఁ బన్నిద మేల వైచితిన్! 41

క. నటనల విలాసరేఖా, ఘటనల నీజటిఁ గరంపఁగల నని మున్నే
నటు సూచితి నటుగా దని, యిటు సూచితిఁ దెమలఁ డింక నే మనుదానన్.

క. నేరము చేసితి నెంతయు, నీరేరుహనాభ! కృష్ణ! నీతిరువెల్లం
జేరితి నానతివే శ్రీరంగా! రంగరంగ! సేవకఫలదా! 43

— * దేవదేవికి రంగనాథుఁడు స్వప్నంబునఁ గనఁబడుట. * —

వ. అనుచుఁ జింతాపారవశ్యంబునఁ గొంత నిద్రించుసమయంబున నార్తజనశర
ణ్యుండును నిఖిలదేవతావరేణ్యుండును భక్తజనఫలప్రదాయకుండు నగురంగ
నాయకుం డయ్యింతి భావంబున నావిర్భావంబు నొంది, యిందువదనా! భవ
దీయమనోరథంబు సఫలం బయ్యెడు మెల్లి యీప్రొద్దు దనుకం దాళుమ్మని
యనుగ్రహించి యప్పంచశరగురుండు తిరోహితుం డైనం గనుంగొని మే
ల్కాంచి చంచత్కుతూహలాద్భుతభయసంభ్రమంబులు మనంబునం బెనం
గొన నాత్మగతంబున. 44

క. ఈకల నిజమో కాక ప,రాకో చోద్యమగు ... ...లు గలవే
నాకల యెన్నఁడు నిక్కల, గాకుండఁగ నిటు పరాకు గాఁ బనిగలదే. 45

క. అని యెపుడు తెల్లవాఱును, దినకరుఁ డీఁక నెప్పు డపరదిక్కున కరుగున్
వనరుహనాభునివాక్యం, బనుకూలం బెప్పు డగునొ యని యున్నంతన్. 46

— * సూర్యోదయాదివర్ణనము. * —

క. రక్కసులగురువు గురునకు, వెక్కస మగుమతికినిరవు వెరవుల కెల్లన్
దిక్కు నుతికెక్కు వేగురుఁ, జుక్క (దివి) న్విటులు గడు నుచుక్కనఁ బొడిచెన్.

చ. ఇననిభుఁ డైనగౌతమ మునీంద్రువివేకము పీటఁబుచ్చి యా
యనఘునిధర్మపత్నికి నహల్యకు నాఱడి దేఁ దలంచి వం

పలుకంబోతె నగారచారుతరదీపజ్వాలిక ల్దిక్కటం
బులఁ గన్పట్టె విటీభుజంగనయనంబుల్ నిద్రఁ జెందెన్ విధూ
పలజాలంబులజా లడంగె శశిబింబస్ఫూర్తి తగ్గె న్నవో
త్పలకాంతు ల్గ్రహిఁ దీసె దాఁగె సిరు లంతన్ గహ్వరాంతంబులన్. 49

స్మర్తల్ తత్త్వ మటంచు నెంచఁగ మహాశైవు ల్మనోజద్విష
న్మూర్తింగా నుతియింప వైష్ణవులు విష్ణుం డంచు నెంచం దగం
గర్తారుం డనుచుం దురుష్కులు మొదల్గాఁ గొల్వఁ బ్రత్యక్షమై
మార్తాండుం డుదయించె నబ్ధితటసీమప్రాశితౌర్వాకృతిన్. 50

అప్పుడు మేల్కని చెలి ముద, మొప్ప న్ముఖమజ్జనాదు లొగిఁ దీర్చుచుఁ దా
నెప్పటివలె మును సెప్పిన, చొప్పన నెలదోఁట సేయ సూర్యుఁడు గ్రుంకెన్.

కలికాలంకృతనీప ముజ్ఝితసరః కాదంబ ముత్కోకచకం
దల ముద్విగ్నశకుంత ముల్లసదుదన్వల్లోల (కల్లోల) ము
త్కలికాయుక్తమయూర మున్ముఖసముద్యచ్చాతకంబు న్నము
జ్జ్వలజంతువ్రజ మంబుదాగమము విశ్వస్తుత్య మయ్యెం దగన్. 52

మొనసె ఘనాఘనంబులు తమోనికరంబులు మచ్చరించి పే
ర్చిన మఱి యొక్కవేళ నొకచెల్వున నొక్కవిలాసరేఖఁ జ
య్యన నుది తంబులై ... ... ఘనంబులై
మునుకొని కారుక్రమ్ముకొని మూఁచెనజాండకరండమండలిన్. 53

పలపలపలయని చిలికెం, బెళపెళపెళ యనుచు నుఱిమె బెళుకు మెఱుంగుల్
తళతళతళ యని మెఱసెన్, బళిబళిబళి యనుచు హాలికపటలి నటించెన్. 54

చిటిపొటిచినుకులు మిగులన్, బొటబొటబొట యనుచుఁ బడఁగఁ బొదరిల్లుగడుం
జొటజొట నురియఁగ గురుకుచ, కటకటకట యనుచు వగపు గడలుకొనంగన్.

పనిలేనిపనివట్టి పాలార్చి పన్నిదం బనినతొల్లిటినేరమునకుఁ దోడు
కుడిచి కూర్చుండి యేఁ గ్రొవ్వి యవ్వేషంబుఁ బూనినయవివేకమునకుఁ దోడు
గుఱు తెంచ నొగాము తెలుఁగక చెన్నారుగొనినట్టి మూఢత్వమునకుఁ దోడు
తాఁచిన తలఁపు బాములు దెచ్చినటి యీతనువు వయోగర్వమునకుఁ దోడు

క. తడయక మిక్కిలి వానం, దడియక వసియింపఁ దగును దా[illegible]
*గడుకుంజమంత నుటజము, కడకుం జనవలయు ననుచుఁ గదిసె కపింజల్. 57

సీ. అడుగిడు నడుగు గొంకిడు గొంకి తడవును దడవి యొయ్యనదాఁటు దాఁటి నిలుచు
నిలిచియొంటిఁదలంకుఁదలఁకిదైవముదూఱు దూఱిపొదల్దూఱుఁదూఱియలయు
నలసి నివ్వెఱఁ గందు నంది యుస్సురు మను నని కెలంకుల చప్పుడెఱయు నరసి
చనఁగొంచుఁగొంచియమ్మునిపాలంకువ విను వినికొంతధృతివహించును వహించి

గీ. కటికిచీఁకటిగములకుఁ గలఁగుఁ గలఁగి, మెఱుఁగుమొత్తమ్ము లడరిన మెచ్చు మెచ్చి
చినుకుపడిన గగుర్పాటు సెందుఁ జెంది, యలసగతితోడ మెలపున నరుగునరిగి.

క. ఆవనజేక్షణ గాంచెం, బావన మగుపర్ణశాలపజ్జను ఘనసా
రావి న్నిజదళచలనవి, రావిన్ శాఖాపరంపరావిన్ రావిన్. 59

వ. ఇత్తెఱంగునం గురంగనయనారత్నం బతియత్నంబునం గనుంగొని యంతంతఁ
దనయునికిఁ గొంతయనుకూలం బగుతదీయమూలంబున నిలిచి విసిలిపుధా
మం బగుధూమంబునుమం గడు మెఱయు పావకజ్వాలచందంబునఁ జంచరీక
మాలికాభిరామం బగుకుఱంగటి ధామంబున మషీమలినపటఖండంబునం
బొదిగిన మాణిక్యశలాకవిలాసంబున వసిఁ గరువలి విసవిస విసరం గసర ముసర
(సర)సంగల కటికిచీఁకటి మొత్తంబుమధ్యంబున నిగనిగని నెమ్మేనుదీఁగె రాగిల్ల
నల్లన వసియించె నయ్యవసరంబున. 60

క. మూఁగినఘనములు తారం, గ్రాఁగినధరణీతలంబుకడసెక ల్లెల్లన్
లోఁగినఁ గుంభద్రోణము, గాఁ గురిసెం బాము వ్రేలఁగట్టినతేవన్. 61

చ. పడుపడగండ్లపెల్లు గనుపట్టు మిణుంగుఱుఁబుర్వు లంచు సం
దడిగొను నింద్రగోపములు దర్దురఘోరరవంబు తోడుతం
దడఁబడు నార్తజాంతవనినాదము మోదము మీఱ నెల్లెడం
గడుఁ జరియించు రాజిలనికాయములుం దఱచయ్యె నయ్యెడన్. 62

క. దిగువం బాఱెడు వెల్లువ, కగపడి పైఁజాఱు మ్రానియాకులనీటం
బొగులుచును జల్లువాన, న్నొగులుచు నయ్యింతి యిట్లను న్మదిలోనన్. 63

శా. చెప్పం జిత్రముగాఁ జలంబు గొని వచ్చె న్నాలిపెన్వాన యే
[illegible]

దప్పం ద్రొబ్బఁగ వచ్చునే నీ వకట నిన్న న్నాకలం గన్న రం
గప్పా! యెక్కడ నున్నవాఁడవు పరాకా న న్నుపేక్షింతువా! 64

చ. అనుచును బల్కరించు వసుధామరవల్లభుఁ బిల్వఁ జూచు ని
మ్మనను లతికోపను ల్వరమమూర్ఖులు తాళుకొనంగనేర రే
మని శపియింతురో యని భయంపడుఁ బోయిన ప్రొద్దువోయినం
జినుకున గోర్చి యిందునె వసించుట మే లనుఁ బెక్కుభంగులన్. 65

క. ఇవ్విధమున నపు డయ్యెల, జవ్వని తలపోయుచున్నసమయంబునఁ దా
నవ్వలని పర్ణశాలం, బువ్విలుతునితండ్రిఁ బోలుమునినాథుండున్. 66

సీ. కావేరిపూర మెక్కటవెల్లివిరిసెనో యొద్దిగాలువ యెద్ది యుర్లఁబడెనో
అసదైనమ్రాఁకు లెయ్యవి పెల్లగిల్లెనో యాకు లేవంకఁ జీకాకుపడెనో
కలిగొట్టుచిన్నరెమ్మలఁ... బెట్టెనో మడిసి యేకొమ్మలు బడలువడెనో
గాడ్పుచే నూటాడి కారె మేమయ్యెనో లతికలచెలువ మేగతిని జనెనో

గీ. తెలియ నింతయు వర్షంబు వెలుప దాయె, మొగులుమొత్తంబు లెప్పటిపగిదితోడఁ
గారుక్రమ్ముచునున్నవో కాక కొంత, పలుకఁబాఱెనో కనుఁగొనవలయు ననుచు.

క. లేచి మెలపునఁ దాను గీలించియున్న, మెట్టు సడలించి వాకిటఁ బెట్టినట్టి
తడికఁ గేడించిపాదరునఁ దార్చిభూమి, సురశిఖామణియటుతొంగిచూచునపుడు.

క. చలనం బందక చెంగటి, వలనం గనుపట్టు నిందువదనం జూచెం
(1)గలవాణీనిందితకోకిల, నంచితకలన రావికెలనం గెలనన్. 69

— * విప్రనారాయణుఁడు దేవదేవింగాంచి పర్ణశాలకు రమ్మనుట. * —

చ. కని దూరీకృతకంటకస్మితగతోగ్రగ్రావరాజి స్థిర
స్తనికుంజావళిఁ బొల్చు నిచ్చలదళచ్ఛాయ న్సదాచారపా
వన వేదిం బవడంపుఁదీఁగె నడురే వర్తింపుచుండం బనే
మని శంకింపఁ దళుక్కున న్మెఱసె నుద్యచ్చంచలాజాలముల్. 70

క. క్రొమ్మెఱుఁగుల దగదగరుచి, చిమ్మనిచీఁకటుల విరియఁజేసిన నపుడా
కొమ్మం దెలియఁగఁ గనుఁగొని, క్రమ్ముదయం దేవదేవిగా నెఱిఁగి తగన్. 71

క. వానం దడియఁదొడంగిన, దాన న్నేననుచు నాకుఁ దగ నెఱిఁగింపం

పంచచామరము. అదే మదేమి దేవదేవి! యాతరుచ్ఛదావళీ
భిదాపదానమైన యట్టి పెంజడిం గడు న్వశం
కెదే మదీయదీప్యమానగేహ మూహసేయను
న్నదేకదే మదేభయాన యండ నుండరా దటే. 73

చ. అని మునినాథచంద్రుఁడు దయారస ముప్పతిలంగఁ బల్కిన
న్విని యలివేణి తా నిదియె వేళ యిఁక న్మఱి పీనిఁ దక్కఁగాఁ
బెనఁగకయున్న నన్ను వెడవేరునఁ బిల్తురు లోకు లంచు దం
డను దరుకోటరంబుకడ డాఁచిన సొమ్ములు నంబరాదులున్. 74

క. నెమ్మిని గైకొని యయ్యెట, జమ్మునకుం గీరవాణి చని తత్ప్రతిహా
రమ్ము కడ నిలువ, రా రా, రమ్మని యమ్మునివరుండు రమణిం బల్కెన్. 75

ఉ. అక్కడనుండి నేల ధవళాయతలోచన వానగొట్టునం
జిక్కితిగా యిఁకం దడవు సేయక నాచిగురాకు శయ్యయీ
దిక్కున నున్న దీవిటు మదీయపదంబులదండ నుంచు పెం
పెక్క ధరింపఁగావలయుఁ గొమ్మిదె నాదగు కావిశాటియున్. 76

సీ. తడికాళ్లతోఁ ద్రొక్కఁ దవు చుమీ యిది కుశాస్తరణమాత్మధ్యానసమయమయ్యె
నెడలేదు వేష్టువలిట రమ్ము ముట్టెదుగనుక ప్రాతస్స్నానమునకు వలయుఁ
జీరంబుపైఁ దీర్థ పెరుమాళ్లు వేంచేసియున్నవా రపచార మోసరిల్లు
పెట్టినారము పట్టెబుట్టిలోఁ *దులసిని జతనంబు భానువాసరము జేవు
గీ. పళ్ల మామూల వలిపిరి చల్లు నిచట, మరియు నీచాయ నిద్రమైనుందు నచట
మహితరామానుజోదీర్యమాణభాష్య, ముఖబహుగ్రంథసామీప్యమునకుఁ
జనకు. 77

క. కన్నియ! కమండలూదక, మున్నది నీ వటు దొలంగ కుండఁగ దండన్
దిన్నెఁదనంబున నుండు మ,టన్నను మన్ననకు నలరి యబలామణియున్. 78

ఉ. అప్పుడు జిల్గు దువ్వలు వొయారముగా సవరించి క్రొవ్విరుల్
గొప్పున నొప్పఁగాఁ దుఱిమి కుంకుమ గందము మైనలంది తా
నుప్ప తిలక్ విభూషణసముత్కరముల్ ధరియించి హారముల్
గొప్పఁగనుంగవందు నెఱిగొల్పి తనర్పి విలాసవైఖరిన్. 79

ఉ. నూతనరత్నభూషణమనోహరకాంతులు దీపదీప్తవి
ఖ్యాతి వహింపఁ గ్రొమ్మెఱుఁగు కైవడి మై నిగుడంగ దేవదే
వీతరళాక్షి యప్పుడమివేలుపుచెంతకుఁ దారసిల్లి హే
లాతిశయంబునం బలికె నంకురితప్రమదానురాగయై. 80

ఉ. [illegible]పవధూసనాథ(పదకో)కనదద్వయభక్తియుక్త! యో
తాపసవర్య! యీచలికతంబున నిద్దుర రాదు విష్ణుగా
థాపదలీలలం గడపెదం దగుప్రొద్దని విన్నవించి యా
లాపము సేసి కోకిలకలధ్వని యెంతయు వింతసేయఁగన్. 81

మ. తలిరుంబోఁడి దొడంగి మాధవుఁడు రాధం గూడి క్రీడించుగా
థలు కుబ్జం గయిగొన్నవార్తలును సత్యావాంఛ లీడేర్చుసు
ద్దులు నాభీరవధూటులందుఁ గల సౌందర్యన్ రుక్మిణీదేవిపై
చెలిమిన్ గ్రొన్ననవిచ్చులాగు వినిపించెన్ మాధురీవైఖరిన్. 82

వ. ఇవ్విధంబున శృంగారరసప్రధానంబు లగుకథాప్రసంగంబులం గొంత యభి
ముఖుం జేసి కలఁక యగుధైర్యంబున నున్నయతనిఁ జేరంజని. 83

చ. పడఁతుక తేనె లుట్టిపడఁ బల్కెను మౌనికులావతంస! యిం
పడరఁగ మార్దవంబునెల వయ్యెడునీచరణంబు లొత్తెదన్
బడలినవార లిందనుకఁ బాదులు ద్రవ్వియుఁ గారె మొత్తియున్
మడవలు దీర్చియుం బిదప మార్చియుఁ గాలువ లేర్పఱచియున్. 84

గీ. అనుచుఁ గెంగేలుఁజిగురుల నతనిచరణ, కమలయుగళినిజాంకపీఠమున నునిచి
యంగుళీయకఖచితంబులైనమణుల, డాలు నఖరుచితోఁ బల్లటీలుగొనఁగ.

క. ఒత్తెం జరణము లటు దళు, కొత్తం దమి మునికి లాక లొత్తెం బులకల్
చిత్తజుఁడు వింటఁ దూపున్, జత్తాయతపఱిచి చిత్త జల్లుగ నేసెన్. 86

సీ. అప్పుడు చిట్టుముట్టాడుకోరికలనుదమకంబుచే నైన తత్తఱములఁ
జేపెత్తి నిలుకడఁ బెడఁబాయుసిగ్గుల నొక్కింత నుట్టూఁత లూఁగఁదారి
యుదుటుఁ జన్నులకునై యుఱుకు నగ్గలికల మన సొగ్గసీయని మార్ధ్యములను
అధరమాధురికి నట్టాడు ముచ్చటలను గొదలేక ముప్పిరి గొన్నమమతఁ

గీ. దపసి డెందంబు వెన్నచందమునఁ గరఁగెఁ, గలయి కలమీఁదితీమురునఁ దోలఁ

✓క. లాలనసేయవు నన్నుం, గేళీసంగతుల బుజ్జగింపవు నీపై
హాళిం జిక్కితిఁ గన్నడ, యేల దయం జూడ లాఁతినే మునినాథా! 88

✓మ. అనుచుం గంకణనిస్వనంబులు బెడం గై మ్రోయఁ గాంచీకల
స్వనముల్ వీనులవిందు సేయ నుదుటుంజన్నుల్ గ్రయాళింప లో
చనదీప్తుల్ చెలఁగంగఁ బైకొను సరోజాతాస్యతోడం గడం
కను గ్రీడింపఁదొడంగె నత్తపసి రంగస్వామి ప్రేరేపఁగన్. 89

✓సీ. చక్కెరకెమ్మోవి చవిచూచి చవిచూడ నొయ్యనఁ గొనగోర నొత్తి యొత్తి
కివకివఁ బారువ క్రియఁ బల్కి పల్కంగ నలకళాదేశంబు లంటి యంటి
చుంబనక్రియలను జొక్కించి చొక్కింపఁ గఘునోయారముగాఁగఁ గవిసి కవిసి
బిగియారుకౌఁగిట సొగియించి సొగియింపఁ (జిట్టంటు)చేతలఁ జెనకి చెనకి

గీ. యుచితబంధానుబంధత నుండి యుండ, ననఁగి పుంభావరీతుల ననఁగి పెనఁగఁ
దపసికిని నేర్పియతని మౌగ్ధ్యంబు నెల్ల, రమణి * విడనాడె † నతసుప్రౌఢిమ చెలంగ.

చ. అవితథయోగధుర్యుఁ డగునమ్మునికిన్ మఱపించె నెంతయున్
ధవళవిలోచనాధరసుధారసధార నిజోపరిష్ఠతైం
దవకరమాధురీధరసుధారసధారఁ దలోదరీమణీ
నవమణితప్రసంగకలనాద మనాహతనాదముం దగన్. 91

చ. మెలఁతయుఁ దాను సంయమి తమిన్ విహరింపఁ గవేరకన్యకా
పులినతలంబునందు సురపొన్నలనీడల మాధవీలతా
వలయములన్ మరందరసవాహినులన్ మదకీరశారికా
కులకలనాదసంకులనికుంజములం గమలాకరంబులన్. 92

వ. ఇవ్విధంబునఁ గతిపయదినంబు లిచ్ఛావిహారంబులం గ్రీడించి యయ్యంగనాల
లామంబు నిజమనోరథానుసరణపరాయణుం డగునవ్విప్రనారాయణుం దో
డ్కొని యగ్రజసమీపంబునకుం బోవం దలంచి యయ్యారామంబు నిర్గమిం
చె నయ్యవసరంబున— 93

ఉ. రంజితశింజితాభరణరమ్యనటీనట ... ...
[illegible]శుకీమణీ

పంజరకుంజరాశ్వభటబంధురదర్పితశత్రుభూమిభృ
ద్భంజనకంజనాయకసుతస్ఫుటనీతికళావిశారదా ! 94

క. ... ... సం,చారిత యింపాన్నృపాలచంక్రమఖురళీ
ధారితకరేచితప్లుత, ధారాధౌరేయజవనతరగంధర్వా ! 95

కవిరాజవిరాజితము. పురహరసూనుసమానసమిజ్జయ ! పుష్పసుగంధసుగంధిలధీ
కరటిఘటాశ్రవణాంచలబంధురగంధమహాపచితార్చిరతి
స్ఫురదనలప్రతిమాద్భుతతేజ ! యశోరుచిజాలసచోళబహిః
పరిపిహితాబ్జభవాండకరండకృపాశరధీ ... ధీశరధీ. 96

గద్య. ఇది శ్రీశంకరస్వామిసంయమీశ్వర చరణసరోరుహధ్యానానందకందళితసౌం
దర్యధుర్య ప్రబంధపరమేశ్వరవంశపవిత్ర లింగనమనీషిపుత్ర శ్రీకాళహస్తీశ్వర
దయాసహాయ చెదలువాడ మల్లయనామధేయప్రణీతం బైనవిప్రనారాయణ
చరిత్రం బనుమహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

శ్రీరస్తు.

విప్రనారాయణచరిత్రము.

చతుర్థాశ్వాసము.

క. శ్రీవిలసితగోవిందమ, దేవీహృదయేశ వంశదీపక పదరా
జీవ*నమద్వైరిధరి, శ్రీవల్లభ మాకరాజుతిమ్మనృపాలా! 1

గీ. అవధరింపుము నిజపురీయాత్ర సేయు
నావధూటిని విప్రనారాయణుండు
తమకమునఁ జూచి మమత చిత్తమునఁ బెనఁగ
నపుడు తానును వెనువెంట నరుగఁదలఁచి. 2

✓సీ. శ్రీవిభుఁ డవధరించిన † గండవడములు తిరుమణిపెట్టియ ‡ విరులగరిడి
కౌపీనముల నోలిగట్టినదండంబు గావివేష్టువ యుత్తరీకళవసంబు
సురచిర(ంబగు) నూర్ధ్వచూర్ణకరండంబు జలకమండలువును దులసిపేరు
నధ్వఖేదాపహం బైనదవిత్రంబు పుస్తకంబులు కుశప్రోత బ్రుసియు

గీ. మఱియు దొరకినగొడ్డలి మచ్చుకత్తి, సలగపాఱయు మొదలుగాఁ గలిగినట్టి
సాధనంబు లి వెక్కడిసడి యటంచుఁ, బలుతెఱంగుల నల్లటు పాఱవైచి. 3

✓మ. నలినాక్షీమణివెంబడిన్ సురటియున్ బంగారుభృంగారువున్
జిలుగుంబావడయున్ విభూషణములుం జీనాంబరంబుల్ సరం
బులు కర్పూరకరండముల్ పరిమళంబుల్ గందపుంగప్పవా
వలునుం గావట నించుకొంచుఁ జనియెన్ వాచంయమస్వామియున్. 4

క. ఈపగిది నతఁడు గునగున, గోపన వెనువెంట నరిగెఁ గొంకక కామాం
ధోఽపి నపశ్యతి యనిమెడి, యాపలుకులు పలుక నిశ్చితార్థము గాదే? 5

గీ. వారిరుహనేత్ర తనయీడువారిలోనఁ, బంత మీఁడేటె ననుచును సంతసించి
త్రోవ నమ్మాని నటువలెఁ దోడితెచ్చె, నటువలెనె తెచ్చి యక్కచెంగటనునిచె.

క. ఇట్టాఁగద నీచూచిన, యట్టిమహాయోగి యీతఁ డౌఁగద మును నేఁ
[illegible] 7

ఉ. అప్పుడు దేవదేవిని దదగ్రజ గన్గొని మానివంకయుం
దప్పకచూచి నివ్వెఱఁగు నానయు సంభ్రమమున్ మనంబులో
నుప్పతిలంగ నోచెలియ! యోవికచోత్పలపత్రనేత్ర! నీ
కెప్పొలఁతుల్ దలంపఁ బ్రతి యెవ్వరు! నిన్ను నుతింపశక్యమే! 8

క. చక్కఁదనంబులు లేవో? చొక్కపుసరసతలు లేవొ? సుదతుల్ లేరో?
నిక్క మిటువంటి చిత్రము, లెక్కడనుం జూచి యెఱుఁగ నేఁ దరలాక్షీ. 9

క. ఓకన్నె! యింతజాణవు, గాకున్నను రాజులెల్ల గారవమొప్పన్
నీకుం గైవస మగుదురొ, యీకడ నీరానియీవు లిత్తురొ? చెపుమా. 10

సీ. నెఱవాది నని వచ్చి నీకుఱంగట నిల్చి యేచెలి వీణవాయింప నేర్చు?
భరతశాస్త్రక్రియాప్రౌఢిచే నేకాంత నీకడఁ జక్కఁగా నిలువనేర్చు?
సంగనాగమరహస్యము లెఱుంగుదు నని యెవ్వతె యెదుట వాక్రువ్వనేర్చు?
లావణ్యరేఖావిలాససంపద మేటి నని యేవధూటి నిన్నెనయనేర్చు?
గీ. అఖిలగుణగణసంపన్న వైననీదు, తెఱఁగు సకలంబు నెఱిఁగియు నెఱుఁగలేక
ముదిత! నీతోడ నేను బన్నిదము చఱచి, యోడితిని నీకు నిఁక మాటలున్నవేల?

గీ. అనుచుఁ గౌఁగిటఁ గదియించి యగ్రజాత
చెలియలిని నిట్లు మూఁడుమెచ్చులును మెచ్చె
దేవదేవియు వివిధసంభావనముల
వారభామిను లెంతయు గారవింప. 12

క. నయగారపుఁదమిఁ గపట, ప్రియముల మెఱమెచ్చుఁబల్కరింతను మిథ్యా
చయములను బైపచారపు, నయమున మునిఁగూడి కొన్నినాళ్లు రమింపన్. 13

క. భూదేవుఁడు దా నేమిట, బూదారియు నొక్కకాసుఁ బొరయించుటయున్
లే దఁట సకలము నడపిన, యాదొరగతి సంచరించునఁట యిది తగవే? 14

గీ. అనివిచారంబు తనకు నింతైనలేక, సుగుడితన మనుమా నెల్ల సున్నసేసి
యన్నిటికిఁ దానె చనవరి యగుచుఁ దిరుగ, నావిధము నెల్లఁ గడు దేవదేవి రోసి.

సీ. కన్నులల్లార్చి రొక్కారొక్కములు మాళ్ల వరుసగా గడియించువారిఁ జూచి
కట్టడ కిసుమంత కడమైన వేఱొక్కవైపులఁ జనఁ జూచువారిఁ జూచి

గీ. విటుల మఱియును వంచించు విధముఁ జూచి
యమ్మునీంద్రుండు కడుఁ బేద యగుటఁ జూచి
తల్లి వేసారికొనెడుచందంబుఁ జూచి
సఖులు ముడుగుల్లఁబోయెడుసరణిఁ జూచి. 16

క. ఈయునికి వారకాంతకు, నాయమె యిది యూఁడుతోడును నాఁటికి నాయం
బాయె నిఁకం గలకాలము, పాయక యత్తపసిఁగొడవఁ బడఁగాఁగలదే. 17

క. అపకీర్తి గాక యుండఁగ, నెపుడును నే మెలఁగుకరణినే మెలఁగుచు నీ
తపసిని నిలువెడలింపఁగ, నుపమూహింపంగ లే దొకో! యనునంతన్. 18

— * వేశ్యామాత విప్రనారాయణుని వెడలఁగొట్టుట. * —

సీ. గమకించుకీలుగుజ్జీముపదంబులరీతి నున్న దంతంబు లుజ్జూఁత లూఁగ
వక్షోజములు జాఱి వ్రాలిపో మీఁగాళ్ల కడదాఁక దూఱుదుంకంబు లాడఁ
బలుకరించినను జెంతల జేర రాకుండ వాతుంపురులు చిత్తవాన గురియ
గుజ్జుగు జ్జని కొల్లుకొల్లున దగ్గుచోఁ దవిలిన చెవులు చిందర్లువోవ
గీ. బుజముపై నొక్కరోఁకలి పూనిపట్టి, గదరుకొనుచును గసరుచుఁ బెదవు లదరఁ
గొదవ లెన్నుచుఁ దాఁగన్నకూఁతు రున్న, తావునకు వచ్చె నల దేవదేవితల్లి. 19

క. ఇటువలెఁ జేరంజని య, వ్విటకంటకి కూఁతు నదరవేయుచుఁ బట్టీ!
యిటువంటివెట్టిదానవు, కటకట! తగవగునె వీనికడ వసియింపన్? 20

మ. కొలఁదుల్ మీఱినసంపదల్ గలభుజంగుల్ వీట లేరో! వదా
న్యులుగారో! వలవంతలం గలఁగి నిన్నుం గోరి రారో! నవో
త్పలపత్రేక్షణ! వీనిమాయలకు బందా గాక నీయీడుభా
మలలో వన్నెయు వాసియుం గలిగి యమ్మా! సొమ్ముపార్జింపవే. 21

✓ చ. ప్రతి మఱిలేని లేఁగొమిరెప్రాయపునాఁడె విలాసవైఖరిన్
మితిగడవం బదార్థము దమిం గడియించుట నీతిగాక యీ
తతి చని పిమ్మటన్ ముదిమి దారసమైన మ జేటిసుద్దులే
గతజలసేతుబంధములు గావె ధనార్జనపుంబ్రసంగముల్? 22

✓ చ. నెటికలు దీసి యిచ్చకము నేర్చి ప్రసంగము దీసి యప్పట
ప్పటికి నుతించి మాటలను బందిరివెట్టి సటల్ ఘటించి ము

వ. అని యవ్విటకంటకి యివ్విధంబునం గూరిమిపట్టిఁ గిట్టి దిసంతులు గొట్టి కట్టి
దుటం గంబంబుమఱుంగునం గదలమెదల వెఱచియున్న యమ్మహానుభావుం
జేవెలుంగునం గనుంగొని నెన్నడుమం జీర జాఱఁ జుట్టుకొని కొంకిబికిమొకం
బునఁ జికిబికివెంట్రుకలు జుంజుఱుఁగొప్పునం జెదరి యుప్పరం బెగయ రోఁ
జుచు నడుగులు దడఁబడం బడఁబోవుచుఁ గదలి యదలించి విదలించి వైచుచుఁ
జేరం జని—— 24

ఉ. ఓరి యుటంకి! యీవికసితోత్పలగంధిని మారునింటిసిం
గారపుఁబూజవారువముఁ గారుమెఱుంగులలోని తేట నా
కూరిమిపట్టి నిట్టినసగూఁటితనంబున బేలువెట్టి తొ
రార! గణింప నన్ను వినవా? మఱి యుప్పరిలోనితక్కరిన్. 25

క.. ఇలుసొచ్చి వెడలనేరవు, సలయుచు నేనాఁటిచుట్టమవురా మోరీ
ములుచ! యిటునాగృహంబునఁ, గలిగినసొమ్మెల్ల గుల్లగట్టి తినంగన్? 26

ఉ. ఎన్నఁడుఁ గాసు వీసమొక టిచ్చినవాఁడవుగావు వీట నీ
వన్నియకోడెకాండ్రు తగవారవధూటులకై యొసంగునా
చిన్నెలు నీవు చూచియు నిసీ! తలవంపఁగ నేర వన్నిటం
బిన్నతనంబు దాల్చితివి పెద్దగ నిన్నిఁక నాడనేటికిన్? 27

సీ. కడుబట్టతలల మోకాళ్లను ముడివెట్ట నేనేర్తు మఱియును నేనెనేర్తుఁ
గోటికిఁ బడగెత్తి టాటాలుగుణియింప నేనేర్తు మఱియును నేనెనేర్తుఁ
గొలిచి మింటికి నేలకును సూత్రపట్టంగ నేనేర్తు మఱియును నేనెనేర్తుఁ
బుడమిలో వట్టియా బూమెలుసేయంగ నేనేర్తు మఱియును నేనెనేర్తుఁ
గీ. దవిలి యిలువిద్య తక్కడితనము నాది
కపట మేనిచ్చువారికిఁగాని దొరక
దహహా! ననుఁ గన్నుఁ బ్రామినయట్టి గడుస!
యుండుదువుగాని యింక నోరోరి! యనుచు. 29

క. మెడఁబట్టి వెడలద్రొబ్బినఁ, గడు నతఁ డీడిగిలఁబడఁగఁ గ్రమ్మఱఁ దపసిం
బుడిసిటిపట్టుగఁబట్టుచు, వడి నొకజరఠయును దాను వాకిట వైచెన్. 30

[illegible]

క. జనని గయాళితనంబును, మునిపతికిం గలుగుతమకమును గులధర్మం
బునఁ గినుక దనకు సమ్మతి, యనుగా నలదేవిదేవి యూరక యుండెన్. 31

చ. అలధరణీసురేశ్వరుఁడు నవ్విటకంటకిచేతఁ బెక్కుభం
గుల నిటమాటలం బడి దిగుల్ దుదిఁ దోఁపఁగ దేవదేవిపై
గలవలవంత యేమఱ కొకానొకచోటికిఁ బోనెఱుంగ క
మ్మెలఁతగృహంబుపంచఁ దినెమీఁదను రంగపతిం దలంచుచున్. 32

క. ఒకచోట నొదిఁగె నమ్ముని, మకరాంకశరానువిద్ధమానసుఁ డగుచున్
ల... యపుడు తపనుఁడు, చకచకరుచితోడ నపరజలధిం గ్రుంకెన్. 33

ఉ. అంతటరంగశాయి వివిధావసరాన్నము లారగింపుచు
న్నంత నవీనగానకలనానటనశ్రవణావలోకనా
నంతరవేళ సేవకుల నందఱఁ బంచి మణీమనోజ్ఞశు
ద్ధాంతనికేతనంబున రహస్యవినోదవిహారహారియై. 34

సీ. భుజగేంద్రుఁడుపధానముగనునొయ్యననొక్కహస్తంబుతలక్రిందనందమొందఁ
జక్కఁగాఁ గటిమీఁదఁ జాఁచినడాకేలు పద్మానుబంధసంపదలు దెలుప
జలదంబుపైఁ గ్రొత్తతళుకిచ్చుసాంధ్యరాగము శేవఁ బీతాంబరము చెలంగఁ
జాయకుంకుమదట్టిఁ జక్కఁజెక్కినవంకి చెలువువిలాసంబు జిగి దొలంక
గీ. నిండువేడుకఁ బాలమున్నీటిసుతయుఁ, బంటవలఁతియు నీళయుఁ భక్తితోడ
నడుగుఁదమ్ముల నొత్తఁగ నతులసౌఖ్య, లీల నారంగపతి పవ్వళించియుండె 35

క పనిలేనిపని ముఖాంబుజ, మునకుం జెన్నగ్గలింప ముసిముసి నగినన్
వనరుహగేహిని విభునిం, గనుఁగొని యిట్లనియె నర్మగర్భముగాఁగన్. 36

చ. మమతఁ బితామహుల్ భువనమాన్యునిఁ గన్నపురాణపూరుషో
త్తమ! నునుమించుఁజెక్కుల సుధారుచి పర్వఁగ నిర్నిమిత్త మీ
క్రమమున లేఁతనవ్వుఁజిలుకం బని యెయ్యది? యేవధూటిపైఁ
దమిఁగను వేసితితో ... ... నీ కిపు డాప్రసంగముల్. 37

క. రంగద్విలాసకుబ్జా, లింగనతోషితమదీయలీలాసేవా
సాంగత్యవచనరచనల, భంగుల నేమైనఁ గోదవపడెనో? యుపేంద్రా! 38

క. ఓలలనామణి! నాపై, నీలాగున సంశయింప నేటికి నస్మ
ల్లీలాదరహాసాగమ, మూలం బామూలచూడముగ నెఱిఁగింతున్. 40

ఉ. తోయరుహప్రభూతకులదుగ్ధపయోధివిధుండు విప్రనా
రాయణనామధేయుఁడు మహాత్మవిధేయుఁడు యోగమార్గధౌ
రేయుఁడు పొల్చు సద్గుణగరిష్ఠుఁడు మచ్చరణారవిందసే
వాయతబుద్ధియై యహరహంబును బువ్వులతోఁట సేయుచున్. 41

ఉ. ఆమహితాత్ముఁ డొక్కవెలయాలికి మిక్కిలి తాను గూర్చువాఁ
డై మమతన్ మెలంగుచు నొకప్పుడు నేమియు నీయకున్నచో
గామిడి దానితల్లి విటకంటకి యిల్వెడలింప వంతచే
భామినియింటిపంచ బహుభంగులఁ జింతిలుచుండ నవ్వితిన్. 42

క. నావుడు నిందిర దేవా! దేవరపదభక్తుఁ డిట్లు దీనతఁ బొందం
గా వెస నతనిం గావం, గావలదే యింత(దనుక) గడచినపనియున్. 43

సీ. పాఱుఁడ నని పట్టపగలు నట్టేటిలోఁ బలువచేతలకుఁ బాల్పడినవాని
విదితంబుగ విచిత్రవీర్యుని రాణివాసములకు సడ్డి దెచ్చి చనినవానిఁ
బుణ్యతీర్థము లాడఁబోయి యులూచి యన్యక్ష్యకాపత్యంబు గన్నవాని
మోహినిపై మోహమునఁ బెక్కుదివసముల్ దన్నుఁ దానెఱుఁగక యున్నవాని
గీ. దయను రక్షించి భక్తవాత్సల్యమహిమ, దనర మీఱిరట దివ్యచిత్తంబునందు
నవధరింపఁగఁ ద(గదె)? మహానుభావ! జీవితేశ్వర! యిట్లుపేక్షింపఁదగునె? 44

క. కేవలమూఢులఁ బొరసిన, కైవడిఁ జింతాభయాదికంబులు వారయం
గా వచ్చునె జగదీశ్వర! తావకదాసానుదాసదాసుల కైనన్. 45

ఉ. ఏతటినైన నిన్ను భజియించిననిత్యుల లోఁదలచినం
బాతకముల్ దరింపని ప్రపన్నులు నెవ్వగ లుజ్జగించి వి
ఖ్యాతులు గానిభక్తులు నిజాధిపతిత్వము దాము పూని నీ
చేతఁ దగం బనిం గొననిసేవకులుం గలరే జనార్దనా! 46

ఉ. కావున నమ్మహీసురశిఖామణి దుర్దశమాన్పి యింతటం
గావఁగదయ్య నామనవిగైకొని నీవు దయాపరుండవై
నా విని రంగశాయి వదనంబున సేనగ

క. శతపత్రపత్రలోచన! యతఁడు మహాయోగి మామకాద్భుతమాయా
గతి నట్లున్నాఁ డెంతయు, నితరులవలె నతనిఁ బోరయునే మోహాదుల్? 48

సీ. నిక్కఁ జూడఁగఁ గల్గనే యంబరీషుని దూర్వాసుఁ డొనరించు దుర్నయములు?
పై చేయఁ గలిగనే ప్రహ్లాదుని హిరణ్యకశిపుచే నగునవగడపుఁబనులు?
పోరయఁ గల్గెనె పాండుపుత్రులసతి దుస్ససేనుండు సభను జేసినకొలంత?
కారింపఁగల్గనే గజరాజు నిర్వక్రనక్రభీకరవిక్రమక్రమంబు?

గీ. వీరు వారన నేటికి? వినవె నాదు, భక్తకోటిని హరిహయబ్రహ్మలైన
ధిక్కరింపఁగ శక్తులో? చక్క నెదుట, నిలువనైనను శక్తులో? తలిరుఁబోఁడి! 49

ఉ. ఆపద లొంద వచ్చునొ? భయంబులు చేరఁగ వచ్చునో? మన
స్తాపము డాయ వచ్చునొ? విచారము చెంతల నుండ వచ్చునో?
పాపము లాచరింప మతి పైకొన వచ్చునొ? మామకీనసే
వాపరతంత్రచిత్తు లగువారిని నీలవినీలకుంతలా! 50

క. కలవే యిహపరసుఖముల్? దలఁపఁగ మద్భక్తివిరహితము లగుయజ్ఞా
దులయందు నెందునైనను, జలజానన! నేల విడిచి సాదన గలదే? 51

క. మన్న్యస్తాత్మకులై తగు, నన్యస్తుతిరహితు లున్నతాఖిలలోకా
ధ్వన్యుల్ శతశతమన్యుల్, ధన్యుల్ గతమన్యు లమరతాపసమాన్యుల్. 52

మ. హరిణీలోచన! యట్లుగావున మదీయం బైన లీలార్థ మై
ధరణీదేవకులావతంస మనురక్త స్వాంతుఁడుంబోలె నీ
కరణిన్ వర్తిలు నేతదాచరితమత్కైంకర్యపూజానమ
స్కరణధ్యానఫలంబు లెన్నఁ దరమే చర్చింపఁగా నేరికిన్? 53

వ. అయినను దగువిధంబుల నీవునుం జెప్పెదవుం గనుక కరుణాతరంగితావలోక
నంబులం గటాక్షించి రక్షింపఁ దగు నని యరవిందమందిరకుఁ దెలిపి పురో
భాగనిక్షిప్తంబును విభీషణదత్తంబును నానారత్నఖచితంబును నుచితోప
చారయోగ్యంబునుం బర్యంతవ్యాప్తనైగనిగ్యంబును నగుకనకపాత్రంబు గై
కొని— 54

క. డం బలరఁగ నొకవటువై, శంబరరిపుజనకుఁ డైనసఫలత నర్థి
త్వం బని బలి నడుగుట హ్రాద,యంబునఁ గడు రోసి దాత యయ్యె ననంగన్.

— * రంగపతి దేవదేవికి బంగరుగిన్నె యిచ్చుట. * —

జేయఁ దలంచి యెంచి సరసీరుహనాభుఁడు నేకయామికా
త్యాయతభీకరార్భటి నిజావసథం బటు నిర్గమించుచున్. 56

క. చిటు కనక మాఁటుమడఁగిన, పుటభేదనవీథి నరసి పొలఁతుకతలవా
కిటికడ నోవిటకంటకి!, విటకంటకి! తలుపు తీయవే యని పలుకన్. 57

క. ఆపలుకు తా వెడల్చిన, తాపసిపలు కనుచు లంజతల్లియుఁ గోపో
ద్దీపిత యై యిఁక నాచే, నీపరి పెట్లఁ బడ కరుగునే వీఁ డనుచున్. 58

పంచచామరము. ఇసీ యిసీ! మొగంబు సూడ కిల్లు వెల్వరించినన్
వెస న్విసింగి పోవు సిగ్గు వీసమంత లేదు నీ
దెసం బసల్ ఘటించె దేర! త్రిమ్మరీ! మ ఱిట్లు వ
చ్చి సారెసారె నన్నుఁ గెర్లఁజేయరాక పొ మ్మిఁకన్. 59

క. కాదేని చేతిరోఁకటి, వాదులు వారించి లెస్స వడ్డించినచో
నీదిక్కున నీకెవ్వరు, రా దిక్కని పల్క నవ్వి యతఁ డిట్లనియెన్. 60

క. †ఓ ముదియ! నీవు గొట్టిన, నే మగు నెవ్వారికైన నీరోఁకటిచేఁ
దాముసు వడికెద ననఁదగు, సాములు మాయంతకులము చాలరె చెపుమా.

సీ. వింతవాఁడను గాను విటకంటకీ! విప్రనారాయణుం డంపినాఁడు నన్నుఁ
దాళుకో మ్మొకకొంతతడవు నానామధేయము *రంగరా జని యంద్రు జనులు
తత్ప్రియశిష్యుండ ధగధగద్యుతులచేఁ గడుమెఱుంగారు బంగారుగిన్నె
తెచ్చినాఁడను నీకు నిచ్చి ర మ్మనఁగను గైకొను మిది యనర్ఘంబు సుమ్ము

గీ. పలుకు తెలియంగ వినుముసొమ్ములకు నేమి, వలసినవి యెల్ల నగుఁగు సువర్ణపాత్ర
మాత్రమనియుండవలదునీమనసులోన,గడియసడలించుతల్పుమొక్కరముదిగిచి

క. అనుమాట లోను వెలిగా, మొనసినపేరాస వారముఖ్య యు మఱి త
జ్జననియు నొండొరుఁ గడవం, జని దిగ్గనఁ దల్పు దీసి సంభ్రమ మొదవన్.

చ. వినయము సేయుశేవను రవి(ప్రతి)బింబము వోలె నప్పు డ
య్యనఘుని కేలుఁగెంజిరుటాకునఁ బొల్చుపసిండిగిన్నె గ్ర
క్కున ముదిచెంచడంబు గయికొన్నది యై కుహనావటూత్తముం
దనయవరోధమందిరమునం దగునైందవర్నతవేదికన్. 64

గీ. ఉనిచి కడుగారవంబున ననఘుచరిత

* నరమరలు లేక మీయుపాధ్యాయువలెను
నడపుకొనువార లెవ్వ రున్నారు గనుక. 65

క. నన్నెప్పుడు పొడగన్నం, గన్నులఁ గప్పుకొనుఁ బ్రియము గయికొను నామా
టన్న జవదాఁటఁ డతఁడీ, కన్నియఁ దనప్రాణపదముగా భావించున్. 66

సీ. అదలించి యే మించనాడిన నెంత లే దను గాని మాఱుమా టాడరాఁడు
నెమ్మిమై మెలఁగంగ నేర్చుఁ గన్నుల మ్రొక్కు మనసున దీవించు మతముదోఁప
నొకనాఁటికంటె వే ఱొకనాఁడు లాలించు నొకటఁ గా దన్నిట నుచితగతుల
నలవారు వీరలవలె జూటుతనము లే దోడ కెఱింగినవాఁడు గాఁడు

గీ. తాను మా దేవ దేవియుఁ దమకములను, గరగరికలందు నొక్కరొక్కరికిఁ దొరసి
జోడువాయక మెలఁగంగఁ జూచునప్పు, డనఘ! సంతోష మాత్మ నింతంత గాదు.

క. ఈనటనల మేమును మీ, మౌనియు నిన్నాళ్లు గూడిమాడి మెలంగన్
నానోటను † బుట్టునె సని, యేనెఱుఁగక బేలనే మహీసురముఖ్యా! 68

వ. గృహకృత్యప్రసంగంబులఁ గొంత యీపడుచుపై నడిచిపడుచుఁ గసరుకొ
న్నం జూచి (తన్నా)డిన చందంబు దోఁచినం గాఁబోలు న య్యభిమాన
శీలుండు నిజస్వరూపస్వభావంబు లెఱుఁగనివారికిం బంపిన తెఱంగునం గనక
పాత్రం బిమ్మహానిశీథినీసమయంబున మిమ్ముఁ గనుబడ(లింప)మీచేతఁ బెట్టి
పంపిన వాఁ డయ్యె. ఈయనుచితప్రయోజనంబు లెల్లఁ బరులయెడం గాక
మాయెడాటంబునం దగవు లగునే యని వెండియు. 69

క. నావలని నేర్పు నేరమి, దేవరవలె నున్న మీకుఁ దేటపడంగా
నే వినిపింపక మఱి యిం, కే వారికి విన్నవింతు నిద్ధచరిత్రా! 70

మ. తనకుం గూర్చువధూమణుల్ చనవుచేతన్ మందిమేలంబువం
కను వేసారియు నవ్వులాటలకుఁ బల్కం బల్కువాక్యంబు లె
ల్లను నిక్కంబులుగాఁ దలంచి తగ దల్లన్నిర్నిమిత్తంబు ము
క్కునమే యుండుఁ గదా మునీశ్వరులకుం గోపంబు సాటోపమై. 71

ఉ. ఏనటు చిట్టు ముట్టనుచు నించుక కోపము తాళలేమి నా
పై నొకలాగునం గిటుకు పట్టిన దోసము గాదు దానునుం
దానును నేఁటిదాఁక మమతం దగ నర్మిలిఁ గూడి యున్నవా
[illegible]

క. గుఱిచేసి గిన్నెఁ బంపిన, తఱువాతను మల్లి పంపఁ దగ దంపినచో
మఱి నిన్నుఁ గొదవసేసిన, తెఱఁగగుఁ గెలవులును మీమదిం గనునెడయున్. 73

క. తనసొమ్ము గాదె మాకల, ధన మెల్లను నేఁట నేమి తా మది నీక ము
న్వెనుకలకు మమ్ము నెట్లున్, మనుపుం దాఁ గాక మాకు మఱియుం గలదే. 74

క. విను మే నటువలె దూఱితి, నని నీమునితోడ మఱవ కనుమీ యని యా
చెనఁటి తనముద్దుఁగూఁతుం, గను గీఁటిన నదియు వగపు గదిరినశేవన్.

మ, తనసింగారపుఁ జెక్కుటద్దములమీఁదం జాఱుకన్నీరు కే
లినఖాగ్రంబులఁ బాఱమీటుచును దల్లి న్నూర్లనుగ్గించి మో
మునకుం దైన్యము గొంత తెచ్చికొని డంబుల్ సూపి యవ్విప్రు నొ
య్యన డాయం జని యిట్లు పల్కెను రహస్యాలాపరూపంబునన్. 76

గీ. తా నెఱింగియు నీజాతి గానిదాని, మాట లెల్లను గొండగా మదిఁ దలంచి
యల్లనఘరేయి గిన్నె యి ట్లంపనేల, కుడిచి కూర్చుండి నను బాళిగొలుపనేల.

ఉ. ఆమెలదోఁటలోన సొబ గయ్యెడుపుప్పొడితిన్నెమీఁదఁ, గెం
జాయలఁ బొల్చు లేఁజిగురుశయ్యఁ గెలంకులయందుఁ దుమ్మెదల్
మ్రోయఁగ గోరువంకలను ముంగురు లల్లన దువ్వి దువ్వి న
న్నాయన గారవించిన ప్రియంబులు నామదిఁ బాయ నేర్చునే. 78

క. ఈపాటి తనకు నెప్పుడు, నాపై దయ గలిగినందు(నకునీఁక) నన్నుం
జేపట్టు మనుము కంతుని, తూపుల నగునాదుమనసు*తుందుడు కడఁగున్.

క. ఓయనఘచరిత యిటువలె, నాయనచిత్తంబు వచ్చు నటు వలె వివిధో
పాయములఁ దెలిపి సరగున, నీయెడకుం బంప మీరలే కలవారల్. 80

సీ. అని గారవించి నెయ్యము మీఱఁ బలికినఁ బనివిని యామహాబ్రహ్మచారి
తనలోనఁ దా నవ్వుకొనుచు వెల్వడి వచ్చి తలవాకిటను నిల్చి దండఁ బంచ
తిన్నెపైఁ బవళించి యున్న వాచంయిమముఖ్యునిఁ గనుఁగొని ముసుఁగు దిగిచి
వివరించి చూచి యోవిప్రనారాయణా! యొంటిమై నిచ్చోట నుండనేల

గీ. ప్రియము మీఱంగ విటకంటకియును దేవ
దేవియును మిమ్ముఁ దోడ్కొని తెమ్మటంచు

నన్నుఁ బంపిరి తాము నిం ధ్రాఁక వెఱచి
వచ్చినా రింక సరగఁ బోవలయు మీరు. 81

క. అన విని కల గనఁ బోలుదు, నని దిగ్గన లేచి చూచె నప్పుడు కృష్ణా
జినదండకమండలుశో,భనములు గల మధురవచనపటువున్ వటువున్. 82

వ. చూచి నివ్వెఱుంగుసం బులకితశరీరుం డై యి ట్లనియె. 83

క. ఈలీల మదనవిశిఖ, జ్వాలలఁ బడకుండఁ గావ వగచినకరుణా
శాలివి నీ వెవ్వరు నా, పా లింటను గల్గు రంగపతివో తండ్రీ! 84

క. కనికరముతోడ నిటువలెఁ, బనివడి నెమ్మోము సఱచి పఱపసఁ గానీ
కనరానికటికిచీఁకటి, యనక ననుం గానవచ్చునా యొరుఁ డై నన్! 85

మ. అని సంతోషితచిత్తుఁ డై బహువిధవ్యాపారమాధుర్యలీ
ల నుతింపం దనపాణిపల్లవము కై లా గిచ్చి యమ్మానిఁ ద
ద్ఘనగేహప్రతిహారిగేహాళిఁ జొరంగాఁ బంపి తా నాత్మర
మ్యనిశాంతంబున నుండె రంగపతి పద్మాదిప్రియాసక్తుఁ డై. 86

— * విప్రనారాయణుఁడు మరల వేశ్యయిల్లుసొచ్చుట. * —

గీ. అంత నిక్కడ మానికులాగ్రగణ్యుఁ, డావటూత్తముఁ డటు సాగ నంపి చనినఁ
దొలుతమాటలుపడిపుల్లసిలినవాఁడు, గనుకకొంకుచుఁదనయాత్మగతమునందు.

ఉ. కల్లరి బేరజంబు విటకంటకి మిక్కిలి తత్తనూజయుం
దల్లి నతిక్రమించినను దాను వహించికొనంగఁ జాల ద
ట్లల్లనఁ జేరఁదీసి యిపు డాచెడు గెక్కడ మొక్కపాటు దే
నుల్లమునం దలంచిన దొకో యని పో నటు దేవదేవియున్. 88

ఉ. వెన్నెలబైట నొక్కమణివేదికమీఁద మిటారి తేటవా
ల్గన్నులకన్నియ ల్కెలఁకులన్ భజియింపఁగఁ దానమానసం
పన్ననవీనగానరసమాధురి వీనులవిందు సేయఁగాఁ
గిన్నెర మీటుచుండి పరికించుచు మానికులావతంసమున్. 89

చ. గరువము మీఱఁ జూచి గజగామిని దిగ్గన లేచి చేతికి
న్నర చెలిచేతి కిచ్చి రశనామణి కింకిణికానినాదనూ
[illegible]

క. వేదండయాన తా నపుడు, కోదండను బోలుచు మణిగృహాంతరమునకుం
గైదండ యిచ్చి సుమనః, కోదండసమానుఁ దోడుకొని చని కడఁకన్. 91

క. అక్కడఁ దగఁ గుందనపుం, జెక్కడములఁ జాల నుల్లసిల్లుచు మిగులం
జొక్క మగుచున్న (రత్నపు), మొక్కలిపై మానిచంద్రముని నుంచి తగన్. 92

క. అంబుజముఖి బంగారపుఁ, దంబుగ పన్నీట నపుడు దమ్ములు గడిగెం
బంబిన నిగ్గులవెన్నెల, డంబు వి(డంబించుపావడం) దడియొత్తెన్. 93

గీ. మేనఁగలపంబుఁ గపువింతగా నలంది, గొనబుమీఱంగఁ దావిక్రొన్ననలుదుఱిమి
సన్నవలిపెంపువలె వాటు సవదరించి, కప్పురము నించి పచ్చిబాగా లొసంగి. 94

సీ. సకినెలపట్టెమంచము మించుపఱుపును గెంబట్టు బటువులు గిండి జీని
పావడ బంగారుపావలు కాళంజి కురువేరు పన్నీరు గోఱజంబు
గోవజవ్వాది కుంకుమ గంధసారంబు పునుఁగు కస్తూరి కప్పురము చాఁదు
జాలవల్లిక పుష్పతాళవృంతము నపరంజిగద్దియ **హు**రుమంజిసురటి

గీ. యాదియగునట్టి వస్తువు లగురుధూప, ధూపితంబు వితానబంధురము సాల
భంజికాకీరదీపికాపరివృతంబు, భరితపారావతము నైన భవనమందు. 95

క. తరుణి రమించెను నత్తఱిఁ, బరిపరివిధములను వింతబాగుల హేలా
పరివర్ధితమోహరసా, చరితపునఃపునరనంగసంగరకేళిన్. 96

క. ఈలాగున రతికేళిన్, దేలి పరిశ్రాంతిఁ బొంది నిద్రించిరి యా
లీలావతియుఁ దపోధన, శాలియు నంతం బ్రభాతసమయం బయ్యెన్. 97

ఉ. సమ్మదలీలఁ బంకరుహసద్మహజారములం గొలంకులం
గ్రమ్ముమిళిందమాగధులగానము మించెను రంగశాయిగే
హమ్మున బోరున న్మొరసె నప్పు డవార్మ్యసుఖసూచకంబులై
యిమ్ముల శంఖదుందుభిసమీహితమంజులవాద్యఘోషముల్. 98

సీ. శ్రీరంగరంగసంస్కృతసార్వజల్పాకసద్యోవినిద్రపంజరశుకంబు
సగ్రత్రికోణీసమానీతపునరుక్తి ... ... నఖముఖ విహర్ధేనుకంబు
వివిధహేమకవాటవిఘటనావసరాయనాన్వేషబహిరుద్యదరుణభంబు
మలయభూధరమరుచ్చలితనానాగోపురాద్రిస్థలీవైజయంతికంబు

గీ. మాగధానూనజేగీయమానగాన, రససమాకర్ణనోత్సుకప్రమదసమద

శా. ప్రౌఢస్వైరభుజప్రతాపరుచిదీప్తవ్యాప్తపర్యంతయు
గ్గాఢారణ్యమహీమతంగజఘటాగమ్యస్థలస్థాయి ఘుం
టాఢాంకారవిమోహితాహితచమూనానామృగాఖేటధీ
రూఢోత్సాహ ! కదాచిదప్రతిహతక్రోధప్రసాదోదయా ! 100

క. బబ్బరబాహాంక రమా, బిబ్బోకవతీనిశాంక బృందారకధు.
న్యబ్బంధుకీర్తిరచితక, కుబ్బాలాకుచపటీర ! గుణగంభీరా ! 101

మాలిని. సరసిజదళచక్షుశ్చక్రవాకస్తనద్వ
య్యురుపులిననితంబప్రోల్లసజ్జహ్నుకన్యా
ఖరకిరణతనూజాగాఢసాపత్న్యదోష
త్వరితశరధిగచ్ఛద్దానధారాధునీకా ! * 102

గద్య. ఇది శ్రీశంకరస్వామిసంయమీశ్వరచరణసరోరుహధ్యానానందసౌందర్యధుర్య
ప్రబంధపరమేశ్వరవంశపవిత్ర లింగనమనీషిపుత్త్ర శ్రీకాళహస్తీశ్వర దయా
సహాయ చెదల్వాడ మల్లయనామధేయప్రణీతం బైనవిప్రనారాయణచరిత్రం
బనుమహాప్రబంధంబునం జతుర్థాశ్వాసము.

శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్ర భాషానిలయము,
విభాగము ......ప్రబంధములు......
విభాగ సంఖ్య ......మ:6......

శ్రీరస్తు.

విప్రనారాయణచరిత్రము.

పంచమాశ్వాసము.

క. శ్రీమహితమహాకాళీ, నామకగృహదేవతాభినవకరుణాల
బ్ధామితవైభవ మానవ, తీమన్మథ మాకరాజుతిమ్మనృపాలా! 1

గీ. అవధరింపు ప్రభాత మిట్లరుగుదేర, నంత కట మున్న మేల్కని యహిశయాను
నర్చనము సేయుటకు వేళ యయ్యె ననుచు, నతిరయంబున సహ్యకన్యకకు నరిగి.

వ. సముచితకరణీయంబులు దీర్చి వైష్ణవలక్ష్యమాణుండును గుండమండపవిధాన
రథోత్సవ ధ్వజోత్సవ మాసోత్సవ ప్రతిష్ఠాప్రమదవ దిందిరాయమాన మురదమ
నుండును గరకుంచితావలంబి యగునంబి చనుదెంచి రంగేశ్వరదర్శనాభిలా
షంబుల బహిర్ద్వారప్రదేశంబుల నందంద క్రందుకొని యున్న తైర్థికుల ప్రసా
దావలోకనంబులఁ గటాక్షించి యొండొండ తలుపుల గడియలు సడలించి య
భ్యంతరమందిరంబునకుం జని— 3

క. నాగేంద్రశాయిఁ బేర్కొని, యాగర్భగృహప్రదేశ మారసి చూడన్
రాగిల్లుచును దదగ్రిమ, భాగంబున నున్నకనకపాత్రము లేమిన్. 4

క. నివ్వెఱఁగు భయము మనమున, నివ్వటిలం గడుఁ దలంకి నిన్నటినపురే
యివ్వేలన నున్నగిన్నియ, యెవ్విధమునఁ జనెనొ? తెలియదే మనువాఁడన్. 5

సీ. అని గర్భగృహ మెల్ల నల్లనఁ బరికించి లెస్సగా నంతరా*ళిందమరసి
తిరుమజ్జనంబుబిందెలలోన శోధించి పుష్పకరండకంబులను నెమకి
నిపుణత రంగమండపములో నారసి యెలమి నుగ్రాణపుటింట్లఁ జూచి
పటపల్లిచక్కిఁ దా నటు పరామరిసించి యందులందుల సందు గొందు లరసి

గీ. అడుగఁదగువారి నెల్లను నడిగిమఱియు, వెదకఁ దగుతావు లెల్లను వెదకి యతఁడు
గిన్నె గానక యత్యంత ఖిన్నుఁ డగుచు, సరభసంబుగఁ దోడియర్చకులఁ దాను.

క. ఇదియెల్లను నధ్యకారికి, విదితంబుగఁ దెలుపఁదగునె వెసఁ దెలుపని-చోఁ
దుద నేరమి మనదెస నగు, నది గా కీసాను నగును నుండు గనుండు— 7

క. ఆరంగవిభుని తిరుపం, దేరంబులు తేరుబుట్లు తిన్నియ లలరుం
బేరులు తీర్థపుఁజెంబుల్, తోరము లగుగందవడియలుఁ గని వారల్. 8

వ. అయ్యెడ.

సీ. జియ్య లర్ధాసనాసీనుఁ డై వసియింపఁ బొంతల నాచార్యపురుషుఁ డుండఁ
గెలన సాత్తనివైష్ణవులు ద్రోపు ద్రోపాడ వలన సంకీర్తనపరులు చనఁగఁ
గలగూటుఁ గొక్కవంకను దొలంగుచునుండఁ గొండికాండ్రును గెలంకుల నటింప
సూరెల వేత్రహస్తులు బరాబరిసేయఁ బరిజనంబులు చాల బలసి కొలువ

గీ. గరిమఁ గొలువున్న నయ్యధికారవరుని, దాము దెచ్చిన స్వామిగంధప్రసాద
పరికరం బిచ్చి పొడఁ గని భయము మీఱఁ, జేరి వా రిట్లు విన్నవించిరి కడంగి. 10

గీ. అధిప! యిది యేమి దైవమాయాబలంబొ? గర్భగృహమున నైదుబంగరువు గిన్నె
లుండ నాగిన్నియలలోన నొక్కగొప్ప, గిన్నెఁ గానము తగఁ జిత్తగింపవలయు.

చ. వినుము రమావిభుండు తిరువీసము నిన్నటి రేయి యారగిం
చినతటిఁ గోవెలం గలయశేషపదార్థచయంబు నుండఁగాఁ
గని నలుదిక్కు సూచి తిరుసావుల నైచితి మిందు సందియం
బనఁగ నొకింత లేదు తెలియం దగు దీనికి హేతు వెద్దియో? 12

వ. అని పలికినఁ బ్రత్యుత్తరం బేమేనియు వచియింపం బూని యున్నయధి
కారి నధిక్షేపించి ప్రకటభ్రుకుటీఘటనాదుర్నిరీక్ష్యుం డగుచు నయ్యెడ జియ్య
*భయభ్రాంతులగు నంబులం జూచి యి ట్లనియె. 13

క. పాతకులార! యనర్ఘం, బై తగు నపరంజిగిన్నె హరియించి కడుం
జాతురి మీ రెఱుఁగనిగతి, నీ తెఱఁగునఁ బోయె నందురే యవ్వారిన్? 14

మ. కనియుం గానమిఁ జేసికొన్నను నెఱుంగన్ లేక మా రంగనా
థుని సొమ్మెల్లను బొల్లుగాఁ దిని దినద్రోహంబు వాటించి కై
కొనుటల్ చాలక గిన్నె యెత్తికొని పొంకుల్ పల్కుచున్ మేము గా
మనినం బోవునె? వేళ్లతోఁ జెఱుకు దీ పంచున్ దినం బాడియే. 15

శా. ప్రాకారంబు లలంఘనీయములు తోరంబుల్ కవాటంబు లా
యాకక్ష్యాంతరభూమి యామికు లసంఖ్యాకుల్ గడున్ బీగముల్
వాకిళ్లం బదిలంబు లిట్టి నగ రెవ్వారల్ చోరం జొత్తు రి

గీ. అనిన గజగజ వణఁకుచు నయ్య రంగ, ధాముకోవెల మున్ను తాతలతరంబు
నాఁటనుండియు మాకుఁ గాణాచి గాదె, యెన్ని గుండెలు గలవయ్య యింతపనికి!

క. రంగప్పసామ్ము మేము తి, నంగను సుతుల మయి పుట్టినారము నిజ మై
నం గలదే మావలనను, దొంగతికంబులును వింతద్రోహము లెందుణ్. 18

సీ. విను మేము ప్రాలుమాలిన దీవెసుడి గాక కినిసిన రెంపు గుగ్గిళ్లు గాక
తక్కిన నింత గంధప్రసాదము గాక మన(స్సైననొ)కవడతునుక గాక
యటుమటించినఁ గుంచెఁడంత సాదము గాక కాదేని యొకగుల్లకాసు గాక
దాఁచికొన్నను బలితంపుఁ జింపుడు గాక పిక్కిన నొకపోఁకవక్క గాక

గీ. యగణితానర్ఘమణిధగద్ధగితమహిమ, భాతిరోధాన మృగితాహిపతిశయాన
సన్నిధానప్రతీప మీఁగిన్నె మమ్ము, వంటివారలు గొన నెంతవారలయ్య! 19

క. అనిన యతి ముద్రకర్తం, గనుఁగొని యీ(దొడ్డ)కాంస్యము కడుమంచితనం
బున మనము సొమ్ము దె మ్మని, యనిచినఁ దేనేర్చువారలా? యే మైనన్. 20

మ. మొగమోటంబున నుండఁగాఁ జనదు నంబుల్ దుండగీ లింత కే
పగిది న్వచ్చు సువర్ణపాత్రము గణింప న్వీంద్రచే నాగతిం
దగఁ దెప్పింపక నీవు కన్నడవుచేతం బట్టి ప్రార్థించిన
న్మిగులం గెర్లుదుఁ గాక తాళుకొనఁ జుమ్మీ యన్న భీతాత్ముఁ డై. 21

క. యతివల్లభ! దేవరయా, నతికి న్మాఱాడువాఁడనా! గిన్నియ యే
గతి వేగమె తెప్పించెద, మతి మీ రలుగుదురె? యింతమాత్ర కటంచుణ్. 22

మ. అటు వీక్షించిన నీలికాసెలు వినీలాకారముల్ మేటిదు
ప్పటముల్ కోరసిగల్ పిడెంబులు, ధనుర్బాణంబులుం బాణిసం
ఘటితోద్యల్లగుడంబులుం గలిగి యుగ్రస్ఫూర్తి నారక్షు లు
ద్భటవృత్తిం దనచెంగట న్నిలువ నాతం డత్యహంకారుఁ డై. 23

చ. తలవరులార! రంగపతిధామమునందుఁ బైఁడిగిన్నెమ్రు
చ్చిలినదురాత్ము లీదురితచిత్తులు నంబులు వీరి నందఱ్
సిలుగులఁ బెట్టి వే హదువుసేయుఁడు పొం డని పంప వేగ వా
రలఁ గొనిపోయి తద్భటపరంపర యాఁకనుబెట్టి యుండఁగణ్. 24

కారము జుంజుమ్రై తిరులు గట్టి నెఱులుద్దిన బీఁటవాఱి వి
ప్పారెడుకీలుగంటుఁ బెఱయ న్విటకంటకిదాసి యయ్యెడన్. 25

సీ. జూదంబు లాడెడుచోటికై యరుగుచు గంజాప్రదేశంబుకడకుఁ జనుచుఁ
దనసీడఁ ద్రోవవెంటను జూచికొనుచును బనిలేనిపని పకపకని నగుచు
నెవ్వారిఁ బొడగన్న నెకసక్కె- మాడుచు నంగన ల్గలసి తిట్లాడ వినుచు
మాటిమాటికిని సుమాళించి పాడుచుఁ బులియుచుఁ దనుఁదానె పొగడికొనుచుఁ
గీ. బని యొకటి గల్గి రంగనాథుని గృహంబు, వలని కేతెంచి చంచలవాణి యనెడు
పేరు నిజముగ నట నడ్డపెట్టియున్న, నంబులను జూచి యానిమిత్తంబుఁ దెలియ.

చ. ఒకటఁ గొఱంత లేక హరియూడిగముం దగఁ జేయుచున్నయ
ర్చకులకు నింతదుర్దశలు రాఁ బని యేమని వారి వారల
న్నకలము లెస్సగా నడిగి చంచలవాణి యెఱింగి యింతమా
త్రకు నిటు బాములం బఱతురా గుడికిం దగు లైననంబులన్. 27

క. ఆపసిఁడిగిన్నె యెవ్వరి, చేపడియెనొ వీరి నేల సిలుగులఁ బెట్టం
జూపోపరుగా మీరాయది, యేపాటిది గలదు తెలుపుఁ డింతయు నన్నన్. 28

ఉ. అక్కడ నున్నవార లహహా యని నవ్వి పిసాళితొత్త! నీ
వెక్కడ నింతలేసిపను లెక్కడ పోవుగదంచు నందఱుం
బక్కునఁ దిట్టినం గసరి పల్కెను మీ రిటు సల్పినంతనే
తక్కువ యయ్యెనే కలితనంబును నా దొకమాటవాసియున్. 29

క. ఈలాగున నన్నేటికిఁ, గేలిగొనం బోయి యున్నగిన్నియ తగ మా
యేలికసాని గడించిన, మేలిమిగిన్నియకుఁ దుల్యమే యేమైనన్. 30

వ. అని పలికినం దదీయవచనంబులు విని వెండియుం బదిలపడ నడిగి వారు దానిం దోడ్కొని వారియధికారి సన్నిధానంబునం బెట్టిన నతండు సామవచనంబులం బుజ్జగించియు నదలించియుం గల్గినవిధం బెఱింగింపు మనవుఁడు నదియును వడవడ వడంకుచు ని ట్లనియె; నయ్యా! నిన్న నగరంబు మాఁటుమడంగిన సమయంబున ము న్నెన్నఁడుఁ గన్నతెఱంగువాఁడు గాఁడు వటువేషధారుం డగు నొక్కరుం డింటికి నొంటి మైఁ జనుదెంచి చూడ్కులు మిఱుమిట్లు గొను

వించిన నాగొంటరివెంటఁ దలవరులఁ గూర్చి మీ రిది చూపినజాడ (వేశ్య)
మందిరంబున కరిగి కనకపాత్రం బిచ్చినవానిం బుచ్చుకొన్నదానిం బట్టి తెం
డని పనిచిన—— 31

క. గుడినంబులకును దయతో, నుడుగర లిప్పించి ద్రోహ మొక్కింతయు మీ
యెడ ... ., యిడిగం బేమఱకుఁ డనుచు నొగిఁ దలవరులున్.

క. అందఱుఁ జని విటకంటకి, మందిరమున కరిగి పట్టెమంచమునందున్
గందళితానందంబున, ... సందడించుచునుండన్. 33

క. వసియించి యున్నతపసిం, బొసఁగం దత్పదము లొత్తుపాలఁతిన్ దండన్
మిసమిసల మెఱుఁగుగిన్నియ, వెసఁ గన్గొని వారు రోషవివశాత్మకులై. 34

శా. ఇన్నాళ్లున్ గణికాశిరోమణులలో నెల్లం గడున్ మేటివై
మన్నీ లెల్లరు గారవింపఁగను హేమగ్రామనానార్థసం
పన్నత్వంబున నున్నదాన వని చెప్పన్ విందు మిస్నిస్నిరో!
... ... దొంగసొమ్ములకు నై యెట్లేల ప్రాల్మాలితే? 35

— * తలవరులు బంగరుగిన్నె కనిపెట్టుట. * —

క. నీతి విచారించినచో, జాతులయం దెల్ల విప్రజాతికిఁ బ్రతి లే
దేతటి బాఁపఁడ వయ్యును, నీ తెఱఁగున దొంగిలింప నెట్లొడిఁగితిరా! 36

గీ. అనుచు నలదేవదేవిని నమ్మునీంద్రుఁ, దగువిధంబున రాజపథంబుఁ దరిసి
తోడికొని వచ్చునప్పుడు వాడవాడ, బలసి మూఁకలు మూఁకలై పౌరులెల్ల. 37

ఉ. ఈసరసీరుహాక్షి జన మెల్ల నెఱుంగఁగ నిప్పురంబులో
మూసినముత్తియంబుగతి ముగ్ధ యనంగఁ బ్రసిద్ధిఁ గన్న దా
భూసురవర్యుఁ డెంతటితపోమహిమాఢ్యుఁడొ కాక చూచినం
జేసినపాపముల్ పొలియఁ జేయఁ దొడంగెఁ దదీయతేజముల్. 38

గీ. ఇతఁడు చోరుఁడు గాఁ డని యెంతకైన, నిలువ నాడంగవచ్చు నీనీలవేణి
గోల యగుటయు నిక్కంబ యేల యిట్లు, వచ్చె వీరికి నీయపవాద మిప్పుడు.

సీ. నగరికి నాదాయ మగువేళ యిది యని తగవు మాలిన పనుల్ తడవి రేని
యొంటనివారిపై నోర్వఁ జాలనివారు లేనినేరంబు గల్పించి రేని

క. పదర కధిపతి తెలియంగఁ బాడియగును, గాక యె ద్దినె నవఁ గొంది గట్టుపనికి
నేమనఁగ వచ్చుఁ బ్రజలకు నెల్లయెడలఁ, దల్లి దండ్రియు నేలినాతండు గాఁడె ?
ఉ. యోగవిలాసరేఖ నలువొందెడు నీయనయందు నంగనా
భోగవశాత్ముఁడై నిజతపోమహిమంబులు వీటఁబుచ్చి ల
జ్జాగరిమల్ దొఱంగుటలు చాలక యీతఁడు దొంగకూటికే
లాగునఁ జొచ్చెఁ దాఁ దలపొలంబుల నిల్చునె సాదు రేఁగినన్? 41
వ. అని పౌరులు పలుదెఱఁగులఁ, గొనకొని పలుకంగ వారిఁ గొని రభసమునన్
జని ముద్రకర్త సమ్ముఖ, మునఁ దలవరు లుంచి కేలు మోడ్చిన నతఁడున్. 42
ఉ. ఇంతప్రయోజనం బు తను నేలినయేలిక చోళధారణీ
కాంతునకున్ సవిస్తరముగా వినిపింపక నే నహంక్రియా
వంతుఁడ నై గణించి తగువై పునఁ దీర్ప నతండు విన్న నా
కింతయు మాటవచ్చు నని యెన్నిక నయ్యధికారి గ్రక్కునన్. 43
శా. ఆలీలావతి నత్తపోధనునితో నాగిన్నె చోళక్షమా
పాలాగ్రేసరుసన్నిధి న్నిలుపఁ దత్పర్యాయవార్తల్ గభీ
రాలాపంబుల విన్నవించిన నతం డాశ్చర్యముం బొంది యా
రా ! లెస్సాయెను స్వామిసొమ్ము గొనినారా ! ద్రోహులంచుం గడున్. 44
వ. ప్రౌఢముకినుక యెడ నిడికొని చౌర్య ప్రసంగంబులు సాంగంబుగాఁ దెలియ
వలసి దేవదేవి నాలోకించి— 45
సీ. వనజాక్షుసమ్ముఖంబున నుండుగిన్నియ యువిద ! నీ కెక్కడనుండి వచ్చె ?
నెవ్వరైనను దెచ్చి యిచ్చిరో మఱి నీవె కైకొన్న దానవో ? కనుమొఱంగి
యీ విప్రుఁ డుండెడితావు దా నెక్కడ ? నెన్నాళ్లు కలఁ డితఁ డిటకు వచ్చి
యింతనేరము సేయ నేరీతి మనసొగ్గె ? మేటివస్తువుల నేమిటఁ గొఱంత ?
తే. వివరపుట్టంగ నానుపూర్వియునుగాను, దగ నెఱింగింపు మన మహీధవకులేశుఁ
డానతిచ్చిన విని పంక*జాయతాక్షి, వినయ మెనయంగ నటు వెనువెనుక కరిగి.
ఉ. (తా నె)లదోఁట కేగిన విధంబు మునిం గన్గొన్న చందమున్
వానికిఁ గాఁ గఁ బన్నిదము వై చినమాటయు బేలువెట్టి య
మ్మానిని దోడి తెచ్చిన క్రమంబుఁ దమిన్ మొగమోట మొక్కయిం

శా. ఓరాజన్యభవాన్వయాభరణ! యీయుర్వీసురేంద్రుండు మే
మారీతిన్ వెడలంగ ద్రొబ్బినను లజ్జాక్రాంతుఁడై పైఁడిగి
న్నెరూపంబునఁ దెచ్చెనో యెఱుఁగ నా కిప్పించెఁ దా శిష్యుచే
శ్రీరంగప్పఁడె సాక్షి యింతకు వితర్కింపన్ వివేకోన్నతా! 48

గీ. అనుడు ధరణీశుఁడాతపోధనునిఁ జూచి, వింటివా యోయి! యీమచ్చెకంటియాడి
నట్టిమాటలు తెలియ నేమైన నిందుఁ, గలది లేనిది గలిగినఁ దెలుపవలయు. 49

మ. అనినన్ సంయమి (చిత్తగిం)పఁ దగు న్యాయాన్యాయముల్ కల్లతో
డ నిజం బొప్ప......బ్బ లోకు లను మాటల్ నిక్కముల్ రూఢి కె
క్కునె? నామాటల తీరు దీని వగుబోంకుల్ విన్నచో నైన నే
నును నా నేర్చినరీతిఁ దథ్య మెఱిఁగింతున్ ధారుణీవల్లభా! 50

క. ఇది చెప్పినట్ల యేనది, మొదలన్ దీనింటఁ దమకమున మెలఁగుటయుం
దుద నను వెడలించుటయును, విదితము కడమాట విన్నవించెద నీకున్. 51

ఉ. నన్నటు వీడనాడిన మనంబున ముప్పిరి గొన్నజాలి నే
విన్నఁదనంబుఁ దాల్చి నడువీథికడం దగుపంచతిన్నెపై
నున్నను దాను బంప వటు వొక్కఁడు చామనచాయ మేనివాఁ
డన్నడు రేయి వీరల గృహంబునకుం గొనిపోయె నర్మిలిన్. 52

ఉ. ఈమటుమాయలాడియును నెప్పటికంటెను నన్నుఁ గైతవ
ప్రేమను గారవించి యలరింపఁగ నుండితిఁ గాని గిన్నెమా
టేమియు నే నెఱుంగ ధరణీశ్వర! కాదని పల్కితేని యా
స్వామియె సాక్షి యింతయు నిజం బిఁక నావుడు దేవదేవియున్. 53

క. పోరిఁబోరిన యోరి దొంగల, గురువ! మహారాజు వినఁగఁ గొంకక మిథ్యా
పరిభాషలు పచరింతురె, సరివారలు నవ్వ నీహజారమునందున్. 54

గీ. నాలిమాటలు నీపట్టినామములును, శపథములుఁ జూచి నిక్కంబు సాధువనుచు
నమ్మితినిగాక యిట్లున్నాఁడె నీదు, గుణ మెఱింగిన వెడలంగఁ గొట్టి విడుతు. 55

ఉ. వాదుల కేమి (కార్మోగుల) వన్నియశిష్యునిచేతఁ బంపఁగా
లేదె సువర్ణపాత్రము మలిమ్లుచశేఖర! యెల్లవారిచేఁ

గీ. ఏల పదరెదు నీకును హెచ్చు కుందు, మాటలకు నెంత యిన్నాళ్లు మాకు లేని
వటువు నడు రేయి యెం దుండి వచ్చెఁ జెపుమ, యిట్టిమాట . . . . . . నది విధి.

వ. అని పలుకువారలకలహంబు వారించి వయోరాజ్యదుర్వారగర్వారంభ శీలుం డగునమ్మహీపాలుండు * సభ్యులం జూచి మీరీయిరువురకలహంబు లాక ర్ణించితిరి. నామనంబునం దెలివిపడిన తెఱం గెఱింగించెద. 58

క. వెలయాలి కెవ్వ రిచ్చిన, వలసినగతిఁ గై కొనంగవచ్చుఁ గా మ్ముల్
తలఁప నటు గాక . . . , ... క్తి గలుగునే యేమైనన్. 59

క. అటు గాక తన్నుఁ బిలువఁగ, వటు వొక్కఁడు వచ్చె ననియె వసుధామరుఁడుం
గుటిలాలకకును వటువే, యట గిన్నియఁ దెచ్చి యిచ్చె 60

ఉ. కానఁ దపస్వి(బిల్వఁగ నొకానొక చేడియ లేదె బంటువాఁ
డై నను లేఁడె యవ్వటువు నంపఁగ నేటికి ? బ్రహ్మచారియుం
డా నడు రేయి దీని సదనంబునకుం జనుదేర నేమి యీ
(మానినియొద్ద) లేవు వెడమాయలునుం బొరలింపుమాటలున్. 61

శా. తానే దొంగిలి గిన్నె శిష్యవరుచేతం బంపి చౌర్యంబు బై
లైనం దూఁటిచనంగ నేరమిని యీ . . . . నం
గా నేర్పుల్ పచరించి బొంకిన నెఱుంగ న్నాదె యీనుల్పు వీఁ
డే నిక్కం బగుకన్నగాఁ డని ధరిత్రీశాగ్రగణ్యుం డనన్. 62

క. ఆనృపతి పలుకు లుచితం, బై (నవి యని) యెల్లవారు నని రప్పుడు "రా
జానుమతో ధర్మ", యనం, గా నుత మగుపల్కు నమ్మఁగా నగుఁ గాదే. 63

వ. ఇవ్విధంబున నమ్మహీపాలపుంగవుండు తనయందుఁ గలుగనిదొంగతీకం బాపాదించుటకుం గనలి యపవాదంబు పరిహరించుకొనునుపాయంబును గానక యమ్మునివరుండు నిజహృదయకర్ణికాధాముం డగురంగధాముం దలంచిన— 64

సీ. శ్రీవిమైఁ గటిని గట్టినపచ్చపట్టును బొక్కిలి నెత్తమ్మిఁ బొలుచు నిసువు
. . .గ్రభల నీనెడుకౌస్తుభంబును బేరురంబున విడంబించుసతియు
మిసమిసల్ నిగిడించు మొసలివాతమ్మంట్లు నొకకేలఁ బద్మంబు నొకట గదయు
. . . . . . కిరీటంబుఁ గరుణాసుగాధార (గమ్ముచూపు)

గీ. గలిగి సురసిద్ధగంధర్వఖచరసాధ్య, మఘవముఖదేవసంస్తూయమానుఁ డగుచు
విహగపతి నెక్కి శ్రీరంగవిభుఁడు తపసి, యగ్రభాగంబునందుఁ బ్రత్యక్ష మయ్యె

గీ. విప్రవర్యుఁడు భయమును విస్మయంబుఁ, బ్రమదరసమును మనమునఁ బల్లవింప
ఫాలఫీఠిక నంజలి పరిఢవిల్ల, బహువిధంబుల నిట్లని ప్రస్తుతించె. 66

లయగ్రాహి.

ఇందురవినేత్ర యరవిందభవముఖ్యసురవందితపదాబ్జ ధృతమందరధరా సం
క్రందనమణీఘనమిళిందసమదేహరుచి వందితప్రసన్నహరిచందన కటాక్షా
మందకరుణారస ముకుంద మురఘస్మర సనందనముఖాదిమునిబృందనుతవిద్యా
నందమయరూప హరి నందకులధారివరనందన ఫణిగ్రసనతుందిలతురంగా. 67

చ. హరిహయపద్మసంభవముఖామరదుర్లభలీలఁ బొల్చునీ
చరణసరోరుహంబులు ప్రసన్నత నాకొనఁగూర్చె మత్పరా
చరితము లైనయట్టికలుషంబులు వీడెఁ గృతార్థభావముం
బొరసితిఁ గోర్కెలుఁ ఫలముఁ బొందెను భక్తజనావనప్రియా! 68

గీ. ఎందు మాదృశు లగువారి యందుఁ గలుగు
కొదవ లెన్నపు భుక్తిముక్తులు నొసంగఁ
జాలుచున్నాఁడ వేమని సన్నుతింతుఁ
జక్రధర నీదుభక్తవాత్సల్యమహిమ. 69

క. అనుచుం బెక్కుతెఱంగుల, వినిపించిన రంగశాయి వెలిదమ్మికనుం
గొనలఁ గనికరపుఁదుంపర, చినుకఁగ నిట్లనియె యోగిశేఖరుతోడన్. 70

ఉ. ఆర్యవరేణ్య! నీ వహారంబు నొనర్చిన పుష్పదామకైం
కర్యము మన్మనఃప్రమదకారణ మయ్యెను నీదుభక్తితా
త్పర్యము గారుడప్రముఖభాగవతాచరితార్చనాతప
శ్చర్యలకంటె నన్నును బ్రసన్నునిఁ జేసె విశేషసంపదన్. 71

క. కావున నోవత్స! జగ, త్పావనచారిత్ర నీకుఁ బరమప్రీతిం
గావలసినవర మిచ్చెద, నే వేఁడు మటంచు నానతిచ్చిన నతఁడున్. 72

క. క్రమ్మఱఁ బ్రణమిల్లి మదిన్, సమ్మద ముప్పొంగ భక్తజనవత్సల ని
న్నిమ్ముల దర్పించితి వర, మిమనఁగాఁ [illegible] [illegible]

నం గలతెఱంగు వినిపించెద. దేవా! భక్తాంఘ్రిరేణు వనియెడు నామధే
యంబు నాకుం బ్రసాదించి కృతకృత్యుం జేయు మని ప్రార్థించిన— 74

ఆనలినోదరుం డట్లే, కానిమ్మని వరము మునిశిఖామణికి దయం
... ... , నానతుం డగుచోళనృపవరాగ్రణిం బలికెన్. 75

ఓరినృపాల! యీయనఘు యోగికులాభరణంబు మత్పదాం
భోరుహసేవనారతుం డపోఢను ... ...
... ... నీతి దొఱంగి సభాంతరంబునం
జోరుం డటంచుం బల్కి పడుచుంబని సేయుట నీకు ధర్మమే. 76

కనకపుగిన్నెం దెచ్చి విటకంటకి కిచ్చినవాఁ(డ నేను) మ
త్తనయుఁడు (వీఁడుసూ కొడుకు) తండ్రిధనంబున కర్హుం డౌట ము
న్నెనవె? వివేకి గానిధరణీధవురాజ్యమునం బ్రజానురం
జన మొనఁగూడనేర్చునె విచారము లేదె యొకించుకేనియున్? 77

ఇమ్మునివరు మామాఱుగ, నెమ్మిన్ భజియింపు చోళనృపతీ! యని యా
క్రొమ్మించుగిన్నె పడుపుం, గొమ్మకు నిప్పించి మానికుంజరుఁ బల్కెన్. 78

మును నే దానికొసఁగిన కనకపాత్ర, తెచ్చితివి దేవదేవికిఁ దిరుగ నిమ్ము
ఎందు వెల్లాటకత్తియ కిచ్చినట్టి, సొమ్ము మగుడంగఁ గొనుట యేసుగుడితనము?
నా దగుగోపకాంతాపహారము విన్నవారల కెట్టి శాశ్వతవిభూతి
దొరకు నట్టిది గల్గుఁ బరమహా (నీవిప్ర)చరితంబు వినినట్టి జనులకెల్ల
నని యానతిచ్చిన నతఁడు శ్రీమాలిక యనఁగఁ బ్రాబోధిక యనఁగఁ బరఁగు
కృతులను వర్ణింపఁ గృతకృత్యుఁ గావించి రంగశాయి తదంతరంగమందుఁ
దాఁ బ్రవేశించె దివ్యవాద్యములు మొరసె
జలజలని నింగిఁ బుష్పవర్షములు గురిసె
నమరజయజయశబ్దఘోషములు బెరసె
నప్సరచ్చర (బోంట్ల) లాస్యములు మెఱసె. 80

ఆచోళనృపవరేణ్యుఁడు, వాచంయమవరునిఁ జేరవచ్చి మునీంద్రా!
నాచేసినయపరాధము, గాచి ననుం గావవయ్య కరుణాజలధీ! 81

వ. అని ప్రార్థించి గంధవహబాంధవంబు లగుసైంధవంబులును ... ...
తరంబు లగు ద్విరదంబులును పరభయదమహోర్భటు లగువీరభటులును, నీతి
కళాధాను లగుప్రధానులును, బరాక్రమవంతు లగుసామంతులును ... ...
గాణిక్యమాణిక్యంబులును మొదలుగాఁ గొల్వ సకలసన్నాహసమేతుం డై
మహావైభవంబునం జోళేశ్వరుం డమ్మునికులేశ్వరు ... ... భేరీ శంఖ
మృదంగాది వాద్యఘోషంబులు బోరుకలంగఁ బురంధ్రీకరకనత్కనకపాత్ర
నీరాజనంబులు, భూసురాశీర్వాదంబులు ... ... మణివితానంబులం గను
పట్టుతిరువీథుల నెల్లం గొలిచి సేవించి, తత్ప్రసాదంబునం గృతార్థత్వంబునుం
బొంది ప్రజాపాలనంబు గావించుచు శాశ్వత(సుఖం)బు లనుభవించుండె.

ఉ. అంచితపుణ్యుఁ డమ్మునికులాగ్రణియు న్సుమదామము ల్సమ
ర్పించుచుఁ బెక్కువైఖరులఁ బేర్కొనుచు న్హృదయాబ్జమందు భా
వించుచు రంగశాయిఁ గడు వేడుక నిచ్చలు నెప్ప టట్లు సే
వించుచునుండె సర్వజనవిస్మయహేతుమహానుభావతన్. 84

క. ఆదేవదేవియును ముని, యాదరమున ధన్యనైతి నని రంగేశ
శ్రీదయితునకును ధనకన, కాదు లొసంగె న్విరక్తరాలై యుండెన్. 85

మ. ఎనయ న్మానవు లెట్టివా రయినఁ దా రీవిప్రనారాయణా
ఖ్యుని* ... ...
... ...
... ...

† గద్య. ఇది శ్రీ శంకరస్వామిసంయమీశ్వరచరణసరోరుహధ్యానానందసౌందర్య
ధుర్య ప్రబంధపరమేశ్వరవంశపవిత్ర లింగనమనీషిపుత్ర శ్రీకాళహస్తీశ్వర
దయాసహాయ చెదలువాడ మల్లయనామధేయప్రణీతం బైన విప్రనారా
యణచరిత్రం బనుమహాప్రబంధంబునందుఁ బంచమాశ్వాసము.

సర్వము సంపూర్ణము.